# స్నేహం యొక్క శక్తి ద్వారా సమర్థంగా అవ్వండి, సర్వ ఆత్మలకు సుఖ,శాంతుల బిందువుని ఇవ్వండి .... 18-1-02

ఈరోజు సమర్థుడైన బాబా, తన యొక్క స్మృతిస్వరూప, సమర్థ స్వరూప పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. ఈరోజు విశేషంగా నలువైపుల ఉన్న పిల్లలలో స్నేహం యొక్క అల తేలియాడుతూ ఉంది. విశేషంగా బ్రహ్మాబాబా యొక్క స్నేహ స్మృతులలో లీనమై ఉన్నారు. స్నేహం అనేది ప్రతి పిల్లవాడికి ఈ జీవితం యొక్క విశేష వరదానం. పరమాత్మ స్నేహమే మీ అందరికీ క్రొత్త జీవితాన్ని ఇచ్చింది. స్నేహశక్తియే ప్రతి ఒక్క పిల్లవాడిని బాబా వారిగా చేసింది. ఈ స్నేహశక్తియే అన్నింటినీ సహజం చేస్తుంది. ఎప్పుడైతే స్నేహంలో ఇమిడిపోతారో అప్పుడు ఏ పరిస్థితినైనా సహజంగా అనుభవం చేసుకుంటారు. బాప్‌దాదా కూడా చెప్తున్నారు - సదా స్నేహం యొక్క సాగరంలో ఇమిడి ఉండండి. స్నేహం అనేది ఛత్రచ్ఛాయ, ఈ ఛత్రచ్ఛాయలో మాయ యొక్క ఏ నీడ కూడా పడదు. సహజంగా మాయాజీత్‌గా అవుతారు. ఎవరైతే నిరంతరం స్నేహంలో ఉంటారో వారికి ఏ విషయంలోను శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. స్నేహం సహజంగా బాబా సమానంగా చేస్తుంది.స్నేహంతో ఏది సమర్పణ చేయాలన్నా సహజం అయిపోతుంది.

ఈరోజు కూడా ప్రతి ఒక్క పిల్లవాడు, బాబాకి స్నేహమాల వేసారు మరియు బాబా కూడా స్నేహి పిల్లలకు స్నేహమాలను చేసారు. ఏవిధంగా అయితే ఈ విశేష స్మృతిదినోత్సవమున అంటే స్నేహరోజున స్నేహంలో ఇమిడి ఉన్నారో అదేవిధంగా సదా ఇమిడి ఉండండి అప్పుడు శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. 1. స్నేహసాగరంలో ఇమిడి ఉండటం మరియు 2. స్నేహసాగరంలో కొంచెం సమయం మునకలు చేయటం. కొంతమంది పిల్లలు ఇమిడి ఉండటం లేదు, తొందరగా బయటికి వచ్చేస్తున్నారు. అందువలనే సహజం కష్టంగా అయిపోతుంది. కనుక ఇమిడి ఉండటం వస్తుందా? ఇమిడి ఉండటంలోనే మజా ఉంది. బ్రహ్మాబాబా, బాబా యొక్క స్నేహాన్ని మనస్సులో ఇముడ్చుకున్నారు దీని యొక్క స్మృతిచిహ్నాన్ని కలకత్తాలో చూపించారు.

ఇప్పుడు బాప్‌దాదా పిల్లలందరి నుండి ఇదే కోరుకుంటున్నారు - బాబాపై ఉన్న ప్రేమకి రుజువుగా, బాబా సమానంగా అయ్యి చూపించండి. సదా సంకల్పం సమర్థంగా ఉండాలి, వ్యర్థం యొక్క సమాప్తి సమారోహం ఇప్పుడు జరుపుకోండి. వ్యర్థం అనేది సమర్థంగా అవ్వనివ్వదు మరియు నిమిత్త ఆత్మలు ఎప్పటివరకు అయితే సమర్థంగా అవ్వరో విశ్వ ఆత్మలకు సమర్థతను ఎలా ఇస్తారు! సర్వ ఆత్మలు శక్తులతో పూర్తిగా ఖాళీ అయిపోయారు, శక్తుల యొక్క బికారీగా అయిపోయారు. అటువంటి బికారీ ఆత్మలను, బికారీస్థితి నుండి సమర్థ ఆత్మలైన మీరు ముక్తి చేయండి. ఆత్మలు సమర్థ ఆత్మలైన మిమ్మల్ని పిలుస్తున్నారు - ముక్తిదాత యొక్క పిల్లలైన ఓ మాస్టర్ ముక్తిదాతలూ! మాకు ముక్తినివ్వండి అని అంటున్నారు. ఈ ధ్వని మీ చెవుల వరకు రావటం లేదా? వినిపించడంలేదా? ఇప్పటి వరకు మిమ్మల్ని మీరు ముక్తి చేసుకోవటంలోనే బిజీగా ఉన్నారా? విశ్వ ఆత్మలకు బేహద్ స్వరూపం ద్వారా మాస్టర్‌ముక్తిదాత అవ్వటం ద్వారా స్వయం యొక్క చిన్న, చిన్న సమస్యల నుండి స్వతహాగానే ముక్తి అయిపోతారు. ఇప్పుడు సమయం ఏమిటంటే పిలుపు వినండి, ఆత్మల యొక్క పిలుపు వినండి. పిలుపు వినిపిస్తుందా లేక వినిపించడంలేదా? అలజడిలో ఉన్న ఆత్మలకు సుఖం, శాంతి యొక్క బిందువు ఇవ్వండి. ఇదే

Created by Universal Document Converter

బ్రహ్మాబాబాను అనుసరించడం. ఈరోజు ఎక్కువగా బ్రహ్మాబాబాను స్మృతి చేసారు కదా! బ్రహ్మాబాబా కూడా పిల్లలందరినీ స్మృతి మరియు సమర్ధస్వరూపంతో స్మృతి చేసారు. కొంతమంది పిల్లలు బ్రహ్మాబాబాతో ఆత్మికసంభాషణ చేస్తూ మధురాతి మధురమైన నిందలు వేశారు – మీరు ఇంత తొందరగా ఎందుకు వెళ్ళిపోయారు? మరియు రెండవనింద – పిల్లలైన మాతో శెలవు తీసుకోకుండా (చెప్పకుండా) ఎందుకు వెళ్ళిపోయారు? అని. అప్పుడు బ్రహ్మాబాబా చెప్పారు – నన్ను అకస్మాత్తుగా ఎందుకు పిలిచావు? అని నేను కూడా శివబాబాని అడిగాను అని చెప్పారు. అప్పుడు బాబా అన్నారు – ఒకవేళ నేను నీకు శెలవు తీసుకుని రమ్మని చెప్తే నువ్వు పిల్లలను వదిలిపెడతావా లేక పిల్లలు నిన్ను వదిలిపెడతారా? అర్జునుడైన మీ స్మృతి చిహ్నంలో ఇదే ఉంది కదా – అంతిమంలో నష్టోమోహ స్మృతి స్వరూపంగా ఉన్నట్లు. అప్పుడు బ్రహ్మాబాబా నవ్వుకుంటూ అన్నారు – ఇది చాలా అద్భుతం! వెళ్ళిపోతున్నారు అని పిల్లలకు కూడా తెలియలేదు మరియు నాకు కూడా తెలియదు అని.ఎదురుగా ఉన్నా కానీ రెండువైపులా నిశ్శబ్దమే ఎందుకంటే సమయప్రమాణంగా తండ్రిని ప్రత్యక్షం చేసే పిల్లలుగా అయ్యే పాత్ర డ్రామాలో నిర్ణయించబడి ఉంది. దీనినే ఓహో డ్రామా! ఓహో!! అంటారు. సేవ యొక్క పరివర్తన అనేది నిర్ణయించబడి ఉంది. బ్రహ్మాబాబా, పిల్లలకు వెన్నెముకగా అవ్వవలసిందే. అవ్యక్తరూపంలో తీవ్ర సేవ యొక్క పాత్రను అభినయించవలసిందే.

విశేషంగా ఈరోజు డబల్‌విదేశీయులు చాలా మధురాతి, మధురంగా నిందించారు. నిందించారా డబల్ విదేశీయులు? డబల్ విదేశీయులు బ్రహ్మాబాబాతో అన్నారు – రెండు, మూడు సంవత్సరాలు నువ్వు ఆగితే మేము కూడా నిన్ను చూసేవారము కదా! అప్పుడు బ్రహ్మాబాబా నవ్వుతూ అన్నారు – డ్రామాతో మాట్లాడండి, డ్రామా ఎందుకు ఇలా చేసిందో అడగండి. కానీ భారతదేశంలో అయినా, విదేశంలో అయినా లాస్ట్ నుండి ఫాస్ట్ యొక్క ఉదాహరణ తయారవ్వవలసిందే. అందువలనే ఇప్పుడు లాస్ట్ సో ఫాస్ట్ యొక్క ప్రత్యక్ష ఉదాహరణ చూపించండి. ఏవిధంగా అయితే ఈరోజు సమర్ధదినోత్సవం జరుపుకున్నారో అదేవిధంగా ఇప్పుడు ప్రతిరోజు సమర్ధదినోత్సవంగా జరుపుకోవాలి. ఏవిధమైన అలజడి ఉండకూడదు. ఈరోజున బ్రహ్మాబాబా మూడు మాటలలో శిక్షణ ఇచ్చారు. (నిరాకారి, నిర్వికారి మరియు నిరహంకారి) ఈ మూడు మాటల యొక్క స్వరూపంగా, శిక్షణా స్వరూపంగా అవ్వండి. మనస్సులో నిర్వికారి, వాచాలో నిరంహకారి, కర్మణాలో నిర్వికారి అవ్వండి. సెకనులో సాకార స్వరూపంలోకి రండి మరియు సెకనులో నిరాకారి స్వరూపంలో స్థితులవ్వండి. ఈ అభ్యాసం మొత్తం రోజంతటిలో మాటిమాటికి చేయండి. కేవలం యోగంలో కూర్చున్న సమయంలోనే నిరాకారి స్థితిలో ఉండటం కాదు కానీ మధ్యమధ్యలో సమయం తీసి ఈ దేహాభిమానానికి అతీతంగా, నిరాకారి ఆత్మ స్వరూపంలో స్థితులయ్యే అభ్యాసం చేయండి. ఏ కార్యం చేస్తున్నా కానీ నేను నిరాకారి ఆత్మను, ఈ సాకార కర్మేంద్రియాల ద్వారా కర్మ చేస్తున్నాను అనే అభ్యాసం చేయండి. నిరాకారిస్థితి అంటే చేయించేస్థితి ఉందా? కర్మేంద్రియాలు చేసేవి, ఆత్మ చేయించేది. నిరాకారి ఆత్మస్థితి ద్వారా, నిరాకారి బాబా స్వతహాగానే స్మృతి వస్తారు. ఏవిధంగా అయితే బాబా చేయించేవారో అదేవిధంగా ఆత్మనైన నేను చేయించేవాడిని అనే స్మృతి ఉండాలి. దీనిద్వారా కర్మబంధనలో చిక్కుకోరు, అతీతంగా ఉంటారు ఎందుకంటే కర్మబంధనలో చిక్కుకోవటం ద్వారానే సమస్యలు వస్తాయి. కనుక మొత్తం రోజంతటిలో పరిశీలన చేసుకోండి – చేయించే ఆత్మగా అయ్యి కర్మ చేస్తున్నానా? అని. మంచిది – ఇప్పుడు ముక్తినిచ్చే మిషనరీని (కార్యం) తీవ్రం

Created by Universal Document Converter

చేయండి. మంచిది - ఈ కల్పంలో మొదటిసారి వచ్చినవారు చేతులెత్తండి. క్రొత్తగా వచ్చినవారికి బాప్‌దాదా విశేషంగా ప్రియస్మృతులు ఇస్తున్నారు ఎందుకంటే సమయానికి బాబాని గ్రహించి, తండ్రి యొక్క వారసత్వానికి అధికారిగా అయ్యారు. మేము బాబాని గ్రహించాము అనే మీ యొక్క ఈ భాగ్యాన్ని స్మృతిలో ఉంచుకోండి. మంచిది - డబల్‌విదేశీయులు చేతులు ఎత్తండి! చాలా మంచిది. డబల్‌విదేశీయులకు బాప్‌దాదా చెప్తున్నారు మీరు బ్రహ్మాబాబా యొక్క సంకల్పం ద్వారా ఉద్భవించిన వారు. డైరెక్ట్ నోటి ద్వారా తయారైన వంశావళి మరియు సంకల్పం ద్వారా తయారైన వంశావళి. సంకల్పశక్తి చాలా గొప్పది. అందువలనే ఏవిధంగా అయితే మీ రచన అయిన సంకల్పశక్తి చాలా తీవ్రమైనదో అదే విధంగా డబల్‌విదేశీయులు ఫాస్ట్ పురుషార్ధం మరియు ఫాస్ట్ ప్రాలబ్ధాన్ని అనుభవం చేసుకునేవారు అందువలనే మొత్తం బ్రాహ్మణ పరివారంలో డబల్ విదేశీయులు, డబల్ గారాభమైనవారు. భారతదేశం యొక్క సోదరీసోదరులు కూడా డబల్ విదేశీయులను చూసి ఓహో! డబల్‌విదేశీయులూ ఓహో!! అని సంతోషపడతారు. డబల్‌విదేశీయులకు సంతోషంగా ఉంది కదా? చాలా సంతోషం ఉందా? ఎంత సంతోషం ఉంది? చాలా ఉంది? ఈ సంతోషాన్ని పోల్చి చెప్పగల వస్తువే లేదు కదా! డబల్ విదేశాలలో కూడా బాబా యొక్క మురళీ వింటున్నారు, బాబాని చూస్తున్నారు మంచిది, ఈ సైన్స్ సాధనాలు కూడా బేహద్‌సేవ చేయటంలో మీకు చాలా సహాయం ఇస్తాయి మరియు సహజంగా సేవ చేయిస్తాయి. ఈ సైన్స్ యొక్క తీవ్రతకు కూడా మీ యొక్క స్థాపనతో సంబంధం ఉంది. మంచిది - పాండవులు అందరు సమర్ధంగా ఉన్నారు కదా? బలహీనంగా లేరు కదా, అందరు సమర్ధంగా ఉన్నారు కదా? మరియు శక్తులు బాబా సమానంగా ఉన్నారా? శక్తిసేన కదా! శక్తుల యొక్క శక్తి మాయాజీత్‌గా చేస్తుంది. మంచిది.

ఈరోజు విశేషంగా అలంకరించేవారు కూడా వచ్చారు. (కలకత్తా నుండి పువ్వులు తీసుకువచ్చారు మరియు అన్నివైపులా పువ్వులతో చాలా మంచిగా అలంకరించారు) ఇది కూడా స్నేహానికి గుర్తు. మంచిది. మీ స్నేహం యొక్క ప్రత్యక్షత ఇచ్చారు. మంచిది - టీచర్స్ చేతులు ఎత్తండి! ప్రతి గ్రూప్‌లో టీచర్స్ చాలామంది వస్తున్నారు. టీచర్స్‌కి అవకాశం లభిస్తుంది. సేవ యొక్క ప్రత్యక్షఫలం లభిస్తుంది. మంచిది ఇప్పుడు మీ యొక్క ముఖకవళికల ద్వారా అందరికీ భవిష్యత్తు యొక్క సాక్షాత్కారం చేయించండి. విన్నారు కదా ఏమి చేయాలో? మంచిది.

మధువనం వారు చేతులు ఎత్తండి - మధువనం వారికి చాలా అవకాశం లభిస్తుంది. అందువలనే బాప్‌దాదా మధువనం వారిని ఆత్మిక ఛాన్సలర్స్ అంటున్నారు. అవును కదా? సేవ చేయవలసి వస్తుంది. అయినప్పటికీ అందరినీ మధువననివాసీయులు రాజీ చేస్తున్నారు కదా! అందువలనే బాప్‌దాదా మధువన నివాసీలను ఎప్పుడు మర్చిపోరు. మధువన నివాసీయులను విశేషంగా స్మృతి చేస్తారు. మధువనం వారిని ఎందుకు స్మృతి చేస్తున్నారు? ఎందుకంటే మధువనం వారు బాబా యొక్క ప్రేమలో మెజారిటీ పాస్ అయ్యారు. బాబాతో తెగిపోని ప్రేమ ఉంది. మధువనం వారు తక్కువైనవారు కాదు. చాలా మంచివారు.

ఇండోర్ జోన్ యొక్క సేవాధారులు వచ్చారు - ఇండోర్ జోన్ వారు చేతులు ఎత్తండి! చాలా మంచిది. సేవ చేయటం అంటే సమీపంగా వచ్చే ఫలం తినటం. సేవ యొక్క అవకాశం తీసుకోవటం అంటే పుణ్యాన్ని జమ చేసుకోవటం. ఆశీర్వాదాలు జమ చేసుకోవటం. సేవాధారులందరు తమ యొక్క పుణ్యఖాతాని జమ చేసుకున్నారు. ఈ ఆశీర్వాదాలు మరియు పుణ్యం ఎగ్స్ట్రా లిఫ్ట్ ఇ

Created by Universal Document Converter

పని చేస్తాయి. మంచిది - దేశంలో ఉన్నా, విదేశంలో ఉన్నా, దూరంగా కూర్చున్నప్పటికీ సమీపంగా ఉన్నారు. కనుక పిల్లలందరికీ బాప్‌దాదా స్నేహం యొక్క దినోత్సవానికి రిటన్‌లో కోటిరెట్లు స్నేహం యొక్క ప్రియస్మృతులు ఇస్తున్నారు. బాప్‌దాదా ఎక్కడెక్కడ, ఏ సమయం అవుతుంది అన్నీ చూస్తున్నారు కానీ జాగృతిజ్యోతులుగా, అలసిపోకుండా వింటున్నారు, సంతోషం అవుతున్నారు. బాప్‌దాదా పిల్లల యొక్క సంతోషాన్ని చూస్తున్నారు. అందరు సంతోషంలో నాట్యం చేస్తున్నారు కదా? చెప్పండి! అందరు అవును బాబా! అని చేతులు ఊపుతున్నారు. జానకిబచ్చీ కూడా మధురాతి మధురంగా నవ్వుతుంది.ఇలా అందరు బాబాకి జ్ఞాపకం ఉన్నారు కానీ ఎంతమంది పేర్లు చెప్పను! చాలామంది పిల్లలు ఉన్నారు, అందువలన బాప్‌దాదా చెప్తున్నారు - ప్రతి ఒక్కరికీ తమతమ పేరుతో వ్యక్తిగతంగా ప్రియస్మృతులు స్వీకరిస్తున్నారు మరియు స్వీకరిస్తూ ఉండాలి. మంచిది - ఇప్పుడు ఒక్క సెకనులో నిరికారి స్థితిలో స్థితులవ్వండి. (డ్రిల్ చేయించారు)

మంచిది - ఈరోజు గుల్జార్ దాదీకి బాప్‌దాదా ఒక విషయం చెప్తున్నారు మరియు విశేష శుభాకాంక్షలు కూడా ఇస్తున్నారు - బ్రహ్మ తనువు యొక్క సేవ మాదిరిగానే ఈ రథం కూడా 33 సంవత్సరాలను పూర్తి చేసింది. ఇది కూడా డ్రామాలో పాత్ర. బాబా యొక్క సహాయం మరియు పుత్రిక (దాదీ) యొక్క ధైర్యం. రెండూ కలిసి పాత్రను అభినయిస్తున్నాయి.

మంచిది - సదా స్నేహం యొక్క సాగరంలో ఇమిడి ఉండే పిల్లలకు, సదా ప్రేమలో లీనమై ఉండే వారికి, సదా చేయించే ఆత్మను అనే స్వరూపంలో స్థితులయ్యే వారికి, సదా మూడు మాటల యొక్క శివమంత్రాన్ని ప్రత్యక్ష జీవితంలోకి తీసుకు వచ్చేవారికి, సదా బాబా సమానంగా మాస్టర్ ముక్తిదాతగా అయ్యి విశ్వంలోని ఆత్మలకు ముక్తినిచ్చేవారికి, ఈవిధమైన సర్వశ్రేష్ఠ ఆత్మలకు, బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## లక్ష్యం మరియు లక్షణాలను సమానంగా చేసుకోండి, సర్వఖజానాలతో సంపన్నంగా అవ్వండి .... 3-2-02

ఈరోజు ఖజానాలకు యజమాని అయిన బాబా ఖజానాలతో సంపన్నంగా ఉండే తన యొక్క పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక్క పిల్లవాడు ఖజానాలతో సంపన్నంగా ఉన్నారు. 1. ఎవరైతే సంపన్నంగా ఉంటారో వారి యొక్క గుర్తు - సదా ప్రాప్తిస్వరూప తృప్తి ఆత్మగా కనిపిస్తారు. సదా వారిలో సంతోషం కనిపిస్తుంది ఎందుకంటే నిండుగా ఉంటారు.కనుక ప్రతి ఒక్కరు మిమ్మల్ని మీరు అడగండి - మా దగ్గర ఎన్ని ఖజానాలు జమ అయ్యాయి? అని. ఈ అవినాశి ఖజానా ఇప్పుడు కూడా లభిస్తుంది మరియు భవిష్యత్తులో అనేక జన్మలు మన వెంట ఉంటుంది. ఈ ఖజానా సమాప్తి అయ్యేది కాదు. అన్నింటికంటే మొదటి ఖజానా - జ్ఞానం యొక్క ఖజానా, ఈ జ్ఞానఖజానా ద్వారా ఈ సమయంలో కూడా మీరందరు ముక్తి మరియు జీవన్ముక్తి యొక్క అనుభవం

Created by Universal Document Converter

చేసుకుంటున్నారు. జీవితంలో ఉంటూ, పాత ప్రపంచంలో ఉంటూ, తమోగుణీ వాతావారణంలో ఉంటూ జ్ఞానఖజానా ఆధారంగా ఈ వాయుమండలం నుండి, వైబ్రేషన్ నుండి అతీతంగా, ముక్తులుగా ఉంటున్నారు, కమలపుష్ప సమానంగా అతీతంగా ముక్తి ఆత్మలుగా ఉంటున్నారు, దు:ఖం నుండి, చింతల నుండి, అశాంతి నుండి ముక్తులుగా ఉంటున్నారు, జీవితంలో ఉంటూ పాత బంధనాల నుండి ముక్తులుగా ఉంటున్నారు, వ్యర్ధసంకల్పాల యొక్క తుఫానుల నుండి ముక్తులుగా ఉంటున్నారు. ముక్తులుగా అయ్యారా? అందరు చేతులు ఊపుతున్నారు. ముక్తి మరియు జీవన్ముక్తి అనేది జ్ఞానఖజానా యొక్క ఫలం మరియు ప్రాప్తి, వ్యర్ధసంకల్పాలు రావడానికి ప్రయత్నం చేస్తాయి, వ్యతిరేఖం కూడా వస్తుంది కానీ జ్ఞానం అంటే తెలివి ఉంది కదా– వ్యర్ధసంకల్పాలు లేక వ్యతిరేఖత వీటి యొక్క పని రావటం కానీ జ్ఞానీ ఆత్మల యొక్క పని – వీటి నుండి ముక్తులుగా, అతీతంగా మరియు బాబాకి ప్రియంగా ఉండాలి.కనుక జ్ఞానం యొక్క ఖజానా లభించిందా? అని పరిశీలన చేసుకోండి. నిండుగా ఉందా? సంపన్నంగా ఉందా? లేక తక్కువగా ఉందా? ఒకవేళ తక్కువగా ఉంటే దానిని జమ చేసుకోండి, ఖాళీగా ఉండకూడదు.

2. యోగ ఖజానా – యోగం ద్వారా సర్వశక్తులు లభిస్తాయి. మిమ్మల్ని మీరు చూసుకోండి – యోగం యొక్క ఖజానా ద్వారా సర్వశక్తులను జమ చేసుకున్నానా? అని. అన్నీ జమ చేసుకున్నారా? ఒకవేళ ఒక శక్తి లోపంగా ఉన్నా సమయానికి మోసం చేసేస్తుంది. మీ అందరి యొక్క టైటిల్ – మాస్టర్ సర్వశక్తివంతులు, శక్తివంతులు కాదు, సర్వశక్తివంతులు. కనుక సర్వశక్తుల యొక్క ఖజానా యోగబలం ద్వారా జమ చేసుకున్నారా? నిండుగా, ప్రాప్తి స్వరూపంగా ఉన్నారా లేక లోటు ఉందా? ఎందుకు? ఇప్పుడు మీ యొక్క లోటుని నింపుకోవచ్చు ఇప్పుడు అవకాశం ఉంది. మరలా సంపన్నంగా అయ్యే సమయం సమాప్తి అయిపోతే లోపం ఉండిపోతుంది. ఒక్కొక్క శక్తిని ఎదురుగా తెచ్చుకుని మొత్తం రోజంతటి దినచర్యలో పరిశీలన చేసుకోండి ఒకవేళ శాతం తక్కువగా ఉంటే పూర్తి పాస్ అనరు. ఎందుకంటే మీ అందరి యొక్క లక్ష్యం – ఎవరినైనా మీరు ఫుల్‌పాస్ అవుతారా లేక సగం పాస్ అవుతారా అని అడిగితే అందరు మేము సూర్యవంశీయులు అవుతాము కానీ చంద్ర వంశీయులు అవ్వము అని చెప్తారు. బాప్‌దాదా మంచి సింహాసనం ఇస్తారు చంద్రవంశీయులుగా అవుతారా? విదేశీయులు అవుతారా? భారతదేశం వారు సూర్యవంశీయులుగా, విదేశం వారు చంద్రవంశీయులుగా ఇలా అవ్వరు కదా? అందరు సూర్యవంశీయులుగా అవ్వాలి కదా? అవ్వవలసిందే. ఇది అయితే బాబా సంభాషణ చేస్తున్నారు. సూర్యవంశీయులుగా అవ్వాలంటే ధృఢనిశ్చయంతో బాబాతో మరియు స్వయంలో ప్రతిజ్ఞ చేసుకోండి – ఇప్పటి నుండి ఏ శక్తి యొక్క శాతంలో లోపం ఉంచుకోను అని. ఒకవేళ పరిస్థితులు అనుసరించి, సమస్యలనుసరించి శాతం తక్కువ అయ్యింది అంటే 14 కళల వారిగా అవుతారు. అందువలనే బాప్‌దాదా ఈ రోజులలో నలువైపుల ఉన్న పిల్లల యొక్క లెక్కలఖాతా మరియు రిజిష్టర్ పరిశీలన చేస్తున్నారు. బాప్‌దాదా దగ్గర కూడా ప్రతి ఒక్కరి రిజిష్టర్ ఉంది ఎందుకంటే సమయం అనుసరించి బాప్‌దాదా మొదటే పిల్లలకు చెప్తున్నారు – సమయం వేగం అనుసరించి ఇప్పుడు ఎప్పుడో అనకండి, ఇప్పుడే అనండి అని. ఎప్పుడో అవుతుంది, చేస్తాము .... అవ్వవలసిందే ..... ఇలా ఆలోచించకండి. అవ్వవలసిందే కాదు ఇప్పుడిప్పుడే చేయవలసిందే.సమయం యొక్క వేగం తీవ్రం అవుతుంది అందువలనే ఏదైతే లక్ష్యం పెట్టుకుంటున్నారో – బాబా సమానంగా అవ్వాలి, ఫుల్‌పాస్ అవ్వాలి,

Created by Universal Document Converter

16 కళా సంపన్నంగా అవ్వాలి అని ఈ లక్ష్యం మరియు ప్రత్యక్షంలో లక్షణాలు సమానంగా ఉండాలి. ఎప్పుడైతే లక్ష్యం మరియు లక్షణాలలో సమానంగా ఉంటారో అప్పుడే సహజంగా బాబా సమానంగా అవుతారు.కనుక పరిశీలన చేసుకోండి.అయిపోతుంది, తయారైపోతాము ..... ఇవి సోమరితనం యొక్క మాటలు. ఏది చేయాలనుకున్నా, ఎలా తయారవ్వాలనుకున్నా, ఏ లక్ష్యం ఉందో అది ఇప్పటినుండే చేయాలి, తయారవ్వాలి. ఎప్పుడో అనే శబ్దం తగిలించకండి, ఇప్పుడే అనండి.

3. జ్ఞానం యొక్క ఖజానా, యోగం యొక్క ఖజానా మరియు ధారణల యొక్క ఖజానా కూడా ఉంది. ధారణల ద్వారా గుణాల యొక్క ఖజానా జమ అవుతుంది. ఎలా అయితే శక్తులలో సర్వశక్తులు జమ అవుతాయో అలాగే గుణాలలో కూడా సర్వగుణాలు జమ అవుతాయి కేవలం గుణాలు కాదు, సర్వగుణాలు జమ అవుతాయి. కనుక సర్వగుణాలు ఉన్నాయా? లేక ఒకటి, రెండు గుణాలు తక్కువగా ఉన్నా ఫర్వాలేదు అనుకుంటే అది నడుస్తుందా? నడవదు. సర్వగుణాల యొక్క ఖజానా జమ అయ్యిందా? ఏ గుణం లోపంగా ఉందో దానిని పరిశీలన చేసుకుని నిండుగా అవ్వండి.

4. సేవ. సేవ ద్వారా అందరికీ అనుభవం కూడా ఉంది – ఎప్పుడైనా ఏ సేవ అయినా మనసాసేవ అయినా, వాచా సేవ అయినా, లేక కర్మ ద్వారా అయినా సేవ చేస్తే దానికి ఫలంగా ఆత్మికసంతోషం లభిస్తుంది. కనుక సేవ ద్వారా ఎంత వరకు సంతోషం యొక్క అనుభూతి అయ్యింది? అనేది పరిశీలన చేసుకోండి. ఒకవేళ సేవ చేసారు కానీ సంతోషం రాలేదు అంటే అది యదార్ధసేవ కాదు సేవలో ఏదైనా లోపం ఉంటే కనుక సంతోషం లభించదు. సేవ అంటే ఆత్మ తనని తాను సంతోషంగా వికసించిన ఆత్మిక గులాబీగా, సంతోషం యొక్క ఊయలలో ఊగుతున్నట్లు అనుభవం చేసుకుంటుంది. కనుక పరిశీలన చేసుకోండి – మొత్తం రోజంతా సేవ చేసారు కానీ మొత్తం రోజంతటి సేవ యొక్క సంతోషం వచ్చిందా లేక ఆలోచనలోనే నడుస్తూ ఉన్నారా? ఇది కాదు, అది కాదు ..... అని. మరియు మీ సంతోషం యొక్క ప్రభావం ఒకటి – సేవాస్థానంపై, రెండు – సేవా సహయోగులపై, మూడు – ఏ ఆత్మలకైతే సేవ చేస్తున్నారో ఆ ఆత్మల యొక్క వాయుమండలం సంతోషం అవుతుంది, ఇది సేవ యొక్క ఖజానా – సంతోషం.

మరొక విషయం – నాలుగు సబ్జక్టులు అయితే వచ్చేస్తాయి. మరియు సంబంధ, సంపర్కాలు కూడా చాలా అవసరం. కొంతమంది పిల్లలు అనుకుంటున్నారు – బాప్‌దాదాతో అయితే సంబంధం ఉండనే ఉంది పరివారంతో ఉంటే ఏమిటి లేకపోతే ఏమిటి, బీజంతో అయితే ఉంది కదా! అని. కానీ మీరయితే విశ్వంపై రాజ్యం చేయాలి కదా! అయితే రాజ్యంలో సంబంధంలోకి రావలిసే ఉంటుంది.అందువలన సంబంధ, సంపర్కంలోకి రావలిసిందే కానీ సంబంధ, సంపర్కాల ద్వారా ఆశీర్వాదాల యొక్క యదార్ధ ఖజానా లభిస్తుంది. సంబంధ, సంపర్కాలు లేకుండా ఆశీర్వాదాల యొక్క ఖజానా జమ అవ్వదు.తల్లి, తండ్రి యొక్క ఆశీర్వాదాలు అయితే ఉన్నాయి కానీ సంబంధ, సంపర్కంలో కూడా ఆశీర్వాదాలు తీసుకోవాలి. ఒకవేళ యద్ధారరీతిలో సంబంధ, సంపర్కాలు ఉంటే ఆశీర్వాదాల యొక్క అనుభూతి అవ్వాలి మరియు ఆశీర్వాదాల యొక్క అనుభూతి ఏముంటుంది? అనుభవీలే కదా! ఒకవేళ సేవ ద్వారా ఆశీర్వాదాలు లభిస్తున్నాయి అంటే స్వయం కూడా తేలికగా ఉంటారు మరియు ఎవరి సంపర్కంలోకి వచ్చారో వారు కూడా తేలికగా ఉంటారు.

Created by Universal Document Converter

(దగ్గు వస్తుంది) బాజా (దాదీ శరీరం) సరిగా లేదు అయినా కానీ ప్రయోగించాలి కదా! ఆశీర్వాదాలు లభిస్తే ఇదే అనుభవం అవుతుంది - స్వయం కూడా సంబంధంలోకి వస్తూ, కార్యం చేస్తూ డబల్‌లైట్‌గా ఉంటారు. తేలికగా ఉంటారు. బరువు అనేది అనుభవం అవ్వదు మరియు మీరు ఎవరికైతే సేవ చేసారో అంటే సంబంధ, సంపర్కంలోకి వచ్చినవారు కూడా డబల్‌లైట్ యొక్క అనుభవం చేసుకుంటారు. వారు కూడా వీరు సంబంధంలో సదా తేలికగా అంటే ఈజీగా ఉంటారు, బరువుగా ఉండరు అనే అనుభవం చేసుకుంటారు. సంబంధంలోకి రావాలా, వద్దా..... అని అనుకోరు ఎందుకంటే ఆశీర్వాదాలు లభించిన కారణంగా రెండు వైపులా నియమప్రమాణంగా ఉంటారు. అలాగని అతి సహజంగా కూడా ఉండకూడదు. బాగా తీపి ఉన్నచోట చీమలు కూడా చాలా చేరుతాయి అంటారు కదా! అలా అంత అతిగా ఉండరు కానీ డబల్‌లైట్‌గా ఉంటారు. అందువలన బాప్‌దాదా చెప్తున్నారు - మీ యొక్క ఖజానాలను పరిశీలన చేసుకోండి. సమయం ఇస్తున్నాను, ఇప్పుడు ఇంకా సమాప్తం అనే బోర్డ్ పెట్టలేదు. అందువలన పరిశీలన చేసుకోండి మరియు పెంచుకోండి. బాప్‌దాదాకి పిల్లలపై ప్రేమ ఉంది కదా! కనుక బాప్‌దాదా ఏ పిల్లవాడు వెనుక ఉండకూడదు అని భావిస్తున్నారు. ప్రతి పిల్లవాడు ముందుకు వెళ్ళాలి అని. నడుస్తూ, నడుస్తూ దేహాభిమానం వస్తుంది. స్వమానం మరియు దేహాభిమానం. స్వమానంలో లోపం వస్తున్న కారణంగా దేహాభిమానం వస్తుంది. దేహాభిమానాన్ని తొలగించుకోవడానికి చాలా సహజసాధనం - దేహాభిమానం రావడానికి ఒకే అక్షరం ఉంది, ఒకే శబ్దం ఉంది, అది మీకు తెలుసు కూడా! దేహాభిమానం యొక్క ఒక శబ్దం ఏమిటి? (నేను) ఎన్నిసార్లు మీరు నేను, నేను అంటున్నారు? మొత్తం రోజంతటిలో ఎన్ని సార్లు నేను అంటున్నారు అది ఎప్పుడైనా నోట్ చేసారా? మంచిది, ఒకరోజు నోట్ చేయండి. మాటి, మాటికి నేను అనే శబ్దం వస్తూనే ఉంటుంది. కానీ నేనెవరు? మొదటి పాఠమే, నేనెవరు? దేహాభిమానంలో నేను అంటున్నారు కానీ వాస్తవానికి నేనెవరు? ఆత్మయా లేక దేహమా? ఆత్మ, దేహాన్ని ధారణ చేసిందా లేక దేహం, ఆత్మని ధారణ చేసిందా? ఏమి జరిగింది?  ఆత్మ దేహాన్ని ధారణ చేసింది. మంచిదే కదా? ఆత్మ దేహాన్ని ధారణ చేస్తే నేనెవరు? ఆత్మ కదా! కనుక సహజమైన సాధనం ఏమిటంటే - ఎప్పుడు నేను అనే మాట మాట్లాడినా, నేను ఎటువంటి ఆత్మను? అనేది స్మృతి ఉంచుకోండి. ఆత్మ నిరాకారి, దేహం సాకారి. నిరాకారి ఆత్మ సాకార దేహాన్ని ధారణ చేసింది. కనుక ఎన్ని సార్లు నేను, నేను అనే మాట మాట్లాడిన అంత సమయం నేను నిరాకారి ఆత్మను, సాకారంలో ప్రవేశించాను అని స్మృతి ఉంచుకోండి. ఎప్పుడైతే నిరాకారి స్మృతి ఉంటుందో అప్పుడు నిరహంకారి స్థితి స్వతహాగా వస్తుంది. దేహాభిమానం సమాప్తి అయిపోతుంది. అదే మొదటి పాఠం నేనెవరు? నేను ఎటువంటి ఆత్మను ఇలా ఆత్మ యొక్క స్మృతి రావటం ద్వారా నిరాకారి స్థితి పక్కా అవుతుంది. ఎక్కడ నిరాకారిస్థితి ఉంటుందో అక్కడ నిరహంకారిగా, నిర్వికారిగా అయిపోతారు. కనుక రేపటి నుండి నోట్ చేసుకోండి - ఎప్పుడైతే నేను అనే మాట అంటున్నానో అప్పుడు ఏమి స్మృతి వస్తుంది? అప్పుడు ఎంతగా నేను అనే మాట ఉపయోగిస్తారో అంతగా నిరాకారి, నిర్వికారి, నిరహంకారిగా స్వతహాగా అవుతారు. మంచిది.

ఈరోజు యూత్ (యువకులు) గ్రూప్ వచ్చింది. యూత్  చాలామంది ఉన్నారు. బాప్‌దాదా యూత్ గ్రూప్‌కి వరదానం ఇస్తున్నారు - సదా సంపన్నంగా ఉండండి అని. ఒక ఖజానా కూడా

Created by Universal Document Converter

వ్యర్థం చేయకూడదు, సంపన్నంగా ఉండాలి, సంపన్నంగా చేయాలి. లౌకిక గురువులు ఆశీర్వాదం ఇస్తారు - ఆయుష్మాన్ భవ అని. మరియు బాప్‌దాదా చెప్తున్నారు - శరీరం యొక్క ఆయువు అయితే ఎంత ఉంటే అంతే ఉంటుంది అందువలన శరీరం యొక్క ఆయువు యొక్క లెక్కతో అయితే బాబా ఆయుష్మాన్‌భవ అనే వరదానం ఇవ్వటంలేదు కానీ ఈ బ్రాహ్మణజీవితంలో సదా ఆయుష్మాన్ భవ అనే వరదానం ఇస్తున్నారు. ఎందుకు? బ్రాహ్మణుల నుండి దేవతగా అవుతారు. కనుక ఆయుష్మాన్‌గా అవుతారు కదా! యూత్‌కి ఒక విశేషత ఉంటుంది. మీ యొక్క విశేషత తెలుసా మీకు? ఏ విశేషత ఉంటుందో తెలుసా? మీలో ఏ విశేషత ఉంది? (ఏది కావాలంటే అది చేయగలం) మంచిది - చేయగలరా? మంచి విషయం, యువకుల గురించి ప్రపంచంలోని వారు అంటారు యువకులు చాలా మొండిగా ఉంటారు, వారు ఏది అనుకుంటారో అది చేసి చూపిస్తారు అని. ఇలా వారు వ్యతిరేకంగా అంటారు కానీ బ్రాహ్మణులైన యువకులు మొండిగా ఉండరు కానీ తమ ప్రతిజ్ఞ పక్కాగా ఉండేవారు. తొలగిపోయేవారు కాదు. యూత్ ఇలా ఉన్నారా? చేతులు ఎత్తడం అయితే చాలా సహజం. చేతులు ఎత్తడం ఇది కూడా ధైర్యం కదా! కనుక బాప్‌దాదా సంతోషిస్తున్నారు. కానీ రోజు అమృతవేళ బాబాతో చేసిన ప్రతిజ్ఞ - మేము ఈ బ్రాహ్మణజీవితం యొక్క ప్రాప్తి నుండి, సేవ నుండి ఎప్పుడు సంకల్పంలో కూడా తొలగిపోము అనే ఈ ధైర్యాన్ని, ప్రతిజ్ఞను రోజు రిపీట్ చేసుకోండి. మరియు మాటిమాటికి పరిశీలన చేసుకోండి - దేని గురించి ధైర్యం పెట్టుకున్నానో, సంకల్పం చేసానో అది ప్రత్యక్షంలో జరుగుతుందా? అని.

గవర్నమెంట్ అయితే రెండు, నాలుగు లక్షల మంది యూత్ తయారయినా మంచిదే అంటుంది. బాప్‌దాదా చెప్తున్నారు - ఇక్కడ ఒక్కొక్క బ్రాహ్మణ యువకుడు ఒకొక్కరు లక్ష మందితో సమానం. అంత గట్టివారు. అవునా? ఇంటికి వెళ్ళిన తర్వాత  మాయ వచ్చేసింది, సంస్కారాలు వచ్చేసాయి, సమస్య వచ్చేసింది .... ఇలా వ్రాయకండి. సమస్యల యొక్క సమాధాన స్వరూపంగా అవ్వండి. సమస్యలైతే వస్తాయి కానీ మిమ్మల్ని మీరు నేనెవరు? అని అడగండి. సమాధానస్వరూపాన్నా లేక సమస్యతో ఓడిపోయేవారిమా? మీ అందరి యొక్క టైటిల్ ఏమిటి? విజయీరత్నాలా లేక ఓడిపోయే రత్నాలా? విజయీరత్నాలు కదా! బ్రాహ్మణ జన్మ తీసుకుంటూనే బాప్‌దాదా ప్రతి ఒక్క బ్రాహ్మణపిల్లవాని మస్తకంలో విజయీ తిలకం పెట్టారు. కనుక అమరభవ యొక్క వరదానీలు. ఇప్పుడు మీకు మీరు ప్రతిజ్ఞ చేసుకోండి, ఇలా ప్రతిజ్ఞ అయితే అందరు చేస్తున్నారు కానీ మనస్సులో మీకు మీరు ప్రతిజ్ఞ చేసుకోండి - ఎప్పుడు కూడా సంస్కారాలకు వశం అవ్వము. బాబా యొక్క సంస్కారం ఏదైతే ఉందో అదే బ్రాహ్మణాత్మనైన  నా యొక్క సంస్కారం. ద్వాపర, కలియుగం యొక్క సంస్కారాలు నా యొక్క సంస్కారాలు కాదు, ఎందుకంటే అవి బాబా యొక్క సంస్కారాలు కాదు. ఈ తమోగుణీ సంస్కారాలు బ్రాహ్మణ సంస్కారాలా? కాదు కదా! కనుక మీరెవరు? బ్రాహ్మణులు కదా!

బాప్‌దాదాకి కూడా యూత్‌గ్రూప్ గురించి గర్వంగా ఉంది. దాదీలకు కూడా యూత్ గురించి గర్వంగా ఉంది. దాదీకు కూడా యూత్ అంటే ఇష్టం కదా! ఎగ్స్ట్రా ప్రేమ ఉంది కదా! కుమారులు సు (మంచి) కుమారులుగా అవ్వాలి. కుమారులుగా కాదు, మంచి కుమారులుగా అవ్వాలి. ఒకొక్క కుమారుడు విశ్వంలోని కుమారులను పరివర్తన చేసి చూపించాలి. మంచిది, కుమారులకు పని ఇవ్వనా? ధైర్యం ఉందా? చేయవలసి ఉంటుంది. కుమారీలు చేస్తారా?

Created by Universal Document Converter

పని ఇస్తున్నాను - ధ్యాసతో వినండి. మరలా వచ్చే సీజన్ ఉంటుంది కదా, వచ్చే సీజన్‌లో కూడా ఇలాగే కుమారులకు స్పెషల్ ప్రోగ్రామ్ పెడతారు కానీ ..... కానీ అనేది కూడా ఉంటుంది. ఎక్కువ పని ఇవ్వటంలేదు ఒక్కొక్క కుమారుడు 10 మంది కుమారులను అంటే చేతికి చిన్న కంకణాన్ని తయారుచేసి తీసుకురావాలి.చేతికి కంకణం ధరిస్తారు కదా! బ్రహ్మబాబా సదా చేతిలో పువ్వుల యొక్క కంకణం ఉంచుతారు కనుక ఒక్కొక్క కుమారుడు కచ్చా, కచ్చా వారిని కాదు, ఫక్కా పక్కా కుమారులను తీసుకురావాలి. లేకపోతే మధువనం వస్తారు కానీ మరలా ఇంటికి వెళ్ళి మారిపోతారు. ఇలా ఫక్కాగా చేసి తీసుకురావాలి - వారిని చూసి బాప్‌దాదా ఓహో కుమారులూ! ఓహో!! అనాలి. ఇలా తయారుచేస్తారా? కొద్దిగా ఆలోచించుకోండి.చేయవలసి వస్తుంది, తయారుచేయవలసి వస్తుంది అని ఇలా ఆలోచించి చేతులు ఎత్తకండి.డబల్ విదేశీయులు కూడా చేస్తారా? డబల్‌విదేశీయులలో కుమారులు చేతులు ఎత్తండి? మీరు కూడా 10 మందిని తీసుకువస్తారు కదా? విదేశీయులు కూడా తీసుకువస్తారు మరియు భారతవాసీయులు కూడా తీసుకువస్తారు. మరలా ఎవరైతే ఫస్ట్‌క్లాస్ క్వాలిటీ వారిని తీసుకువస్తారో వారికి బహుమతి ఇస్తారు. గొప్ప బహుమతియే ఇస్తారు, చౌకగా ఉండేది కాదు. కుమారులపై ప్రేమ ఉంది కదా! ఒకవేళ గవర్నమెంట్‌కి కూడా ఎక్కువలో ఎక్కువ మంచి కర్మ చేసే కుమారులు లభిస్తే ఎంత సంతోషిస్తారు! మీరు ఒక్కొక్కరు 10 మంది కుమారులను తీసుకువస్తే మొత్తం హాల్ కుమారులతో నిండిపోతుంది అప్పుడు ఈ కుమారులను చూడండి అని గవర్నమెంట్ వారిని పిలుస్తారు. కానీ తీసుకురావాలి మరియు తయారు చేయవలసి ఉంటుంది. ఒకవేళ మీ యొక్క స్థితిని మరియు లక్ష్యం మరియు లక్షణాలు సమానంగా ఉంచుకుంటే సేవలో సఫలత వస్తుందా, రాదా అనే సంకల్పం కూడా రాదు. సఫలత లభించే ఉంది కేవలం మీరు నిమిత్తంగా అవ్వవలసి ఉంటుంది. ఈ ప్రతిజ్ఞను సదా రివైజ్ చేసుకుంటూ ఉండాలి. అద్భుతం అయితే చేయాలి కదా! మంచిది!

డబల్‌విదేశీయులు కూడా వచ్చారు. బాప్‌దాదా చెప్తున్నారు - డబల్ విదేశీయులు బాప్‌దాదా యొక్క ఒక టైటిల్‌ని ప్రత్యక్షంలోకి తీసుకువచ్చారు అది ఏమిటి? (విశ్వకళ్యాణకారి) మొదట స్థాపన జరిగినప్పుడు భారతదేశం యొక్క కళ్యాణకారిగా అయ్యారు కానీ డబల్ విదేశీయులు ఎప్పుడైతే బ్రాహ్మణాత్మలుగా అయ్యారో అప్పటినుండి బాబా యొక్క విశ్వకళ్యాణకారి అనే టైటిల్ ప్రాక్టికల్‌గా ప్రత్యక్షం అయ్యింది.అందువలనే బాప్‌దాదాకి డబల్‌విదేశీయుల గురించి కూడా గర్వంగా ఉంది. బాప్‌దాదా చూసారు - డబల్ విదేశీయులకు సేవ విషయంలో ఒక పట్టుదల ఉంది - ఏ కోన మిగిలిపోకూడదు అని.

(మురళీ మధ్యలో అకస్మాత్తుగా బాప్‌దాదా ఎదురుగా ఇద్దరు కుమారులు స్టేజ్‌పైకి వచ్చేశారు, వారిని తొలగించి పంపారు)

మంచిది, ఇప్పుడు ఆటలో ఆట చూసారు కదా! ఇప్పుడు బాప్‌దాదా చెప్తున్నారు - సాక్షిగా అయ్యి ఆట చూశారు, ఆనందం పొందారు కదా! ఇప్పుడు ఒక సెకనులో ఒక్కసారిగా దేహానికి అతీతంగా శక్తిశాలిగా ఆత్మిక స్వరూపంలో స్థితులవుతున్నారా? ఫుల్‌స్టాప్ పెట్టాలి. మంచిది. ఇదే అభ్యాసం ప్రతి సమయం మధ్యమధ్యలో చేయాలి. ఇప్పుడిప్పుడే కార్యంలోకి రావాలి, ఇప్పుడిప్పుడే కార్యానికి అతీతంగా, సాకారి నుండి నిరాకారి స్థితిలో స్థితులవ్వాలి. అలాగే ఇక్కడ కూడా ఒక అనుభవం చూసారు కదా! అలాగే ఏదైనా సమస్య వస్తే ఒక సెకనులో సాక్షి దృష్టితో సమస్యను

Created by Universal Document Converter

ఒక సైడ్‌సీన్‌గా (మార్గమధ్య దృశ్యం) భావించి, తుఫానును కూడా కానుకగా భావించి దానిని దాటేయండి. అభ్యాసం ఉంది కదా? ముమ్మందు ఈ అభ్యాసం చాలా అవసరం అవుతుంది. ఫుల్‌స్టాప్ పెట్టాలి. ఇది ఎందుకు జరిగింది, ఇది ఎలా జరిగింది? అనే ప్రశ్నార్థకం పెట్టకూడదు. అయిపోయింది అంతే, ఫుల్‌స్టాప్ పెట్టాలి మరియు పూర్తిగా శక్తిశాలి స్థితిలో స్థితులవ్వాలి. అప్పుడు సమస్య క్రింద ఉండిపోతుంది, మీరు ఉన్నతస్థితిలో సమస్యను సైడ్‌సీన్‌గా చూస్తూ ఉంటారు. మంచిది. ఎవరైతే దూరంగా కూర్చుని చూస్తున్నారో, భారతదేశంలో లేదా విదేశాలలో వింటున్నారు మరియు చూస్తున్నారు కూడా.అలా దూరంగా ఉన్నా కానీ మనస్సుతో సమీపంగా ఉన్న పిల్లలకు మొదట బాప్‌దాదా ప్రియస్మృతులు ఇస్తున్నారు ఎందుకంటే బాప్‌దాదాకి తెలుసు - ఎవరికి ఏ సమయం అవుతుంది అనేది, అయినప్పటికీ రాత్రిని పగలుగా చేసుకుని, పగలుని రాత్రిగా చేసుకుని కూర్చుంటున్నారు. ఇది పిల్లలు మరియు తండ్రి యొక్క ప్రేమ మరియు మధ్యలో బాప్‌దాదా వైజ్ఞానిక పిల్లలకు (సైన్స్ వారికి) కూడా శుభాకాంక్షలు ఇస్తున్నారు ఎందుకంటే పిల్లలైన మీ కోసం ఈ సైన్స్ సాధనాలు తయారుచేసారు. అందువలనే బాప్‌దాదా ఆ పిల్లలకు కూడా శుభాకాంక్షలు ఇస్తున్నారు. మీ కోసమే ఈ సాధనాలన్నీ 100 సంవత్సరాలలోపే తయారయ్యాయి. కనుక సైన్స్ వారి యొక్క అద్భుతం కదా, వారికి ధన్యవాదాలు కదా! మంచిది!

**నలువైపుల సర్వఖజానాలతో సంపన్నంగా ఉండే ఆత్మలకు, సదా ప్రతి సమయం, ప్రాప్తులతో నిండుగా ఉండేవారికి, నవ్వుతూ హర్షితంగా ఉండే ఆత్మలకు, సదా బాబాతో చేసిన ప్రతిజ్ఞను ప్రత్యక్షంలోకి తీసుకువచ్చే జ్ఞానీ ఆత్మలకు, యోగీ ఆత్మలకు, సదా లక్ష్యం మరియు లక్షణాలను సమానంగా ఉంచుకునే బాబా సమాన ఆత్మలకు, సదా ప్రతి సమయం సర్వఖజానాల యొక్క స్టాక్ జమ చేసుకునే వారికి మరియు స్టాప్ చేసే తీవ్రపురుషార్థి శ్రేష్ట ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు, మనోభిరాముని మనస్సు యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## బాబాని ప్రత్యక్షం చేసేటందుకు మీ యొక్క లేదా ఇతరుల యొక్క వృత్తిని పాజిటివ్ (శుభం) తయారు చేస్కోండి .... 24-2-02

ఈరోజు విశ్వకళ్యాణకారి బాప్‌దాదా నలువైపుల ఉన్న తన యొక్క పిల్లలను చూసి హర్షిస్తున్నారు. ప్రతి ఒక్కరి యొక్క మనస్సులోని ఉల్లాసం బాప్‌దాదా చూస్తున్నారు మరియు వింటున్నారు కూడా.త్వరత్వరగా బాబా సమానంగా అయిపోవాలి అని ఒకే ఒక లక్ష్యం అందరి మనస్సులో ఉంది. పిల్లల యొక్క లక్ష్యాన్ని చూసి, ధైర్యాన్ని చూసి, శ్రేష్ట సంకల్పాన్ని చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు.దానితో పాటు లక్ష్యం చాలా ఉన్నతోన్నతంగా ఉంది కానీ ప్రత్యక్ష రూపంలో లక్షణాలు నెంబరువారీగా ఉన్నట్లు కూడా చూశారు. లక్ష్యం మరియు లక్షణాలు సమానంగా అవ్వటం అంటే బాబా సమానంగా అవ్వటం. ఎవరైతే సేవ అనే వేదికపై నిమిత్తం అయ్యి ఉన్నారో వారు సదా ఒకే సంకల్పంలో ఉంటున్నారు - బాబాని ఏవిధంగా ప్రత్యక్షం చేయాలి? ఎప్పుడు ప్రత్యక్షం చేయాలి? అని. ఇటువంటి సంకల్పం వస్తుంది కదా! బాబా పిల్లలను అడుగుతున్నారు

Created by Universal Document Converter

– పిల్లలూ! మీరందరూ సంపన్న, సంపూర్ణ స్వరూపంలో మీరు ఎప్పుడు ప్రత్యక్షం అవుతారు? దానికి తారీఖు ఏదైనా నిర్ణయించారా అని బాబా పిల్లలను అడుగుతున్నారు. ఇంకా నిర్ణయం కాలేదా? ఏదైనా కార్యక్రమానికి సంవత్సరం ముందే తారీఖు నిర్ణయం అవ్వాలి అని డబల్ విదేశీయులు అంటారు, అంటారు కదా! అయితే బాబా అంటున్నారు – స్వయాన్ని ప్రత్యక్షం చేసుకునే తారీఖు నిర్ణయించారా? నిర్ణయించారా? మీటింగ్స్ అయితే చాలా చేశారు కదా! ఈరోజు ఫలానా మీటింగు, రేపు ఫలానా మీటింగు అని చాలా చేశారు కదా! ఇప్పుడు కూడా ఎన్ని మీటింగ్‌ల కొరకు వచ్చారు? మూడు మీటింగ్‌ల కొరకు వచ్చిన వారు ఇక్కడ కూర్చున్నారు. ఇది అయితే చాలా బావుంది, కానీ ఈ మీటింగ్‌కి తారీకు ఏమిటి? ఏది ఆలోచిస్తారో అదే మాట్లాడాలి, ఏది మాట్లాడతారో అదే కర్మ ఉండాలి. సంకల్పం, మాట మరియు కర్మ మూడూ శ్రేష్ఠ లక్ష్యం ప్రమాణంగా ఉండాలి. విశ్వ కళ్యాణానికి నిమిత్తం అయిన, సర్వాత్మల కళ్యాణకారులైన పిల్లలందరూ ప్రత్యక్ష రూపంలో వేదికపైకి ఎప్పుడు వస్తారు అని బాప్‌దాదా చూస్తున్నారు. ప్రతి ఒక్కరు గుప్త పురుషార్థంలో ఉన్నారు, సంలగ్నతలో ఉన్నారు ఇది కూడా బాప్‌దాదా చూస్తున్నారు కానీ ఈ విశేష సంకల్పం యొక్క సంలగ్నతలో ఎప్పుడు నిమగ్నం అవుతారు? సంలగ్నత అయితే ఉంది కానీ ఈ సంకల్పాన్ని సంపన్నం చేసుకోవటంలో నిరంతరం నిమగ్నం అయి ఉండాలి అంటే నిరంతరం ఇదే సంకల్పాన్ని పూర్తి చేసే ప్రత్యక్ష స్వరూపంలో ఉండాలి. ఇప్పుడు సంకల్పం మరియు ప్రత్యక్ష కర్మలో తేడా ఉంది. తయారవ్వవలసిందే మరియు చేయాల్సింది కూడా పిల్లలే, బాబా అయితే వెన్నెముక.

1. అన్నింటికంటే తీవ్ర వేగవంతమైన సేవ ఏమిటంటే వృత్తి ద్వారా తరంగాలను వ్యాపింపజేయాలి. రాకెట్ కంటే చాలా తీవ్రమైన వేగవంతమైనది వృత్తి. వృత్తి ద్వారా వాయుమండలాన్ని పరివర్తన చేయగలరు. ఎక్కడికి కావాలంటే అక్కడికి, ఎంతమంది ఆత్మల వద్దకు కావాలంటే అంతమంది దగ్గరకు ఇక్కడ కూర్చుని ఉండగానే చేరగలరు. వృత్తి ద్వారా దృష్టి మరియు సృష్టిని పరివర్తన చేయగలరు. కానీ వృత్తి ద్వారా సేవ చేయటంలో ఒక విషయం విఘ్నం వేస్తుంది. వృత్తి ద్వారా తరంగాలు వ్యాపిస్తాయి. మీ జడ చిత్రాలు ఇప్పటి వరకు, అంతిమ జన్మ వరకు తరంగాల ద్వారా సేవ చేస్తున్నాయి కదా! చూశారు కదా! మందిరం చూశారు కదా! డబల్ విదేశీయులు చూశారా? మందిరాన్ని చూశారా? చూడకపోతే చూడండి, ఎందుకంటే ఆ మందిరాలు మీవే కదా! కుమారీలూ మీకు మందిరాలు ఉన్నాయా, భారత వాసీయులకి మందిరాలు ఉన్నాయా? అందరికి మందిరాలు ఉన్నాయి మంచిది. శుభాకాంక్షలు. మందిరంలోని మూర్తులు ప్రత్యక్షరూపంలో తరంగాల ద్వారా సేవ చేస్తున్నారు అంటే మందిరంలోని మూర్తులు, ఆత్మలైన మీరు సేవ చేస్తున్నారు. అయితే ఎంతమంది భక్తులు తరంగాల ద్వారా తమ యొక్క సర్వ కోరికలను పూర్తి చేసుకుంటున్నారు. అందువలన ఓ చైతన్యమూర్తులూ! ఇప్పుడు మీ యొక్క శుభభావన యొక్క వృత్తి ద్వారా, శుభకామనల యొక్క వృత్తి ద్వారా వాయుమండలంలో తరంగాలను వ్యాపింపజేయండి. కానీ, కానీ అనే మాట మాట్లాడటం ఇష్టం అనిపించటం లేదు కానీ మాట్లాడవలసి వస్తుంది. పాండవులకి కానీ అనే మాట ఇష్టంగా అనిపిస్తుందా? ఇష్టం అనిపించటం లేదు. కానీ, కానీ అనే మాట ఉందా? లేక సమాప్తి అయిపోయిందా? దీని కొరకు అన్నింటికంటే సహజమైన విధి మొదట ప్రతి ఒక్కరూ మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి, ఒక్క సెకనులో పరిశీలించు

Created by Universal Document Converter

కోగలుగుతున్నారా? ఇప్పుడిప్పుడే చూస్కోండి. ఒక్క సెకను ఇవ్వమంటారా లేక అనటంలోనే సెకను లభించిందా? ఇప్పుడు మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి – నా వృత్తిలో ఏ ఆత్మపట్లనైనా ఏదైనా వ్యతిరేక తరంగాలు ఉన్నాయా? విశ్వంలోని వాయుమండలాన్ని పరివర్తన చేయాలి కానీ మీ మనసులో ఏ ఆత్మపట్లనైనా ఒకవేళ వ్యర్థ తరంగాలు లేదా అశుద్ధమైనవి ఉంటేవారు విశ్వపరివర్తన చేయలేరు. విఘ్నాలు వచ్చేస్తుంటాయి, సమయం పట్టేస్తుంది. కొంతమంది పిల్లలు అంటున్నారు – వారు ఉన్నదే అలా కదా అని. అలా ఉంటే అలాంటి తరంగాలే ఉంటాయి కదా అంటున్నారు. ఇలా బాబాకి కూడా జ్ఞానం ఇస్తున్నారు – బాబా నీకు తెలియదు, ఆ ఆత్మ ఉన్నదే అలా అని అంటున్నారు. కానీ బాబా అడుగుతున్నారు – వారు చెడ్డవారు, వారిది తప్పు, అలా జరగకూడదు సరే కానీ ఆ చెడుని మీ వృత్తిలో ఉంచుకోండి అని బాబా అనుమతి ఇచ్చారా? అనుమతి ఇవ్వలేదు అనేవారు చేయి ఎత్తండి, ఒక చేతిని ఎత్తండి కానీ రెండు చేతులతో చప్పట్లు వద్దు. వెనుక కూర్చున్నవారు చేతులు ఎత్తుతున్నారు. టీ.విలో చూపించండి. (దాదీని అడుగుతున్నారు) మీరు చూస్తున్నారు కదా! మంచిది. చేయి ఎత్తారు జ్ఞాపకం ఉంచుకోండి. డబల్ విదేశీయులు చేతులెత్తారు. బాప్‌దాదా యొక్క టీ.విలో అయితే వస్తూనే ఉన్నారు. ఎప్పటివరకు ప్రతి బ్రాహ్మణాత్మ యొక్క స్వయం యొక్క వృత్తిలో ఏ ఆత్మపట్లనైనా తరంగాలు నెగిటివ్‌గా (వ్యతిరేకంగా) ఉన్నట్లైతే విశ్వకళ్యాణం కొరకు వృత్తి ద్వారా వాయుమండలంలో తరంగాలను వ్యాపింపజేయలేరు. దీనిని పక్కాగా అర్థం చేస్కోండి. ఎంతైనా సేవ చేయండి, రోజుకి ఏడెనిమిది ఉపన్యాసాలు చెప్పండి, యోగ శిబిరాలు పెట్టండి, ఎన్నో రకాల కోర్సులు చెప్పండి కానీ ఎవరి పట్లనైనా మీ వృత్తిలో పాత అశుద్ధ తరంగాలను ఉంచుకోకండి. వారు చెడ్డవారు, చాలా పొరపాట్లు చేశారు, చాలా మందికి దు:ఖం ఇస్తున్నారు అయితే మీరు వారికి దు:ఖం ఇవ్వటంలో బాధ్యత వహించడానికి బదులు వారిని పరివర్తన చేయటంలో సహాయకులుగా అవ్వలేరా? దు:ఖం ఇవ్వటంలో సహాయం చేయకూడదు వారిని పరివర్తన చేయటంలో మీరు సహాయకారిగా అవ్వండి. వీరు మారరు అని ఏ ఆత్మ గురించి అయినా మీరు అనుకుంటున్నారు, అంటే వారు మారేవారు కాదు అని మీరు నిర్ణయించారు కానీ నెంబరువారీగా ఉంటారు కదా! వీరు మారనే మారరు అని అసలు మీరెందుకు ఆలోచిస్తున్నారు? జడ్జి బాబా కదా మరి మీరు ఎందుకు నిర్ణయిస్తున్నారు? పరస్పరంలో మీరు జడ్జి అయిపోయారా? బాబా కూడా చూస్తూ ంటారు వీరు ఇలాంటి వారు, వారు ఇలాంటి వారు ...... ఇలా. బ్రహ్మాబాబాని ప్రత్యక్షంగా చూశారు కదా – మాటిమాటికి పొరపాట్లు చేసే ఆత్మలు కూడా ఉండేవారు కానీ బాప్‌దాదా, విశేషంగా సాకార రూపంలో బ్రహ్మాబాబా పిల్లలందరికీ ప్రియస్మృతులు ఇచ్చేవారు, పిల్లలందరినీ మధురాతి మధురమైన పిల్లలూ! అనేవారు. ఇద్దరు – నలుగురిని కఠినమైనవారు అని, మిగిలినవారు మధురమైనవారు అని అన్నారా? అటువంటి ఆత్మల పట్ల కూడా సదా దయాహృదయులు అయ్యారు. క్షమాసాగరునిగా అయ్యారు. మీరు మీ వృత్తిలో ఎవరి గురించి అయినా అశుద్ధ భావం పెట్టుకున్నారు అనుకోండి దాని ద్వారా మీకు వచ్చిన లాభం ఏమిటి? ఒకవేళ దీనిలో మీకు లాభం ఉంది అంటే ఉంచుకోండి, దీనికి అనుమతి ఇస్తున్నాను. దానిలో లాభం లేదు దాని ద్వారా అలజడి వస్తుంది. బాప్‌దాదా చూస్తున్నారు ఆ సమయంలో వారికి అద్దం చూపించాలి. ఇది తప్పు, ఇది ఒప్పు అని తెలుసుకునే జ్ఞానవంతులుగా అవ్వటం వేరేవిషయం కానీ ఏ లాభం లేని విషయాలను వృత్తిలో ధారణ చేయటం తప్పు.

Created by Universal Document Converter

ఎందుకంటే దీని ద్వారా మీరు మూడ్ ఆఫ్ అవుతారు, వ్యర్ధ సంకల్పాలు వస్తాయి, స్మృతి యొక్క శక్తి తక్కువ అయిపోతుంది అంటే నష్టం జరుగుతుంది.ప్రకృతిని కూడా పావనంగా చేసేవారు కదా కానీ మీరు అయితే ఆత్మలు. వృత్తి, తరంగాలు మరియు వాయుమండలం మూడింటికీ సంబంధం ఉంది. వృత్తి ద్వారా తరంగాలు వ్యాపిస్తాయి, తరంగాల ద్వారా వాయుమండలం తయారవుతుంది. కానీ ముఖ్యమైనది వృత్తి. త్వరత్వరగా బాబా ప్రత్యక్షం అవ్వాలి అని మీరు భావిస్తున్నట్లేతే దానికి తీవ్రవేగవంతమైన పద్ధతి ఏమిటంటే మీ కొరకు మరియు ఇతరుల కొరకు మీ వృత్తిని శుద్ధంగా తయారుచేస్కోండి. జ్ఞానవంతంగా అయితే అవ్వండి కానీ మీ మనస్సులో నెగిటివ్‌ని (వ్యతిరేకతను) ధారణ చేయకండి. నెగిటివ్ అంటే మురికి. ఇప్పుడిప్పుడే వృత్తిని శక్తిశాలిగా చేస్కోండి మరియు తరంగాలను శక్తివంతంగా తయారుచేయండి, వాయుమండలాన్ని శక్తిశాలిగా తయారుచేయండి. ఎందుకంటే వాచా ద్వారా పరివర్తన, శిక్షణ ద్వారా పరివర్తన అనేది చాలా తక్కువ వేగంతో జరుగుతుంది, ఇది మీ అందరికీ అనుభవమే కదా! పరివర్తన జరుగుతుంది కానీ చాలా తక్కువ వేగంతో జరుగుతుంది. ఒకవేళ మీరు వేగం తీవ్రం అవ్వాలనుకుంటే జ్ఞానవంతులుగా అయ్యి, క్షమా సాగరులుగా అయ్యి, దయాహృదయులుగా అయ్యి శుభభావన, శుభ కామన ద్వారా వాయుమండలాన్ని పరివర్తన చేయండి.! ఎవరు మధువనానికి వచ్చినా కానీ అన్నింటికంటే ఎక్కువ ఏ విషయం ప్రభావం పడుతుంది?వాయుమండలం యొక్క ప్రభావం పడుతుంది, ఇక్కడ కూడా అందరు నెంబరువారీగా ఉంటారు బ్రహ్మాబాబా యొక్క కర్మభూమి, బాప్‌దాదా యొక్క వరదానభూమి కనుక ఆ వాయుమండలం వారిని పరివర్తన చేస్తుంది. మీరందరు దీనిని ప్రత్యక్షంగా చూశారు కదా! అనుభవం ఉంది కదా! కనుక తరంగాల ద్వారా వాయుమండలాన్ని తయారుచేయటం ద్వారా తీవ్రగతితో మనస్సుపై ముద్ర పడుతుంది. వాయుమండలం మనస్సులో ముద్రింపబడుతుంది. విన్నటువంటి విషయాలు మరిచిపోగలరు కానీ వాయుమండలం అనేది మనస్సుపై ముద్ర పడిపోతుంది. దానిని మర్చిపోలేరు. అవును కదా? ప్రత్యక్షత ఎప్పుడు అవుతుంది అని పరస్పరం ఆత్మిక సంభాషణ చాలా మంచిగా చేసుకుంటున్నారు బాప్‌దాదా వింటున్నారు. మంచిది. చెప్పండి పాండవులు ఇప్పుడు ఏమి చేస్తారు? వాయుమండలాన్ని శక్తిశాలిగా తయారు చేయాలి. సేవాకేంద్రం అయినా, ఏ స్థానం అయినా, ప్రవృత్తిలో ఉంటున్నా వాయుమండలం శక్తివంతంగా ఉండాలి. నలువైపుల వాయుమండలం సంపూర్ణ నిర్విఘ్నంగా, దయాహృదయంగా, శుభభావన, శుభకామనలతో నిండిపోతే ప్రత్యక్షతలో ఏ ఆలస్యం ఉండదు. ఇప్పుడు బాప్‌దాదా ఏ తారీఖు ఇచ్చారో అది బాప్‌దాదాకి జ్ఞాపకం ఉంటుంది. లెక్క అయితే అడుగుతారు. ప్రతి ఒక్కరు తమ తమ అకౌంట్ పెట్టుకున్నారు కదా! అయితే ఆ అకౌంట్‌లో బాప్‌దాదా ఇదే పరిశీలిస్తారు – వృత్తిలో, దృష్టిలో, మాటలో దయా హృదయంగా, శుభభావన, శుభ కామన ఎంత శాతం కలిగి ఉన్నారు? ఇప్పుడు కూడా ఇంకా 15 రోజులు ఉన్నాయి కదా! ఎక్కువే. మంచిది, ఎవరైనా చేయకపోయినా కానీ ఈ 15 రోజులలో చేయవచ్చు అయినా పాస్ చేస్తారు. జరిగిపోయిన దానికి బిందువు పెట్టాలి మరియు దయాసింధువుగా అయిపోవాలి. క్షమా సాగరులుగా అయిపోవాలి. (బాప్‌దాదా డ్రిల్ చేయించారు)

ఈరోజు విదేశాలలో వింటున్నారు లేదా చూస్తున్నారు కదా లేక లేదా? (చూస్తున్నారు) మంచిది. మీ యజ్ఞం యొక్క స్థాపన తర్వాతే విజ్ఞానం వృద్ధి చెందింది. దాని యొక్క లాభం

Created by Universal Document Converter

అయితే తీసుకోవాలి కదా! కానీ విధిపూర్వక లాభం తీసుకోవాలి. ఎవరైతే విజ్ఞాన సాధనాల ద్వారా చూస్తున్నారో లేదా వింటున్నారో ఆ పిల్లలందరినీ అందరి కంటే ముందు బాప్‌దాదా సదా స్మృతి చేస్తూ ఉంటారు. ఎంతెంత స్మృతి బలం శక్తివంతంగా ఉంటుందో అంతంతగా బాప్‌దాదా మాతోనే మాట్లాడుతున్నారు అని అనుభవం అవుతుంది. అయినా కానీ మధువనం మధువనమే.

మంచిది, ఇప్పుడిప్పుడే మీ వృత్తిని ఏకాగ్రం చేయగలుగుతున్నారా? వృత్తి ఎక్కడా కూడా అలజడిలోకి రాకూడదు.అచంచలంగా, ఏకాగ్రంగా, శక్తిశాలిగా ఉండాలి. (డ్రిల్ చేయించారు)

**నలువైపుల ఉన్న సర్వీస్‌బుల్ పిల్లలందరికీ, సదా తమ యొక్క శ్రేష్ఠ తరంగాల ద్వారా సేవ చేసే తీవ్రగతి యొక్క పురుషార్థం చేసే పిల్లలకు, సదా మాస్టర్ క్షమా సాగరులకు, సదా శుభ భావన, శుభ కామన ద్వారా చాలా బలహీన ఆత్మలను కూడా శక్తిశాలిగా తయారుచేసేవారికి, ఇటువంటి మాస్టర్ సర్వశక్తివంతమైన పిల్లలకు బాప్‌దాదా యొక్క చాలా - చాలా ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## మనలోని విశేషతలు పరమాత్ముని కానుకలు – వాటిని విశ్వసేవలో అర్పణ చేయండి .... 11-3-02

ఈరోజు గ్రేట్ గ్రేట్ గ్రాండ్ ఫాదర్ అయిన బ్రహ్మాబాబా మరియు శివబాబా ఇద్దరూ నలువైపుల ఉన్న శ్రేష్ఠ భాగ్యవంతులైన బ్రాహ్మణ కులానికి చాలా చాలా కోటానుకోట్లసార్లు దివ్య అలౌకిక జన్మ యొక్క శుభాకాంక్షలు ఇస్తున్నారు. వెనువెంట అతి స్నేహం యొక్క, మనస్సులోని ప్రేమ యొక్క ఆత్మిక పుష్పాలతో జన్మదిన శుభాకాంక్షలు ఇస్తున్నారు. ప్రతీ బ్రాహ్మణాత్మ యొక్క విశేషతను చూసి - చూసి హర్షిస్తున్నారు. ఓహో పిల్లలూ ..... ఓహో! అంటూ మనస్సులోనే పాట పాడుకుంటున్నారు. ఈ రోజు అమృతవేళ నుండి అందరి యొక్క మనస్సులో సంతోషం యొక్క అలలు ఎలా కనిపిస్తున్నాయి అంటే - ఓహో బాబా మరియు మా యొక్క అలౌకిక జన్మ అని పాడు కుంటున్నారు. అమృతవేళ నుండి పిల్లలు వేసిన శుభాకాంక్షల యొక్క మాలలను చూసి - చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. మొత్తం కల్పంలో ఇటువంటి జన్మదినం సంగమయుగంలోనే జరుపుకుంటారు. సత్యయుగంలో కూడా ఇటువంటి అలౌకిక జన్మదినాన్ని జరుపుకోరు. తండ్రి మరియు పిల్లలు ఒకేసారి జన్మించే ఈ విచిత్ర జన్మదినం అక్కడ ఉండదు. తండ్రి మరియు పిల్లలు ఒకేసారి జన్మించటం అనే విషయం ఇంత వరకు విన్నారా? కానీ ఈరోజు పిల్లలైన మీ యొక్క మరియు బాప్‌దాదా యొక్క జన్మదినాన్ని ఒకేరోజు జరుపుకుంటున్నారు. అంటే ఓహో! ఓహో!! అనే పాటలు పాడుకుంటున్నారు కదా!

ఈరోజు బాప్‌దాదా అమృతవేళ ఒక మాలను తయారుచేసారు. అది ఏ మాల? అంతిమ 108 మాలను తయారుచేయటం లేదు, మా పేరు ఉండే ఉంటుంది, ఉంటుంది అని ..... ఇలా మీరు ఆలోచించే అవసరం లేదు. అయితే ఈరోజు స్థాపన యొక్క ఆది సమయం నుండి, వినాశనం యొక్క సమీప సమయం అయిన ఇప్పటి వరకు పిల్లలపరివారు అమరభవ యొక్క

Created by Universal Document Converter

వరదానిగా ఉన్నారు అని వారి యొక్క మాలను తయారుచేస్తున్నారు. డ్రామానుసారం అటువంటి ఆత్మలకి భగవంతునితో పాటు సర్వ చరిత్రను చూసే లేదా వినే శ్రేష్ట పాత్ర ఉంది కానీ అటువంటి పిల్లలు ఎంతో కొద్దిమంది! మీ అందరి యొక్క పాత్ర కూడా ఉంది, ఎందువలన? బాప్‌దాదా బ్రాహ్మణ వంశావళిని తయారు చేస్తున్నారు. అందువలన విశ్వం యొక్క లెక్కతో ఎవరైతే బ్రాహ్మణాత్మలు ఉన్నారో వారు చాలా - చాలా - చాలా భాగ్యవంతులు. ఎందువలన? కోట్లలో కొద్దిమంది అనే వరుసలో ఉన్నారు మరియు కొద్దిమందిలో కొద్దిమందిగా అయ్యారు.

2. విశ్వంలో కోట్ల ఆత్మలు ఒకవైపు ఉన్నారు, మరోవైపు బ్రాహ్మణులైన మీరు ఒకరు. అయితే ఈ జన్మదినాన బాప్‌దాదా ప్రతి ఒక్క పిల్లవాని యొక్క, అంటే కొందరిది కాదు పిల్లలందరి యొక్క జన్మపత్రాన్ని చూసి ప్రతి ఒక్కరి విశేషతల యొక్క మాలలను మెడలో వేస్తున్నారు. మీరందరు క్రొత్తవారైనా, ఆదిలోనివారైనా, మధ్యలోనివారైనా కానీ విశేషమైనవారు మరియు విశేషంగానే ఉంటారు. విశ్వంలోని సర్వాత్మల దృష్టి మొత్తం కల్పం అంతా శ్రేష్టాత్మలైన మీ యొక్క మహానతవైపే ఉంటుంది. అయితే మీకు మీ విశేషతల గురించి తెలుసా? తెలుసు అనేవారు చేయి ఊపండి. చాలా మంచిది. ఆ విశేషతలను ఏం చేస్తారు? విశేషతల గురించి చాలా బాగా తెలుసు మరియు మంచిగా అంగీ కరిస్తున్నారు కూడా, కానీ ఆ విశేషతలను ఏం చేస్తున్నారు? ఏం చేస్తున్నారు? (సేవలో ఉపయోగిస్తున్నాం) వేరే విధంగా ఉపయోగించటం లేదు కదా! విశేషత అనేది పరమాత్మ ఇచ్చిన కానుక. పరమాత్మ యొక్క కానుకని సదా విశ్వ సేవలో అర్పించాలి. విశేషతలను వ్యతిరేఖ రూపంలో ఉపయోగిస్తే అది అభిమాన రూపం అయిపోతుంది, ఎందుకంటే జ్ఞానంలోకి వచ్చిన తర్వాత, బ్రాహ్మణ జీవితంలోకి వచ్చిన తర్వాత బాబా ద్వారా చాలా విశేషతలు ప్రాప్తిస్తాయి. ఎందుకంటే బాబా వారిగా అవ్వటంతోనే విశేషతల యొక్క ఖజానాకి అధికారిగా అయిపోతారు. ఒకటి - రెండు విశేషతలు కాదు, చాలా విశేషతలు వస్తాయి. వాటిని స్మృతిచిహ్నరూపంలో కూడా వర్ణన చేస్తారు - 16 కళా సంపన్నులు, అంటే 16 సంఖ్య అని కాదు, 16 కళలు అంటే సంపూర్ణులు అని అర్ధం. సర్వగుణ సంపన్నులు అని అర్ధం. సంపూర్ణ నిర్వికారతకు వివరణ. సంపూర్ణ నిర్వికారి అని అంటారు అంటే సంపూర్ణతలో వివరణ ఏదైనా ఉందా? విశేషతలు అనేవి బాబా ద్వారా ప్రతి బ్రాహ్మణాత్మకి వారసత్వ రూపంలో ప్రాప్తిస్తాయి. కానీ ఆ విశేషతలను ధారణ చేయాలి, తిరిగి సేవలో ఉపయోగించాలి. నాది ఈ విశేషత అని అనకూడదు, పరమాత్మ ఇచ్చినది అని భావించాలి. పరమాత్మ ఇచ్చినట్లు భావిస్తే ఆ విశేషతలో పరమాత్మ యొక్క శక్తులు నిండుతాయి. నాది అనుకోవటం ద్వారా అభిమానం మరియు అవమానం రెండిటిని ఎదుర్కోవలసి ఉంటుంది. ఏ రకమైన అభిమానం అయినా అంటే జ్ఞానం యొక్క అభిమానం లేదా యోగం యొక్క లేదా సేవ యొక్క లేదా బుద్ధి యొక్క లేదా ఏదైనా గుణం యొక్క ఇలా ఏ విషయం గురించి అభిమానం ఉన్నా కానీ దానికి గుర్తు - వారు తొందరగా అవమానాన్ని అనుభవం చేసుకుంటారు. అందువలన విశేషాత్మలు అంటే పరమాత్మని కానుకకి అధికారులు. అయితే ఈరోజు మీరందరు బాప్‌దాదా యొక్క జన్మదినాన్ని జరుపుకోవడానికి వచ్చారు. బాప్‌దాదా మీ అందరి యొక్క జన్మదినాన్ని జరుపుకోవడానికి వచ్చారు. మీరయితే కేవలం బాప్‌దాదా యొక్క జన్మదినాన్నే జరుపుకుంటారు కానీ బాప్‌దాదా అయితే మొత్తం బ్రాహ్మణకులం యొక్క జన్మదినాన్ని జరుపుకోవడానికి వచ్చారు. భారతదేశంలోనే ఉండి కూడా దూరంగా ఉన్నా కానీ, విదేశం యొక్క మూల మూలలో కూర్చున్నా

Created by Universal Document Converter

కానీ ఎవరైతే బ్రాహ్మణాత్మలు ఉన్నారో అంటే ఎవరైతే బ్రాహ్మణ కులంలోని వారిగా అయ్యారో వారందరి యొక్క జన్మదినాన్ని కూడా బాప్‌దాదా జరుపు కుంటున్నారు మరియు మీరు కూడా జరుపుకుంటున్నారు.అందరిదీ జరుపు కుంటున్నారు కదా! లేక కేవలం ఇక్కడ కూర్చున్నవారిదే జరుపుకుంటున్నారా? అందరూ జ్ఞాపకం ఉన్నారు కదా! అందరికీ శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, జరుపుకోవటం అంటే ఉత్సాహ ఉల్లాసాలలోకి రావటం. అయితే మనస్సులో ఉత్సాహం ఉంది కదా! ఓహో ..... మా యొక్క అలౌకిక జన్మదినం ఓహో! అని పాడుకుంటున్నారు కదా!

ఈరోజు అమృతవేళ నుండి జన్మదినం యొక్క ఉత్సాహ,ఉల్లాసాలు అందరిలో చాలా, చాలా ఉన్నాయి కదా! బాప్‌దాదా కార్డ్‌లు కూడా చూసారు, మీరయితే కళ్ళతో చూస్తారు, బాప్‌దాదా అయితే సూక్ష్మంగా, మీకంటే ముందుగానే చూస్తారు. కానీ బాప్‌దాదా చూశారు – తమ మనస్సులోని ఉల్లాసాన్ని చూపించడానికి ఎంతో ఉత్సాహపడతారు. ఈరోజులలో ఈ మెయిల్ చాలా చౌకగా ఉంది కదా! అందరు చాలా ఈ మెయిల్స్ పంపిస్తున్నారు. బాప్‌దాదా దగ్గరికీ అన్నీ చేరుకుంటాయి. ఈ మెయిల్ అయినా, కార్డ్ అయినా, ఉత్తరం అయినా, మనస్సు యొక్క సంకల్పం అయినా ... అన్నీ చేరుకుంటాయి. అమృతవేళ నుండి నలువైపుల నుండి పంపిన కార్డులు, ఉత్తరాలు, ఈ మెయిల్స్ సంకల్పాలు అన్నీ కలిపి వతనంలో చూస్తే చాలా మజా వస్తుంది. ఈ ఎగ్జిబిషన్ విచిత్రంగా ఉంటుంది. పుట్టినరోజున భవిష్యత్తు కొరకు సంకల్పం చేస్తారు. పుట్టినరోజు యొక్క నెంబర్ ముందుకు వెళ్తుంది కదా అంటే 65 నుండి 66కి వచ్చింది కదా! ఏవిధంగా అయితే సంవత్సరాలు ముందుకు వెళ్తున్నాయో అదేవిధంగా పురుషార్థంలో లేదా మీ అమూల్య జీవితం కొరకు, మనస్సులో అంటే సంకల్పంలో, బుద్ధి యొక్క నిర్ణయశక్తిలో, వాచాలో సెకనులో సఫలతామూర్తిగా అయ్యే శక్తిలో మరియు సంబంధ సంపర్కంలో అంటే ప్రతి సమయం సంబంధ, సంపర్కంలో వచ్చేవారికి ఏదోక ప్రాప్తి యొక్క అనుభూతి అవ్వాలి..... ఇలా రాబోయే సంవత్సరం కొరకు ధృఢసంకల్పం యొక్క వ్రతం తీసుకున్నారా?

3. ఎందుకంటే శివజయంతి రోజు విశేషంగా బ్రాహ్మణాత్మలకు విశేషంగా రెండు లక్ష్యాలు ఉంటాయి. 1. స్వయంతో ప్రతిజ్ఞ మరియు 2. బాబా ప్రత్యక్షత యొక్క జెండా ఎగరవేయాలి అనే లక్ష్యం. ఈ రెండు లక్ష్యాలు విశేషంగా ఈరోజు అందరిలో ఉంటాయి. బాప్‌దాదా మీరందరు అంతకు ముందు చేసిన ప్రతిజ్ఞల యొక్క లెక్కలఖాతా చూసారు. ప్రతి సంవత్సరం, ప్రతి ఒక్కరు విధిపూర్వకంగా సంకల్పంతో, వాణీతో ప్రతిజ్ఞ చేసారు. చాలా మంచిగా చేసారు. కానీ ఇప్పుడు ఈ రోజు తర్వాత అంటే జన్మదినం జరుపుకున్న తర్వాత ఒక మాటపై విశేషంగా అండర్‌లైన్ చేసుకోవాలి. సాధారణమాటయే క్రొత్తది కాదు. ఆ మాట – నిరంతరం ధృఢత. అప్పుడప్పుడు ధృఢంగా, అప్పుడప్పుడు ధృఢతలో సోమరిగా ఉండకూడదు.ఒకవేళ నిరంతరం ధృఢత ఉంటే కనుక దాని యొక్క గుర్తు – నిరంతరం ప్రతి సంకల్పం, మాట, కర్మ ద్వారా స్వయంలో, సేవలో మరియు సంబంధంలో 100% సఫలత లభిస్తుంది. ఎప్పటివరకు అయితే బ్రాహ్మణులలో ఈ అన్ని విషయాలలో సఫలత తక్కువగా ఉంటుందో అప్పటివరకు ప్రత్యక్షత అనేది డ్రామానుసారం ఆగి ఉంటుంది. సఫలత అనేది ప్రత్యక్షతకు ఆధారం. ప్రతి మాట సఫలతాపూర్వకంగా ఉండాలి,

Created by Universal Document Converter

ప్రతి సంకల్పం సఫలతాపూర్వకంగా ఉండాలి. అందువలనే ఈరోజుల్లో స్మృతిచిహ్నంలో కూడా అంటే గురువులుగా పిలవబడేవారిని కూడా సత్యవచన మహారాజు అని అంటారు. వారు అసత్యం చెప్తున్నా కానీ భక్తులు సత్యవచనం అంటారు. అది మీ మాట యొక్క మహిమయే. మహారాజుగా, మహాన్‌గా మీరే అవుతున్నారు కదా! అందువలనే సత్యవచన మహారాజులు అంటే మహాన్ ఆత్మలు. నా భావం ఇది కాదు కానీ మాట్లాడేసాను, వచ్చేసింది అని ఇలా ఎప్పుడు అనకండి, ఎందుకంటే భావం లేదా భావన లేకుండా మాట రాదు. అలా అంటున్నారు అంటే అది తప్పించుకోవటం. అలా వచ్చేసింది అని ఒకొక్కసారి అంటున్నారు, అసలు ఎలా ఎందుకు వచ్చేసింది? కంట్రోలింగ్ పవర్ లేక వచ్చేసిందా? అలా అయిపోయింది అని అన్నారు అంటే మీరు రాజు కాదా? ఏదోక కర్మేంద్రియానికి వశీభూతం అయిపోయారు కదా! అందువలనే మాట అలా వచ్చేసింది లేదా అలా అయిపోయింది అంటున్నారు.

ఈ సంవత్సరంలో శుభాకాంక్షలతో పాటు ప్రతి విషయంలో నిరంతరం ధృఢతపై అండర్‌లైన్ చేసుకోండి. ఈరోజు పుట్టినరోజు కదా కనుక ఈ రోజు చెప్పటంలేదు కానీ అందరి చార్ట్ నుండి బాప్‌దాదా ఒక విషయం నోట్ చేసుకున్నారు కానీ చివరిసారి వినిపిస్తాను. ఈరోజు జరుపుకోవాలి, కనుక చెప్పకూడదు. 15 రోజుల తర్వాత వినిపిస్తాను. (బాప్‌దాదా చెప్తే కనుక 15 రోజులలో మంచిగా అయిపోతాము అని పిల్లలు చెప్పారు) అయితే 15 రోజుల్లో సరి అయిపోతాం అని మొదట చెప్పండి అప్పుడు చేప్తే బావుంటుంది. ఏం చేస్తారో తెలియదు కానీ 15 రోజుల్లో పరివర్తన అయిపోవాలి. అయితే చెప్పమంటారా? పాండవులు చెప్పండి - చెప్పమంటారా? మరి 15 రోజుల్లో పరివర్తన అయిపోతారా? సంకల్పం చేస్తారా? మంచిది. పాండవులు చేస్తారా, చెప్పమంటారా? చెప్పటం అయితే సహజమే కానీ చేస్తారా? చేయాల్సి ఉంటుంది. (బాప్‌దాదా వెనుక ఉన్నవారిని, మాతలను, టీచర్స్‌ను, డబల్ విదేశీయులను అందరినీ అడిగారు. అందరు చేతులు ఊపారు) చేతులు అయితే అందరు మంచిగా ఎత్తేస్తారు.

జన్మదినోత్సవాన్ని జరుపుకునే నలువైపుల ఉన్న శ్రేష్ట ఆత్మలకి, సదా అలౌకిక జన్మ యొక్క అలౌకిక దివ్య కర్తవ్యం చేసే శ్రేష్ట ఆత్మలకు, సదా ఒక బాబా తప్ప మరెవ్వరు లేరు అనే ఏక్‌నామిగా మరియు సర్వఖనాల యొక్క ఎకానమి (పొదుపు) యొక్క అవతార పిల్లలకు, సదా ప్రతి వరదానం మరియు వారసత్వాన్ని జీవితం ద్వారా ప్రత్యక్షం చేసే ఉత్సాహ ఉల్లాసాలలో ఉండే పిల్లలకు బాప్‌దాదా యొక్క అలౌకిక జన్మ యొక్క శుభాకాంక్షలతో కూడిన ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# ఈ సంవత్సరాన్ని నిర్మాణం - నిర్మల సంవత్సరంగా మరియు వ్యర్థం నుండి ముక్తి అయ్యే ముక్తి సంవత్సరంగా జరుపుకోండి .... 28-3-02

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లల యొక్క మస్తకంలో మెరుస్తున్నటువంటి మూడు రేఖలను చూస్తున్నారు. 1. ప్రభుపాలన యొక్క రేఖ. 2. శ్రేష్ఠ చదువు యొక్క రేఖ మరియు 3. శ్రేష్ఠమతం యొక్క రేఖ. మూడు రేఖలు మెరుస్తూ కనిపిస్తున్నాయి. ఈ మూడు రేఖలు సర్వులకి భాగ్యరేఖలు. మీరందరు కూడా మీ యొక్క మూడు రేఖలను చూసుకుంటున్నారు కదా! ప్రభుపాలన యొక్క భాగ్యం బ్రాహ్మణాత్మలైన మీకు తప్ప మరెవ్వరికీ లభించదు. పరమాత్మ పాలన ద్వారా మీరు ఎంత పూజ్యనీయంగా అవుతున్నారు! నాకు పరమాత్మ చదువు యొక్క అధికారం లభిస్తుంది అని ఎప్పుడైనా కలలో అయినా ఆలోచించారా! కానీ ఇప్పుడు సాకారంలో అనుభవం చేసుకుంటున్నారు. స్వయం సద్గురువు అమృతవేళ నుండి రాత్రి వరకు ప్రతి కర్మ యొక్క శ్రేష్ఠమతం ఇస్తారు మరియు కర్మబంధనకి బదులు కర్మ సంబంధంలోకి వచ్చేటందుకు శ్రీమతాన్ని ఇచ్చే నిమిత్తంగా తయారు చేస్తారు అని కలలో కూడా అనుకోలేదు కానీ ఇప్పుడు అనుభవంతో చెప్తున్నారు - ప్రతి కర్మలో శ్రీమతం ప్రకారం నడుస్తున్నాము అని. ఈ విధమైన అనుభవం ఉందా? ఈ విధంగా పిల్లల యొక్క శ్రేష్ఠభాగ్యం చూసి బాప్‌దాదా కూడా ఓహో నా శ్రేష్ఠభాగ్యవాన్ పిల్లలూ! ... ఓహో!! అని సంతోషిస్తున్నారు. పిల్లలు ఓహో బాబా! ఓహో!! .... అంటున్నారు. మరియు బాబా, ఓహో పిల్లలూ! ఓహో!! .... అంటున్నారు.

ఈరోజు అమృతవేళ నుండి, రెండు సంకల్పాలతో కూడిన పిల్లల యొక్క స్మృతి బాప్‌దాదా దగ్గరికి చేరుకుంటుంది. 1. కొంతమంది పిల్లలకు తమ యొక్క అకౌంట్ ఇవ్వాలి అనే స్మృతి ఉంది 2. బాబా సాంగత్యం యొక్క రంగుతో హోలీ జరుపుకోవాలనే స్మృతి ఉంది. అందరు హోలీ జరుపుకోవడానికి వచ్చారు కదా! బ్రాహ్మణుల యొక్క భాషలో జరుపుకోవటం అంటే తయారవ్వటం. హోలీ జరుపుకుంటున్నారు అంటే హోలీగా (పవిత్రంగా) అవుతున్నారు. బాప్‌దాదా చూస్తున్నారు బ్రాహ్మణ పిల్లలు పవిత్రంగా అవ్వటం కూడా ఎంతో ప్రియమైనది మరియు అతీతమైనది. ద్వాపరయుగం యొక్క ఆదిలోని మహాన్ ఆత్మలు మరియు సమయం అనుసరించి వచ్చిన ధర్మపితలు కూడా పవిత్రంగా, హోలీగా అయ్యారు కానీ మీ యొక్క పవిత్రత అందరికంటే శ్రేష్ఠమైనది మరియు అతీతమైనది కూడా! మొత్తం కల్పంలో మహాత్మలైనా, ధర్మాత్మలైనా, ధర్మపితలైనా కానీ మీవంటి పవిత్రంగా అంటే ఆత్మ పవిత్రంగా, శరీరం కూడా పవిత్రంగా, ప్రకృతి కూడా సతోప్రధానంగా, పవిత్రంగా ఇలా ఎవరు అవ్వలేదు మరియు అవ్వలేరు కూడా. మీ యొక్క భవిష్య స్వరూపాన్ని ఎదురుగా తెచ్చుకోండి, తెచ్చుకున్నారా? అందరి ఎదురుగా మీ భవిష్యరూపం వచ్చిందా లేక అవుతామో, లేదో తెలియదు అంటున్నారా! ఏమి అవుతాము అని! ఏవిధంగా అయినా కానీ పవిత్రంగా అయితే ఉంటారు కదా! శరీరం కూడా పవిత్రంగా, ఆత్మ కూడా పవిత్రంగా మరియు ప్రకృతి కూడా పావనంగా, సుఖదాయిగా ..... ఉంటాయి.

నిశ్చయం అనే కలంతో మీ భవిష్యచిత్రాన్ని ఎదురుగా తీసుకు వస్తున్నారా! నిశ్చయం

Created by Universal Document Converter

ఉంది కదా! టీచర్స్‌కి ఉందా? మంచిది, ఒక సెకనులో మీ భవిష్యత్తు యొక్క చిత్రాన్ని ఎదురుగా తీసుకురాగలుగుతున్నారా! కృష్ణుడిగా అయితే అవ్వకపోయినా సాతీగా (వెంట ఉండేవారిగా) అయితే అవుతారు కదా! ఎంత ప్రియంగా అనిపిస్తుంది! చిత్రకారునిగా అవ్వటం వస్తుందా లేక రావటంలేదా? ఎదురుగా చూడండి అంతే. ఇప్పుడు సాధారణంగా ఉన్నాను, రేపు (డ్రామాలో రేపు) రేపు అంటే వచ్చే రేపటిరోజు అని కాదు, డ్రామాలో రేపు ఈ పవిత్రశరీరధారిగా నేను అవ్వవలసిందే. పాండవులు ఏమని భావిస్తున్నారు? పక్కాయే కదా? అవుతామో, అవ్వమో తెలియదు అనే అనుమానం అయితే లేదు కదా! లేదు కదా? పక్కాయే కదా? రాజయోగి కనుక రాజ్యాధికారిగా అవ్వవలసిందే. బాప్‌దాదా చాలాసార్లు స్మృతి ఇప్పిస్తారు - బాబా మీ కోసం కానుక తీసుకువచ్చారు అని. ఏమి కానుక తీసుకువచ్చారు? స్వర్ణిమ ప్రపంచాన్ని, సతోప్రధాన ప్రపంచాన్ని కానుకగా తీసుకువచ్చారు. కనుక నిశ్చయం ఉంది కదా! నిశ్చయానికి గుర్తు - ఆత్మికనషా. ఎంతగా మీ రాజ్యానికి సమీపంగా వస్తుంటారో, ఇంటికి కూడా సమీపంగా వస్తుంటారో అంతగా మాటిమాటికి మీ యొక్క స్వీట్‌హోమ్ మరియు మీ యొక్క స్వీట్ రాజధాని స్పష్టంగా స్మృతి రావలసిందే. ఇదే సమీపంగా వస్తున్న దానికి గుర్తు. మీ యొక్క ఇల్లు మరియు మీ యొక్క రాజధాని స్పష్టంగా స్మృతి వస్తాయి మరియు మూడవనేత్రం ద్వారా స్పష్టంగా కనిపిస్తాయి. ఈరోజు ఇక్కడ ఉన్నాము, రేపు అక్కడ ఉంటాము అని అనుభవం అవుతుంది. ఎన్నిసార్లు పాత్ర పూర్తి చేసుకుని మీ యొక్క ఇంటికి మరియు మీ యొక్క రాజ్యంలోకి వెళ్ళారు ఇది స్మృతి వస్తుంది కదా! మరియు ఇప్పుడు మరలా వెళ్ళాలి.

డబల్‌విదేశీయులకు స్పష్టంగా స్మృతి వస్తుందా లేక ఏమౌతామో తెలియదు, ఎలా అవుతుందో తెలియదు అంటున్నారా! స్మృతి ఉందా? వెనుక ఉన్నవారికి స్మృతి ఉందా? గ్యాలరీలో కూర్చున్న వారికి స్మృతి ఉందా? బాప్‌దాదా చూస్తున్నారు - బయట కూడా కూర్చున్నారు మరియు విశ్వం యొక్క కోనకోనల్లో కూడా కూర్చున్నారు. హోలీ జరుపుకున్నారా? మీరున్నదే హోలీగా (పవిత్రంగా) ఇక హో లీ ఏమి జరుపుకుంటారు! పవిత్రత అనేది సంగమయుగం యొక్క అలంకరణ. ఇక హోలీ ఏం జరుపుకుంటారు. బాప్‌దాదా ఈ రోజు అందరి యొక్క అకౌంట్ (ఖాతా) చూడాలి కదా! బాబా మర్చిపోలేదు. అందరు తమ యొక్క అకౌంట్ పెట్టుకున్నారు. ఎవరైతే తమ యొక్క యదార్ధమైన అకౌంట్ అంటే నియమప్రమాణంగా, పని అయిపోయింది అన్నట్లుగా కాకుండా, యదార్ధంగా ఎలా ఉన్నా కానీ, యదార్ధ రూపంతో ఎవరైతే తమ యొక్క సత్యమైన అకౌంట్ పెట్టుకున్నారో వారు చేతులు ఎత్తండి! చేతులు పెద్దగా ఎత్తండి! వ్రాయలేదు కానీ ఎవరైతే పెట్టుకున్నారో వారు చేతులు ఎత్తండి! వెనుక ఉన్నవారిలో ఎవరైతే పెట్టుకున్నారో వారు చేతులు ఎత్తండి! కొంతమంది పెట్టుకున్నారు. డబల్‌విదేశీయులు ఎవరైతే పెట్టుకున్నారో వారు నిలబడండి. మంచిది, శుభాకాంక్షలు, కూర్చోండి. మంచిది - ఎవరైతే పెట్టుకోలేదో వారిని చేతులు ఎత్తమనటం లేదు. అలా చేతులు ఎత్తమని చెప్పటం బావుండదు కదా! కానీ అకౌంట్ పెట్టుకున్న వారందరిదీ బాప్‌దాదా దగ్గర స్పష్టం అవుతూ ఉంటుంది. కానీ కొంతమంది సత్యంగా మరియు కొంతమంది ఏవరేజ్‌గా కూడా పెట్టుకున్నారు. యదార్ధంగా కొంతమందే వ్రాసారు మరియు పెట్టుకున్నారు అయినప్పటికీ బాప్‌దాదా యొక్క ఆజ్ఞను అంగీకరించారు కనుక బాప్‌దాదా వారికి రెండు రకాలుగా ఎగ్రస్ట్రా మార్కులు ఇచ్చారు. [illegible] శ్రమలేకుండా [illegible] అనేది

Created by Universal Document Converter

కూడా ఒక సబ్జక్టు. కనుక శ్రీమతంపై నడిచే సబ్జక్టులో పాస్ అయ్యారు కనుక ఫస్ట్ నెంబర్ వారికి బాప్‌దాదా తన వైపు నుండి 25 మార్కులు పెంచారు మరియు రెండవ నెంబర్ వారికి 15 మార్కులు పెంచారు. ఈ ఎగ్స్ట్రా లిఫ్ట్ బాప్‌దాదా తన వైపు నుండి ఇచ్చారు. మరలా అంతిమ పేపర్‌లో మీ యొక్క ఈ మార్కులు జమ అవుతాయి. పాస్‌విత్ ఆనర్ అవ్వటంలో సహాయం లభిస్తుంది కానీ ఎవరైతే పెట్టుకోలేదో ఏదోక కారణంగా, సోమరితనమే అంతకంటే ఏమీ లేదు కానీ ఏదోక కారణంగా పెట్టుకోలేదో వారికి బాప్‌దాదా చెప్తున్నారు - ఇప్పటి నుండి మీరు ఒక నెల అకౌంట్ పెట్టుకోండి, ఇప్పుడైనా కానీ ఒక నెల యదార్ధ అకౌంట్ పెట్టుకుని నెంబర్‌వన్‌గా అయితే బాప్‌దాదా వారి యొక్క మార్కులు కట్ చేయరు. అర్ధమైందా! కట్ చేయరు కానీ మీరు తప్పకుండా చేయాలి. శ్రీమతానికి గౌరవం ఇవ్వకపోతే మార్కులు కట్ అయిపోతాయి కదా! అంతిమంలో ఎప్పుడైతే మీ యొక్క ఖాతా డ్రామానుసారం మీ మనస్సు యొక్క టీ.విలో చూస్తారో, వేరే టీ.వి ఉండదు, మీ మనస్సు అనే టీ.విలోనే బాప్‌దాదా చూపిస్తారు. దానిలో ఈ శ్రీమతం అనే సబ్జక్టులో మార్కులు కట్ చేయరు. అయినా కానీ బాప్‌దాదాకి ప్రేమ ఉంటుంది. చాలా జన్మల యొక్క సోమరితనం యొక్క సంస్కారం పక్కాగా ఉంది కదా కనుక అలా అయిపోతుంది అని అనుకుంటారు. కానీ ఇప్పుడు సోమరిగా కాకూడదు.లేకపోతే ఏమౌతుందో తర్వాత చెప్తాను, ఇప్పుడు చెప్పటంలేదు. ఎందుకంటే బాప్‌దాదా ఇప్పుడు అందరి వర్తమానం యొక్క ఫలితం చూసారు. డబల్‌విదేశీయులలో అయినా, భారతవాసీయులలో అయినా అందరిలో ఇప్పటి ఫలితంలో వర్తమాన సమయంలో సోమరితనం అనేది చాలా రకాలుగా పిల్లలలో ఉంది. అనేక రకాలుగా ఉంది. మనస్సులో మనస్సులోనే ఇవన్నీ ఇలా జరుగుతాయిలే అని ఆలోచిస్తున్నారు. ఈరోజుల్లో అన్ని విషయాల గురించి ఇదే స్లోగన్ విశేషంగా నడుస్తుంది. ఇదే సోమరితనం. వెనువెంట పురుషార్ధంలో లేక స్వయం పరివర్తనలో సోమరితనంతో పాటు కొంచెం శాతంలో నిర్లక్ష్యం కూడా ఉంది. అయిపోతుంది, చేసేస్తాము .... ఇలా క్రొత్త రకాలైన సోమరితనం యొక్క విషయాలు బాప్‌దాదా చూసారు. అందువలనే మీ యొక్క సత్యమైన మనస్సుతో చార్ట్ పెట్టుకోండి, సోమరితనంతో కాదు.

ఈరోజు ఈ సీజన్ యొక్క లాస్ట్ టర్న్ కదా! కనుక బాప్‌దాదా ఫలితం వినిపిస్తున్నారు. వినిపించాలి కదా! లేక కేవలం ప్రేమయే చూపించాలా? ఇది కూడా ప్రేమయే. బాప్‌దాదాకి పిల్లలందరిపై ఎంత ప్రేమ ఉందంటే ప్రతి ఒక్కరు బ్రహ్మాబాబా వెంట ఇంటికి వెళ్ళిపోవాలి అని అనుకుంటున్నారు. వెనుక వెళ్ళటం కాదు, సాతీ అయ్యి వెళ్ళాలి. కనుక సమానంగా అవ్వాలి కదా! సమానంగా కాకుండా సాతీగా అయ్యి వెళ్ళలేరు. మరియు మీ రాజ్యం యొక్క మెదటి జన్మలోకి రావాలంటే మొదటే ఉండాలి కదా! ఒకవేళ రెండు, మూడు జన్మలో వచ్చి మంచి రాజుగా అయినా కానీ రెండు, మూడు అనే అంటారు కదా! వెంట వెళ్ళాలి మరియు వెనువెంట బ్రహ్మాబాబాతో పాటు మొదటి జన్మ యొక్క అధికారిగా అవ్వాలి - వీరే నెంబర్‌వన్ పాస్‌విత్ ఆనర్ అయినట్లు. కనుక పాస్‌విత్ ఆనర్‌గా అవ్వాలా లేక పాస్‌మార్క్స్ వచ్చినా పర్వాలేదా? ఎప్పుడు కూడా మేము ఏది చేస్తున్నామో లేదా ఏదైతే జరుగుతుందో దానిని బాప్‌దాదా చూడటంలేదు అని భావించకండి. దీనిలో ఎప్పుడు సోమరిగా కాకూడదు. ఒకవేళ ఎవరైనా పిల్లలు బాప్‌దాదాని తమ మనస్సు యొక్క చార్ట్ అడిగితే బాబా చెప్పగలరు కానీ ఇప్పుడు చెప్పటం లేదు.

Created by Universal Document Converter

బాప్‌దాదా ప్రతి ఒక మహారధి, గుఱ్ఱపుసవారీలు ..... అందరి యొక్క చార్ట్ చూస్తున్నారు. ఒకొక్కసారి అయితే బాప్‌దాదాకి చాలా దయ వస్తుంది వీరు ఎవరు మరియు ఏమి చేస్తున్నారు? అని కానీ బ్రహ్మాబాబా చెప్తూ ఉండేవారు కదా? ఏమి చెప్పేవారో స్మృతి ఉందా? శివబాబాకి తెలుసు, బ్రహ్మాబాబాకి తెలుసు ఎందుకంటే బాప్‌దాదాకి దయ వస్తుంది కానీ అటువంటి పిల్లలు బాప్‌దాదా యొక్క దయ యొక్క సంకల్పాన్ని కూడా గ్రహించడం లేదు. వారికి టచ్ అవ్వటం లేదు అందువలనే బాప్‌దాదా చెప్పారు - రకరకాలైన రాయల్ సోమరితనాన్ని బాబా చూశారు అని. ఈరోజు బాప్‌దాదా  చెప్పేస్తారో లేక దయ చూపిస్తారో అని అనుకోకండి. కొంత మంది పిల్లలు, సత్యయుగంలో ఎవరు ఏమి అవుతామో ఎవరికి తెలియనే తెలియదు కనుక ఇప్పుడు మజాగా ఉండాలి అని భావిస్తున్నారు.  ఈరోజు ఏది చేయాలనుకుంటున్నారో అది చేసేయండి అని అంటున్నారు, ఎవరు ఆపేవారు లేరు, ఎవరు చూసేవారు లేరు అనుకుంటున్నారు కానీ ఇది పొరపాటు బాప్‌దాదా పేర్లు చెప్పటం లేదు పేర్లు చెప్తే రేపు సరి అయిపోవాలి. ఈరోజు హోలీ జరుపుకుంటున్నారు కదా! కనుక  ఏమి చేయాలో అర్ధమైందా? పాండవులకి అర్ధమైందా, లేదా? ఎలా అంటే అలా నడిచిపోతుంది అనుకుంటున్నారా! నడిచిపోతుందా? నడవదు ఎందుకంటే బాప్‌దాదా దగ్గర ప్రతి ఒక్కరిది, ప్రతి రోజు యొక్క రిపోర్ట్ వస్తుంది. బాప్‌దాదాలు పరస్పరం ఆత్మికసంభాషణ కూడా చేసుకుంటారు. అయితే బాప్‌దాదా మరలా పిల్లలందరికీ సైగ చేస్తున్నారు - సమయం అనేది అన్ని రకాలుగా అతిలోకి వెళ్తుంది. మాయ కూడా తన యొక్క అతి పాత్రను అభినయిస్తుంది, ప్రకృతి కూడా తన యొక్క అతి పాత్రను అభినయిస్తుంది. అటువంటి సమయంలో బ్రాహ్మణపిల్లలకు మీపై మీకు కూడా అతిగా ధ్యాస అంటే మనసా, వాచా,  కర్మణాలో  అతిగా ఉండాలి. సాధారణ పురుషార్ధం కాదు. బాప్‌దాదా సైగ కూడా చేసారు - 66 సంవత్సరాలలో ఇప్పటివరకు 6 లక్షల మందిని తయారుచేసారు. ఇప్పుడు 9 లక్షల మంది కూడా అవ్వలేదు. మరి విశ్వకళ్యాణి ఆత్మలైన మీరు విశ్వం యొక్క సర్వాత్మలకు కళ్యాణం ఎప్పుడు చేస్తారు? ఇంకో 66 సంవత్సరాలు కావాలా ఏమిటి? డబల్‌విదేశీయులకు కావాలా? వద్దా? కనుక ఏమి చేస్తారు? ఇప్పుడు సేవ యొక్క సంలగ్నత ఉంది అదయితే బాప్‌దాదా చూసారు. సేవ కోసం  ఎవరెడీగా ఉన్నారు. అవకాశం లభిస్తే సేవ కోసం ప్రేమతో ఏవరెడీగా అవుతున్నారు. కానీ ఇప్పుడు సేవలో ఎడిషన్‌గా - వాణీతో పాటు మనస్సు అంటే మీ యొక్క ఆత్మను విశేషంగా ఏదోక ప్రాప్తి స్వరూపంలో స్థితులు చేసుకుని అప్పుడు వాణీతో సేవ చేయండి. ఉపన్యాసం చెప్తున్నారు అనుకోండి అంటే వాచా ద్వారా చాలా మంచిగా ఉపన్యాసం చెప్తున్నారు కానీ ఆ సమయంలో మీరు ఆత్మికస్థితిలో స్థితులయ్యి, విశేషంగా శక్తి లేదా శాంతి లేదా పరమాత్మ యొక్క ప్రేమ ..... ఇలా ఏదోక విశేష అనుభూతి చేయించి, మనస్సు ద్వారా మీ ఆత్మికస్థితి యొక్క ప్రభావాన్ని వాయుమండలంలో వ్యాపింపచేయండి మరియు దానితో పాటుగా వాచా ద్వారా సందేశం ఇవ్వండి మరియు మనస్సు యొక్క ఆత్మికస్థితి ద్వారా అనుభూతి చేయించండి. ఉపన్యాసం చెప్పే సమయంలో మీ మాట ద్వారా, మీ మస్తకం ద్వారా, నయనాల ద్వారా, ముఖం ద్వారా ఆ అనుభూతి యొక్క ముఖం కనిపించాలి - అంటే ఈరోజు ఉపన్యాసం అయితే విన్నాము కానీ పరమాత్మ ప్రేమ యొక్క చాలా మంచి అనుభవం కూడా అవుతుంది అని అనిపించాలి. ఉపన్యాసం చెప్పినప్పుడు - చాలా బాగా మాట్లాడారు, చాలా బావుంది, చాలా మంచి విషయాలు చెప్పారు అని అంటారు కదా! అదేవిధంగా

Created by Universal Document Converter

తమ ఆత్మస్వరూపం యొక్క అనుభూతి గురించి కూడా వారు చెప్పాలి. మానవాత్మలకు తరంగాలు అందాలి, వాయుమండలం తయారవ్వాలి. విజ్ఞాన సాధనాల ద్వారా చల్లదనాన్ని (ఏ.సి) అనుభవం చేయిస్తున్నారు కదా, భలే చల్లగా ఉంది అని అందరికీ అనుభవం అవుతుంది కదా! వెచ్చధనాన్ని కూడా అనుభవం చేయిస్తున్నారు. చలిలో వెచ్చదనాన్ని, వేడిమిలో చల్లధనాన్ని అనుభవం చేయిస్తున్నారు కదా! అయితే మీది శాంతిశక్తి. దీని ద్వారా ప్రేమ స్వరూపాన్ని, సుఖ స్వరూపాన్ని, శాంతి స్వరూపం యొక్క వాయుమండలాన్ని అనుభవం చేయించలేరా? దీని గురించి పరిశోధన చేయండి. చాలా చాలా బాగా చేశారు అని కేవలం అనటం కాదు వారు కూడా మంచిగా అయిపోవాలి అప్పుడే సమాప్తి సమయాన్ని సమాప్తి చేసేసి మీ రాజ్యాన్ని తీసుకురాగలరు. మీకు మీ రాజ్యం జ్ఞాపకం రావటం లేదా? సంగమయుగం శ్రేష్టమైనది, వజ్రతుల్యమైనది అది సరే, కానీ దయాహృదయులు, విశ్వకళ్యాణకారులైన ఓ పిల్లలూ! దు:ఖం, అశాంతిలో ఉన్న మీ సోదరీసోదరులపై మీకు దయ రావటం లేదా? దు:ఖమయ ప్రపంచాన్ని సుఖమయ ప్రపంచంగా చేయాలనే ఉత్సాహం రావటం లేదా? ఉల్లాసం రావటం లేదా? దు:ఖం చూడాలను కుంటున్నారా, మీ సోదరీసోదరులు అయినప్పుడు వారి దు:ఖాన్ని మీకు చూడాలనిపిస్తుందా? మీ యొక్క స్వరూపాన్ని, కృప స్వరూపాన్ని ప్రత్యక్షం చేయండి. ఈ ప్రోగ్రామ్ చేశాం, ఆ ప్రోగ్రామ్ చేశాం ..... ఇలా కేవలం సేవలోనే నిమగ్నం అవ్వకండి. సంవత్సరం పూర్తి అయిపోయింది. ఇప్పుడు దయా సాగరులుగా అవ్వండి. దృష్టి ద్వారా లేదా అనుభూతి ద్వారా లేదా ఆత్మిక స్థితి యొక్క ప్రభావం ద్వారా సేవ చేసే దయాహృదయులుగా అవ్వండి. 66 సంవత్సరాలు సమాప్తి అయిపోయినవి. తక్కువ కాదు, 66 సంవత్సరాలు. బ్రహ్మాబాబా అవ్యక్తం అయ్యి కూడా 33 సంవత్సరాలు అవుతుంది. ఎప్పుడు, ఎప్పుడు అని బ్రహ్మాబాబా అంటున్నారు, ద్వారం తెరవడానికి పిల్లలు ఎప్పుడు వస్తారు అని అడుగుతున్నారు. ఇంటి యొక్క ద్వారం బాబాతో పాటు తెరుస్తారా? లేక వెనుక వస్తారా? బాబా ఎదురుచూస్తున్నారు. అందువలన సేవలో మార్పు తీసుకురండి. ఈ విధి ప్రకారంగా మీరు సేవ చేసినట్లైతే కొంచెం సమయంలో మీ దగ్గర క్వాలిటీ ఆత్మలు తయారవుతారు అని బాప్‌దాదా గ్యారంటీ ఇస్తున్నారు. వారసుల క్వాలిటీ యొక్క వర్షం కురుస్తుంది. ఇంత శ్రమ చేయవలసిన అవసరం కూడా ఉండదు. ఇప్పుడు ఈ కార్యం జరగనున్నది, దీనిలో మీరు సహయోగి అవ్వండి అని మీరు చెప్పవలసిన అవసరం కూడా ఉండదు. మేం సహయోగం ఇస్తాం అని వాళ్ళే అంటారు. కానీ మీరు సాధారణ పురుషార్ధాన్ని, సాధారణ విధి ద్వారా చేసే సేవని పరివర్తన చేయండి. చిమ్ - చిమ్ అనే మెరుపు కావాలి. ఇది అయితే జరగవలసిందే. మీరు కేవలం అనుభూతిని చేయించే విధిని ఆలోచించండి. కేవలం ఉపన్యాసం లేదా కోర్సు చెప్పటం కాదు, అవి చాలా చేశారు. వర్గీకరణ యొక్క సేవ కూడా చాలా చేశారు. ఎవరు వచ్చినా వారికి ముద్ర పడిపోవాలి. 9 లక్షలలోని వారు అని ముద్ర పడిపోవాలి. అర్ధమైందా! ఏమి చేయాలి? సేవ గురించి ప్లాన్ చెప్పమని అడుగుతున్నారు. చెప్పాను కదా! ఇప్పుడు చిమ్ - చిమ్ అనే మెరుపు చూపించండి. మీరు చేసే సేవ యొక్క వేగం తక్కువ. లక్ష్మీదేవి గురించి చెప్తారు కదా - రెండు చేతులలో ధనం మిలమిల మెరుస్తున్నట్లు చూపిస్తారు కదా! అలా అనుభవం చేయించాలి. కానీ ఎవరు అనుభూతి చేయించగలరు అంటే ఎవరైతే వ్యర్ధ చింతన, వ్యర్ధ దర్శనం, సమయాన్ని వ్యర్ధంగా పోగొట్టడం నుండి ముక్తులుగా ఉంటారో వారు చేయించగలరు. ఈరోజుల్లో కొంచెం

Created by Universal Document Converter

– కొంచెం వ్యర్థాన్ని బాప్‌దాదా చూశారు. అది కూడా చెప్పమంటారా ఏమిటి? మంచిది, ఈరోజు అన్నీ చెప్తాను.

హోలీ కదా! హోలీకి చెడు విషయాలు మాట్లాడరు. టీచర్స్ ఈరోజు హోలీ కదా. మంచిది – బాప్‌దాదా మరో విషయం కూడా చూశారు. చెప్పడానికి ఇష్టం లేదు. అప్పుడప్పుడు కొందరు పిల్లలు, మంచి మంచి వారు కూడా ఇతరుల విషయాలలో ఎక్కువగా ఉంటున్నారు. ఇతరుల విషయాలు చూడటం, ఇతరుల విషయాలను వర్ణన చేయటం ...... మరియు చూడటం కూడా వ్యర్థ విషయాలనే చూస్తున్నారు. ఒకరికొకరి విశేషతలను వర్ణన చేయటం అనేది తక్కువగా ఉంది. ప్రతి ఒక్కరి యొక్క విశేషతను చూడటం, వర్ణన చేయటం, వారి విశేషత ద్వారా వారికి ఉత్సాహ ఉల్లాసాలను ఇవ్వటం అనేది తక్కువగా ఉంది. కానీ వ్యర్థ విషయాలలో మాత్రం ఎక్కువగా ఉంటున్నారు అంటే అటువంటి విషయాలను వదిలేయండి అని బాప్‌దాదా చెప్తారు. స్వయంలో ఉన్నవాటినే వదలడానికి ప్రయత్నం చేస్తున్నారు కానీ ఇతరులలోనివి మాత్రం చూసే అలవాటు ఉంది. దానిలో సమయం చాలా వ్యర్థం అయిపోతుంది. బాప్‌దాదా విశేషంగా ఒక శ్రీమతాన్ని ఇస్తున్నారు – అవ్వడానికి సాధారణ విషయమే కానీ చాలా సమయం వ్యర్థం అయిపోతుంది, అందువలన మాటను నిర్మాణంగా చేసుకోండి. మాటలో నిర్మాణత తక్కువ కాకూడదు. సాధారణ మాటలు మాట్లాడుతున్నారు, ఇలా మాట్లాడవలసి ఉంటుంది అని అనుకుంటు న్నారు. కానీ నిర్మాణతకి బదులు అథార్టీతో అంటే నిర్మాణంగా మాట్లాడటం లేదు అంటే కార్యం యొక్క లేదా సీట్ (పదవి) యొక్క అభిమానం 5 శాతం కనిపిస్తుంది. నిర్మాణత అనేది బ్రాహ్మణ జీవితం యొక్క విశేష శృంగారం. మనస్సులో, వాచాలో, సంబంధ సంపర్కాలలో అన్నింటిలో నిర్మాణత ఉండాలి. మూడు విషయాలలో నేను నిర్మాణంగా ఉన్నాను కానీ ఒక దానిలో తక్కువగా ఉంటే ఏమయ్యింది అని అనుకోకండి. కానీ ఆ ఒక్క లోపమే పాస్‌విత్ ఆనర్‌గా కానివ్వదు. నిర్మాణతయే మహానత. నిర్మాణత అంటే వంగటం కాదు వంగింప చేసుకోవటం. కొంతమంది పిల్లలు నవ్వుతూ అంటున్నారు – నేనే వంగాలా? వారు కూడా వంగాలి అంటున్నారు. కానీ ఇది వంగటం కాదు వాస్తవానికి పరమాత్మని కూడా మీపై వంగించుకోవటం అంటే ఇక ఆత్మల విషయమయితే వదిలేయండి. నిర్మాణత నిరహంకారిగా స్వతహాగానే తయారు చేస్తుంది. నిరహంకారిగా అయ్యే పురుషార్థం చేయవలసిన అవసరం ఉండదు. నిర్మాణత అనేది మీ కొరకు ప్రతి ఒక్కరి మనస్సులో మంచి స్థానాన్ని తయారుచేస్తుంది. నిర్మాణత ప్రతి ఒక్కరి మనస్సు నుండి మీకు ఆశీర్వాదాలను ఇప్పిస్తుంది. ఈ ఆశీర్వాదాలు అనేవి పురుషార్థానికి లిఫ్ట్‌లా కూడా కాదు రాకెట్‌లా అవుతాయి. నిర్మాణత అనేది అటువంటిది. ఎవరు ఎలా ఉన్నా కానీ, బిజీగా ఉండేవారు అయినా కానీ, కఠినమైన మనస్సు కల్గినవారు అయినా కానీ, క్రోధీ అయినా కానీ సర్వుల నుండి సహయోగాన్ని ఇప్పించడానికి నిర్మాణత నిమిత్తం అవుతుంది. నిర్మాణత అనేది ప్రతి ఒక్కరి సంస్కారంతో మిమ్మల్ని కలుపుతుంది. సత్యమైన బంగారంగా ఉంటారు కనుక స్వయాన్ని మలుచుకునే విశేషత ఉంటుంది. అయితే బాప్‌దాదా చూశారు – మాట మరియు నడవడికలో అయినా కానీ, సంబంధ సంపర్కాలలో అయినా కానీ, సేవలో కూడా ఒకరి పట్ల మరొకరు నిర్మాణ స్వభావంతో ఉంటే అదే విజయాన్ని ప్రాప్తింపచేస్తుంది. అందువలన ఈ సంవత్సరంలో విశేషంగా బాప్‌దాదా ఈ సంవత్సరాన్ని – నిర్మాణం మరియు నిర్మల సంవత్సరం అని అంటున్నారు. ఈ సంవత్సరాన్ని జరుపుకుంటూ

Created by Universal Document Converter

కదా! జరుపుకోవటం అంటే తయారవ్వటం. ఈ సంవత్సరం నిర్మాణ మరియు నిర్మల సంవత్సరం అని కేవలం చెప్పటం కాదు. తయారవ్వాలి కదా! వెనుక కూర్చున్నవారు చెప్పండి - తయారవ్వాలి కదా! ఇంకా ముత్యాలను (మాటలు) మాకు చెప్పండి అని అందరూ అనేవిధంగా మీరు మాట్లాడాలి. వద్దు, వద్దు చెప్పకండి అని అనకూడదు. అటువంటి ప్రజాలు, ముత్యాల వంటి మాటలు మీ నోటి నుండి రావాలి. అభిమానంతో మాట్లాడి ఇతరులకి దు:ఖాన్ని ఎందుకు ఇస్తున్నారు? అలా మాట్లాడితే దు:ఖం యొక్క ఖాతాలో జమ అవుతుంది కదా! అనేశాం ఏమయ్యిందిలే, అలా అనాల్సిందే అని మీరు అనుకుంటారు కానీ దు:ఖం ఇచ్చే ఖాతాలో జమ అయిపోతుంది. అర్థమైందా! అందువలన ఎకౌంట్ పెట్టుకోండి. అకౌంట్ ఇచ్చేశాం అని అనుకోకండి. అకౌంట్ పెట్టుకోవటంలో లాభం ఉంది. బాప్‌దాదా చూశారు కొందరు మంచి పురుషార్థం చేశారు. ధ్యాస పెట్టారు. అయితే ఇప్పుడు ఏమి జ్ఞాపకం ఉంచు కుంటారు? నిర్మాణంగా ఉండాలి అని జ్ఞాపకం ఉంచుకోండి. అప్పుడు నిర్మాణం యొక్క కర్తవ్యం వెంటనే అయిపోతుంది. నిర్మాణంగా అవ్వండి మరియు నిర్మాణం చేయండి. అప్పుడు మీరే అంటారు - బాబా ఇప్పుడు మెరుపు కనిపించింది అని. జరగవలసిందే. మొత్తం విశ్వంలోని ఆత్మలందరూ ఓహో ప్రభూ! అంటూ మీ ముందు వంగవలసిందే. ఈ సంవత్సరం ఏమి సేవ చేయాలో చెప్పాను కదా! ఇప్పుడు ఏ సెంటర్, ఏ జోన్ మరియు జోన్‌లో కూడా ఏ సెంటర్ ఈ విధి ద్వారా వారుసులను తీసుకువస్తారో చూస్తాను. ఇప్పుడు వారసుల యొక్క చిమ్ - చిమ్ మెరుపు చూపించండి. అనుభూతి చేయించడం ద్వారా ఈ సేవ జరుగుతుంది. అన్నింటికంటే అనుభవం అనేది ఉన్నతమైన అధికారం. అనుభవీలను ఎవరు మార్చలేరు. మంచిది.

డబల్‌విదేశీయులకు ఏదైనా వ్యర్థవిషయానికి, వ్యతిరేక విషయానికి, జరిగిపోయిన విషయానికి మనస్సు ద్వారా బిందువు పెట్టడం వస్తుందా? డబల్‌విదేశీయులు ఎటువంటి జరిగిపోయిన విషయం అయినా, మంచి విషయం అయితే అసలు మర్చిపోవటం అనేది ఉండదు, వ్యర్థవిషయాలనే మర్చిపోవలసి ఉంటుంది, కనుక ఏ విషయాన్ని మర్చిపోవాలో దానికి సెకనులో బిందువు పెడుతున్నారా? పెడుతున్నారా? విదేశీయులు ఎవరైతే పెడుతున్నాము అంటున్నారో వారు చేతులు ఎత్తండి! పెద్దగా, నిదానంగా చేతులు ఎత్తండి! శుభాకాంక్షలు. మంచిది ఎవరైతే ఒక సెకనులో కాదు, ఒక గంట పడుతుంది అంటారో వారు చేతులు ఎత్తండి? సెకను అయితే చాలా తక్కువ కదా! ఒక గంట తర్వాత బిందువు పెట్టగలుగుతున్నాము అన్నవారు చేతులు ఎత్తండి! విదేశీయులు చాలా మంచిగా ఉన్నారు. భారతవాసీయులు ఒక గంటలో కాదు కానీ సగం రోజులో బిందువు పెట్టగలము అనేవారు చేతులు ఎత్తండి! బాప్‌దాదాకి అయితే తెలుసు. బాప్‌దాదా చూస్తున్నారు - చేతులు ఎత్తడంలేదు కానీ సమయం పడుతుంది. కానీ అర్థం చేసుకోండి, సగం రోజు పడుతుంది లేదా ఒక గంట పడుతుంది అంటే అప్పుడే మీకు ఎడ్వాన్స్‌పార్టీ యొక్క ఆహ్వానం వస్తే ఏం చేస్తారు? ఏమి ఫలితం ఉంటుంది? అంతిమతి సో గతి ఏమౌతుంది? తెలివైనవారు కదా? అందువలన మీ యొక్క మనస్సుని బిజీగా ఉంచుకుంటారు కదా! మనసాసేవ యొక్క దినచర్య తయారు చేసుకుంటే బిందువు పెట్టే అవసరమే ఉండదు. బిందురూపంలోనే ఉంటారు. మనస్సు సదా బిజీగా ఉంచుకోండి, ఖాళీగా ఉంచకండి. మరలా శ్రమ చేయవలసి వస్తుంది. ఉన్నతోన్నతమైన భగవంతుని యొక్క పిల్లలు కనుక మీ యొక్క ఒక్కొక్క సెకను యొక్క

Created by Universal Document Converter

దినచర్య నిర్ణయం అయ్యి ఉండాలి. బిందువు ఎందుకు పెట్టలేకపోతున్నారు, దీనికి కారణం ఏమిటి? కొంతమంది పిల్లలు చాలా శ్రమ చేసున్నారు, బాప్‌దాదా చూస్తుంటే పిల్లలు చాలా శ్రమ చేస్తున్నారు, ఇది జగరకూడదు, ఇది జగకూడదు .... అవ్వకూడదు అంటున్నారు కానీ అవుతుంది. బాప్‌దాదాకి పిల్లల యొక్క శ్రమ ఇష్టమనిపించడంలేదు. కారణం ఇదే - రావణుడిని చంపుతున్నారు కూడా కానీ కేవలం చంపడం ద్వారా వదలడు. అంటిస్తున్నారు మరియు అంటిస్తారు తర్వాత మరలా ఎముకలు ఏవైతే ఉన్నాయో వాటిని నదిలో కలిపేస్తారు అప్పుడే సమాప్తి అవుతుంది. ఎవరైనా మనుష్యులు చనిపోయినా కానీ ఎముకలు కూడా నదిలో కలిపేస్తారు అప్పుడు సమాప్తి అంటారు. మీరేమి చేస్తున్నారు? జ్ఞానం యొక్క విషయాల ద్వారా, ధారణ యొక్క పాయింట్స్ ద్వారా ఆ విషయం అనే రావణుడిని చంపుతున్నారు కానీ యోగాగ్నిలో స్వాహా చేయటం లేదు. మరియు  మరలా ఆ విషయం యొక్క కొన్ని ఎముకలు మిగిలి ఉంటాయి కదా వాటిని జ్ఞాన సాగరుడైన బాబాకి అర్పణ చేయండి. మూడు పనులు చేయండి - ఒక పని చేయకండి. మీరయితే పురుషార్ధం అయితే చేసాము కదా, మురళి కూడా చదువుకున్నాము, 10 సార్లు కూడా మురళి చదువుకున్నాము మరలా వచ్చేసింది అంటున్నారు. ఎందుకంటే మీరు యోగాగ్నిలో కాల్చలేదు, స్వాహా చేయలేదు. అగ్నిలో వేసిన తర్వాత గుర్తులన్నీ సమాప్తి అయిపోతాయి మరలా వాటిని బాబా యొక్క సాగరంలో వేసేయండి అప్పుడు సమాప్తి అయిపోతాయి. అందువలనే ఈ సంవత్సరంలో బాప్‌దాదా ప్రతి ఒక్క పిల్లవాడిని వ్యర్ధం నుండి ముక్తిగా చూడాలనుకుంటున్నారు. ముక్తి సంవత్సరం జరుపుకోండి. ఏ లోపం ఉన్నా దానికి ముక్తి నివ్వండి. ఎప్పటివరకు దానికి ముక్తినివ్వరో అప్పటివరకు బాబా వెంట ముక్తిధామానికి వెళ్ళలేరు. ముక్తినిచ్చేస్తారా? ముక్తి సంవత్సరం జరుపుకుంటారా? జరుపుకుంటాము అనేవారు చేతులు ఊపండి. జరుపుకుంటారా? ఒకరికొకరు చూసారు కదా! జరుపుకుంటారు కదా! మంచిది, ఒకవేళ ముక్తి సంవత్సరం జరుపుకుంటే కనుక వజ్రాలతో పొదిగిన పళ్ళాలతో బాప్‌దాదా చాలా, చాలా శుభాకాంక్షలు, గ్రీటింగ్స్ ఇస్తారు. మంచిది, మీకు మీరు కూడా ముక్తి చేసుకోండి. మీ యొక్క సోదరి, సోదరులను కూడా దు:ఖం నుండి దూరం చేయండి. మన తండ్రి వచ్చేశారు అని దీనుల మనస్సు నుండి సంతోషంతో ఈ మాట రావాలి.

ఇక మిగిలినది, దాదీలు అడుగుతున్నారు - బాప్‌దాదా యొక్క ప్రోగ్రామ్ ఎలా ఉంటుంది? అని. బాప్‌దాదా చెప్తున్నారు - ఇప్పటి వరకు ఎలా అయితే ప్రోగ్రామ్ నడుస్తుందో ఆ విధితోనే నడుస్తుంది. ఎప్పుడైనా అవసరం అయితే దాదీల ఆశను పూర్తి చేస్తాను కానీ అవసరం అయితేనే వస్తాను. బాబా రావటం అయితే సహజమే కదా, బాప్‌దాదా ఎందుకు రారు అని దాదీ భావిస్తున్నారు! కానీ రథాన్ని కూడా చూడండి. 33 సంవత్సరాలు పాత్ర అభినయించడం కూడా శక్తులను ఇంత గొప్పగా ధారణ చేయటం అంటే చిన్నవిషయం కాదు. దాదీ ఏం చేస్తున్నారు అంటే ఏదైనా విషయం వస్తే ఇప్పుడిప్పుడే వెళ్ళి సందేశం తీసుకురమ్మంటున్నారు. ఇప్పుడు పగలు కదా రాత్రి వెళ్తాను అని దాదీ (గుల్జార్‌దాదీ) అంటే కాదు ఇప్పుడే వెళ్ళాలి అంటున్నారు. చనిపోవలసి ఉంటుంది కదా! శరీరంతో అయితే చనిపోవలసి ఉంటుంది కదా! సందేశం అయినా, బాప్‌దాదా ప్రవేశానికి ఆహ్వానించటం అయినా, బాప్‌దాదాని ఆహ్వానించటం అనేది పెద్ద విషయం కానీ సందేశం కొరకు కూడా అశరీరిగా అవ్వాలి కదా, చనిపోవాలి, అలా చనిపోవటం మధురమైనది

Created by Universal Document Converter

అయినా కానీ చనిపోవాలి కదా! అందువలన. అయినా కానీ బాప్‌దాదాకి దాదీలంటే చాలా - చాలా - చాలా గౌరవం మరియు ప్రేమ. ప్రేమ యొక్క త్రాడుతో బందీగా అవ్వటం బాగావచ్చు. మంచిది.

నలువైపుల ఉన్న పవిత్రమైన ఆత్మలందరికీ, సదా నిర్మాణంగా అయ్యి నిర్మాణం చేసేటటువంటి బాప్‌దాదా యొక్క సమీప ఆత్మలకు, సదా తమ పురుషార్థం యొక్క విధిని తీవ్రంగా చేసుకుని సంపన్నంగా అయ్యే స్నేహి ఆత్మలకు, సదా తమ యొక్క పొదుపు ఖాతాను పెంచుకునే తీవ్రపురుషార్థులకు, తీవ్రబుద్ధి కల్గిన విశాల బుద్ధికి శుభాకాంక్షలు మరియు హోలీ యొక్క అంటే జగిరిపోయిందేదో జరిగిపోయింది అని సెకనులో బిందువు పెట్టే పిల్లలకు చాలా, చాలా ప్రియస్మృతులు, కోనకోనల్లో ఉన్న పిల్లలందరికీ బాప్‌దాదా విశేష ప్రియస్మృతులు ఇస్తున్నారు. మీ లెక్కాచారం, ప్రియస్మృతులతో కూడిన ఉత్తరాలు, కార్డులు మరియు మనస్సు యొక్క సంకల్పం అన్నీ చేరుకున్నాయి. మనస్సు యొక్క ఆత్మిక సంభాషణ కూడా చేరుకుంది. వాటన్నింటికీ బదులుగా బాప్‌దాదా పదమాగుణాలు (కోటానుకోట్ల రెట్లు) ప్రియస్మృతులు ఇస్తున్నారు. ప్రియస్మృతులతో పాటు పిల్లలందరికీ నమస్తే.

## ఆత్మిక ప్రేమమూర్తిగా అయ్యి శిక్షణ మరియు సహయోగం వెనువెంట ఇవ్వండి .... 8-10-02

మధువన నివాసీయులైన విశేష సోదరీ, సోదరులతో అవ్యక్త బాప్‌దాదా యొక్క సంభాషణ

ఈరోజు ప్రేమసాగరుడైన బాప్‌దాదా తన యొక్క మాస్టర్ జ్ఞాన సాగరులైన పిల్లలను కలుసుకుంటున్నారు. పరమాత్మ ప్రేమ అనేది పిల్లల యొక్క పాలనకి ఆధారం. ఏవిధంగా అయితే బ్రాహ్మణజీవితానికి పరమాత్మ ప్రేమ అనేది ఆధారమో అదేవిధంగా బ్రాహ్మణ సంఘటనకి ఆధారం - ఆత్మిక ప్రేమ. అటువంటి ఆత్మిక ప్రేమను పిల్లలైన మీరే అనుభవం చేసుకోగలరు. ఈరోజుల్లో విశ్వంలో ఆత్మలు, ఇటువంటి సత్యమైన, నిస్వార్థమైన, ఆత్మిక ప్రేమ కొరకు దాహంతో ఉన్నారు. ఈ విధమైన సత్యమైన ప్రేమ బ్రాహ్మణాత్మలైన మీకు తప్ప మరెవ్వరికీ లభించదు. దాహంతో ఉన్న ఆత్మల యొక్క దాహం తీర్చేటువంటి మీరు, ప్రతి సమయం పరమాత్మ ప్రేమ లేదా ఆత్మిక ప్రేమలో లీనమై ఉన్నట్లు అనుభవం చేసుకుంటున్నారా? ప్రేమను ఇచ్చేటటువంటి దాతగా లేదా దేవతగా సదా ఉంటున్నారా? నడుస్తూ, తిరుగుతూ ఆత్మిక ప్రేమ యొక్క వృత్తి, దృష్టి, మాట, సంబంధ, సంపర్కాలు అంటే కర్మలో అనుభవం చేసుకుంటున్నారా? ఎటువంటి ఆత్మ అయినా కానీ బ్రాహ్మణుల యొక్క స్వతహా వృత్తి, స్వతహా సంస్కారం తయారయ్యిందా? సంస్కారాన్ని తయారు చేసుకోవలసి వస్తుందా లేక తయారయిపోయిందా? తల్లిని మరియు తండ్రిని అనుసరించండి. మీ బ్రాహ్మణ జన్మ యొక్క అది సమయాన్ని జ్ఞాపకం చేస్కోండి. రకరకాల సంస్కారాలు కలిగినవారు బాబా వారిగా అయ్యారు. ప్రేమసాగరుడైన బాబా ప్రేమసాగర స్వరూపం యొక్క ఒకే ఒక అనాది సంస్కారంతో తనవారిగా చేసుకున్నారు. ఒకవేళ మీ యొక్క రకరకాల

Created by Universal Document Converter

సంస్కారాలను బాబా చూసి ఉంటే కనుక తన వారిగా చేసుకునేవారా? కనుక నా యొక్క స్వతహా సంస్కారం ఏమిటి? అని మిమ్మల్ని మీరు అడగండి! ఏవిధమైన బలహీన స్వభావం ఉన్నా వాస్తవానికి బ్రాహ్మణజన్మ యొక్క స్వతహా సంస్కారం - మాస్టర్ ప్రేమసాగరులు. ప్రేమ అనేది రాడుని కూడా నీరుగా చేస్తుంది అని ప్రపంచంవారు కూడా అంటారు. మరి ఆత్మిక ప్రేమను, పరమాత్మని ప్రేమను తీసుకునేవారు మరియు ఇచ్చేవారు అయిన మీరు రకరకాల సంస్కారాల వారిని పరివర్తన చేయలేరా? చేయగలరా లేక లేదా? వెనుక ఉన్నవారు చెప్పండి? ఎవరైతే చేయగలము అంటారో వారు చేయి ఎత్తండి. పెద్దగా చేతులు ఎత్తండి, చిన్నగా కాదు. (అందరు చేతులు ఎత్తారు) మంచిది, శుభాకాంక్షలు. మరలా పరిస్థితులు వస్తాయి. రావలసిందే.

బ్రాహ్మణ జీవితంలో ఇవి మార్గమధ్య దృశ్యాలు. మార్గమధ్య దృశ్యాలు ఎప్పుడు ఒకే విధంగా ఉండవు. కొన్ని సుందరదృశ్యాలు ఉంటాయి, కొన్ని చెడు దృశ్యాలు కూడా ఉంటాయి అయినా కానీ దాటి వెళ్ళిపోవటమే బాటసారి యొక్క పని, అంతే కానీ దృశ్యం మారేది కాదు. కనుక బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారు! తెలుసుకోవటంలో అందరు తెలివైన వారు అయిపోయారు కదా!

ఈరోజు మధువననివాసీయులకు విశేషమైన అవకాశం లభించింది. స్వర్ణిమ అవకాశం కదా! మంచిది, ఈ స్వర్ణిమ అవకాశానికి రిటన్ ఏమిటి? చాలా ఉత్సాహ, ఉల్లాసాలతో అవకాశం తీసుకున్నారు. అదేవిధంగా క్రింద కూర్చున్నవారు కూడా మధువన నివాసీయులే. (మధువననివాసీ అన్నయ్యలు, అక్కయ్యలు కాకుండా మిగిలిన వారందరూ పాండవ భవనంలో మురళి వింటున్నారు) కానీ ఈరోజు ప్రతీ గ్రూపుని కలుసుకునే అవకాశం ఉంది. ఎక్కువమంది అయితే దూరం దూరం అయిపోతారు. అందువలనే కొన్ని కొన్ని భాగాలుగా చేయవలసి వచ్చింది కానీ అందరు మధువన నివాసీయులే.

సెంటర్‌లో ఉండేవారి యొక్క పర్మినెంట్ (స్థిరమైన) అడ్రస్ మధువనమే కదా! బ్రాహ్మణులు అంటేనే స్థిరమైన అడ్రస్ మధువనం. అందరి ఇల్లు మధువనం, మిగిలినవన్నీ సేవాస్థానాలు. కనుక క్రింద కూర్చున్నవారు మిమ్మల్ని ఈరోజు మధువన నివాసీయుల జాబితా నుండి తీసేసారు అని అనుకోకండి. మీరందరూ మధువన నివాసీయులే. కేవలం బాప్‌దాదా మిమ్మల్నందరినీ ఎదురుగా చూడాలనుకుంటున్నారు. చిన్న గ్రూప్‌గా ఉంటే చూడడానికి వీలు ఉంటుంది కదా! ఇప్పుడు కూడా దూరంగా ఉన్నవారు స్పష్టంగా కనిపించడం లేదు దగ్గరగా కూర్చున్నవారు స్పష్టంగా కనిపిస్తున్నారు. కానీ వెనుక ఉన్నవారు మనస్సుతో దూరంగా లేరు. క్రింద ఉన్నవారు కూడా మనస్సుతో దూరంగా లేరు. బాప్‌దాదా ఇప్పుడు వర్తమాన సమయం అనుసరించి ప్రేమ మరియు నియమం రెండింటి సమానత ఉంచుకోవాలి అని కోరుకుంటున్నారు. నియమం మరియు ప్రేమ సమానంగా ఉంటే అది నియమంగా అనిపించదు. నియమంలో కూడా ప్రేమ అనుభవం అవ్వాలి. సాకారంలో బ్రహ్మబాబాని చూసారు కదా! నియమంతో పాటు ఎంతగా ప్రేమనిచ్చారంటే అందరి నోటినుండి బాబాకి నేనంటే ఇష్టం అనే మాట వచ్చేది. నా బాబా అనేవారు. నియమం తప్పకుండా చెప్పండి కానీ నియమంతో పాటు ప్రేమను కూడా ఇవ్వండి. కేవలం నియమమే కాదు. కేవలం నియమం చెప్పటం ద్వారా, అక్కడక్కడ ఆత్మలు బలహీనంగా ఉన్న కారణంగా ఇంకా బలహీనం అయిపోతారు. ఎప్పుడైతే స్వయం ఆత్మిక ప్రేమమూర్తిగా అవుతారో అప్పుడు

Created by Universal Document Converter

ఇతరులకి ప్రేమ ఇవ్వగలరు (ఆత్మిక ప్రేమ ఇవ్వాలి, ఇతర ప్రేమ కాదు) ఆత్మిక ప్రేమనివ్వటం అంటే ప్రతి సమస్య యొక్క పరిష్కారంలో సహయోగి అవ్వటం. కేవలం శిక్షణ ఇవ్వటం కాదు, శిక్షణ మరియు సహయోగం వెనువెంట ఇవ్వాలి – ఆత్మిక ప్రేమమూర్తిగా అవ్వటం అంటే ఇదే. కనుక ఈరోజు బాప్‌దాదా విశేషంగా ప్రతి బ్రాహ్మణాత్మకి అంటే విదేశీయులైనా, భారతవాసీయులైన నలువైపుల ఉన్న పిల్లలందరికీ అండర్‌లైన్ చేయిస్తున్నారు – ఆత్మిక ప్రేమ యొక్క మూర్తిగా అవ్వండి మరియు ఆత్మలకు ఆత్మిక ప్రేమ యొక్క దాహం తీర్చేటువంటి దాతగా – దేవతగా అవ్వండి. మంచిది.

## హాస్పటల్ వారితో, అబూ నివాసీయులతో మరియు పార్టీలతో అవ్యక్త బాప్‌దాదా యొక్క సంభాషణ

అందరు మిమ్మల్ని మీరు అదృష్టవంతులుగా భావిస్తున్నారా? మొత్తం విశ్వంలో అందరి కంటే ఉన్నతమైన అదృష్టం ఎవరికి ఉంది? అందరి కంటే ఉన్నతమైన అదృష్టం నాది అని అందరు భావిస్తున్నారా అదృష్టవంతులు కనుక సదా సంతోషంగా ఉంటున్నారా? అప్పుడప్పుడు ఉండటం ఇలా లేరు కదా! బాప్‌దాదా అదృష్ట సితార మెరిపించారు కదా ఇక ఆ సితారను చూస్తూ సంతోషంగా ఉంటున్నారా? మనస్సులో సంతోషం యొక్క బాజాలు మ్రోగు తున్నాయా? మనస్సు ఏమి పాట పాడుతుంది? ఓహో నా శ్రేష్టభాగ్యం! ఓహో!! అనే పాట పాడుతుందా? మొత్తం కల్పం మీ భాగ్యం యొక్క మహిమ జరుగుతుంది. అర్ధకల్పం భాగ్యం యొక్క ప్రాలబ్దాన్ని అనుభవిస్తారు మరియు అర్ధకల్పం మీ భాగ్యం యొక్క మహిమ అనేక ఆత్మలు చేస్తూ ఉంటారు. అన్నిటికంటే విశేషమైన విషయం – బాబాకి మొత్తం విశ్వంలో ఎవరు ఇష్టమనిపించారు? మీరే ఇష్టమనిపించారు కదా! ఎంతో మంది ఆత్మలు ఉన్నారు కానీ మీరే ఇష్టమనిపించారు. ఎవరినైతే భగవంతుడు ఇష్టపడ్డారో వారికి అంతకంటే భాగ్యం ఇంకేమి ఉంటుంది! కనుక సదా బాబాతో పాటు మీ భాగ్యం యొక్క స్మృతిని కూడా ఉంచుకోండి. భగవంతుడు మరియు భాగ్యం యొక్క స్మృతి ఉండాలి. రోజు ప్రియస్మృతులు లభించడం మరియు ప్రభువు యొక్క ప్రేమ లభించడం మొత్తం కల్పంలో ఏ ఆత్మకైనా ఉంటుందా? మీకు రోజు ప్రియస్మృతులు లభిస్తున్నాయి కదా! అందరికంటే ఎక్కువ గారాభమైన వారు ఎవరు? మీరే గారాభమైన వారు కదా! సదా మీ భాగ్యం యొక్క స్మృతి ద్వారా వ్యర్థ విషయాలు తొలగిపోతాయి. తొలగించుకోవలసిన అవసరం ఉండదు స్వతహాగానే తొలగిపోతాయి. ఇప్పుడు వర్తమాన సమయం అనుసరించి సంగమయుగం యొక్క గొప్పతనాన్ని తెలుసుకుని ప్రతి సెకను మీ ప్రాప్తిని శ్రేష్టంగా తయారుచేసుకోండి. ఒక సెకను కూడా వ్యర్థంగా వెళ్ళకూడదు ఎందుకంటే ఒక్కొక్క సెకనుకి చాలా గొప్పతనం ఉంది. సెకను పోవటం లేదు చాలా సమయం పోతుంది ఈ సమయం మరలా లభించదు. సమయం యొక్క పరిచయం బాగా ఉంది కదా! స్మృతిలో ఉంటుందా? చూడండి, ఈరోజు మీ అందరికీ విశేషమైన సమయం లభించింది కదా! అందరితో కలిసి అయితే మీరు అందరిలో కనిపించనే కనిపించరు. ఎవరెవరు ఉన్నారు అనేది ఇప్పుడు చూస్తున్నాను. అందరు విశేషాత్మలే. మీ యొక్క విశేషతను తెలుసుకుని కార్యంలో ఉపయోగించండి. డ్రామానుసారంగా ప్రతి ఒక బ్రాహ్మణాత్మకి ఏదోక విశేషత లభిస్తుంది. ఏ విశేషత లేకుండా ఎవరు లేరు కనుక మీ యొక్క విశేషతను సదా స్మృతిలో ఉంచుకోండి మరియు సేవలో ఉపయోగించండి. ప్రతి ఒక్కరి యొక్క విశేషత వారివారికి తీవ్రమైన విధంగా

Created by Universal Document Converter

అవుతుంది. సేవలో ఉపయోగించాలి కానీ అభిమానంలోకి రాకూడదు. ఎందుకంటే సంగమ యుగంలో ప్రతి విశేషత డ్రామానుసారంగా పరమాత్మ ఇచ్చిన కానుక. పరమాత్మ ఇచ్చిన కానుకలో అభిమానం రాదు. ప్రసాదాన్ని ఎవరు కూడా ఇది నా ప్రసాదం అనరు ప్రభు ప్రసాదం అంటారు అదేవిధంగా ఈ విశేషతలు కూడా ప్రభువు యొక్క ప్రసాదం. ప్రసాదాన్ని కేవలం స్వయం కోసమే ఉపయోగించరు అందరికీ పంచి పెడతారు. అయితే మహాదాని, వరదానిగా అయ్యి పంచి పెడుతున్నారా? పాండవులు కూడా మహాదాని, వరదానిగా ఉన్నారా, శక్తులు కూడా మహాదానిగా ఉన్నారా? ఒకటి, రెండు గంటలు మహాదానిగా కాదు, తెరిచి ఉన్న ఖజానాగా ఉండాలి. అందువలనే బాబాని భోళానాథ్ బండారా అంటారు తెరిచి ఉన్న బండారా కదా. ఆత్మలకి దానం ఇస్తూ వెళ్ళండి, బికారీల యొక్క వరుస ఎంత పెద్దది ఉంది! మరి మీ దగ్గర ఎంతగా ఖజానా నిండి ఉంది? అనంతమైన ఖజానా ఉంది? పంచి పెట్టడంలో పొదుపు చేయటం లేదు కదా? విశాలహృదయులు అయ్యి పంచి పెట్టండి. వ్యర్ధంగా పోగొట్టుకోవటంలో పొదుపు చేయండి కానీ పంచి పెట్టడంలో విశాలహృదయంతో పంచి పెట్టండి.

అందరు సంతోషంగా ఉన్నారా? అప్పుడప్పుడు కొద్దికొద్దిగా ఏదైనా అవుతుందా! అప్పుడప్పుడు మూడ్ ఆఫ్, అప్పుడప్పుడు మూడ్ చాలా ఆనందంగా ఇలా లేరు కదా! బాబాని అనుసరించండి. బాప్‌దాదా మూడ్ ఆఫ్ చేసుకుంటారా? కనుక తండ్రిని అనుసరించండి. బాప్‌దాదా దగ్గర బ్రాహ్మణ పిల్లల యొక్క విశేషమైన టి.వి ఉంది. దానిలో అందరి రకరకాల మూడ్స్ వస్తాయి. చూడటంలో ఎంతో మజా వస్తుంది! సదా మహాదానిగా అయ్యే వారి యొక్క మూడ్ మారదు. దాత కదా కనుక ఇస్తూ వెళ్ళండి. దేవతగా అయ్యేవారు అంటే ఇచ్చేవారు. దేవతగా (హిందీలో దేనా అంటే ఇవ్వటం, లేనా అంటే అంటే తీసుకోవటం) అంటే తీసుకునే వారిగా ఉండకూడదు, దేవతగా ఉండాలి. ఎన్నిసార్లు దేవతగా అయ్యారు, చాలాసార్లు అయ్యారు కదా! కనుక దేవత అంటే ఇచ్చేటువంటి సంస్కారం కలిగినవారు. ఎవరు ఏది ఇచ్చినా కానీ మీరు సుఖం యొక్క బిందువు, శాంతి యొక్క బిందువు, ప్రేమ యొక్క బిందువు ఇవ్వండి. ప్రజల దగ్గర ఉన్నవి దు:ఖం, అశాంతి కనుక వారు అవే ఇస్తారు మరి మీ దగ్గర ఏమి ఉన్నాయి - సుఖం, శాంతి. అందరు మంచిగా ఉన్నారు కదా! కలయిక జరుపుకున్నారు. మేము వెనుక వచ్చాము అని అయితే భావించడం లేదు కదా! విశేషంగా వచ్చారు.

హాస్పటల్ వారు కూడా సేవ మంచిగా చేస్తున్నారు. శాంతివనం వారు కూడా చాలా చేస్తున్నారు. పార్టీ ఆత్మలు కూడా ప్రియమైన వారు. కొద్దిమందే ఉన్నారు కనుక ప్రియమైన వారు. విదేశీయులు లేకుండా శోభ ఉండదు, అందువలనే ప్రతి గ్రూప్‌లో తమ యొక్క శోభ పెంచుకోవడానికి మంచిగా వస్తున్నారు. మంచిది.

## సేవాధారులతో అవ్యక్త బాప్‌దాదా యొక్క సంభాషణ

అందరు సేవకి నిమిత్తంగా అయ్యి మీ భాగ్యాన్ని తయారు చేసుకునేవారు కదా ఎందుకంటే ఈ యజ్ఞ సేవ యొక్క పుణ్యం చాలా గొప్పది. తనువుతో సేవ చేస్తున్నారు కానీ మనస్సుతో కూడా సేవ చేస్తూ ఉండండి. డబల్ పుణ్యం జమ అవుతుంది. మనస్సు యొక్క సేవ మరియు తనువు యొక్క సేవ రెండు సేవలు చేయాలి, ఎవరు వచ్చినా సేవాధారుల యొక్క సేవ ద్వారా వాయుమండలాన్ని చూసి లాభం పొంది వెళ్తున్నారు. కనుక సేవ చేసే సమయంలో ఎంతమంది

Created by Universal Document Converter

వస్తున్నారో అంతమంది యొక్క ఆశీర్వాదాలు మరియు పుణ్యం జమ అవుతుంది. తనువు ద్వారా మరియు మనస్సు ద్వారా కూడా సేవ చేస్తున్నారా? డబల్ సేవాధారులుగా ఉన్నారా లేక సింగిల్ సేవాధారులుగా ఉన్నారా? ఎవరు? డబల్ సేవ చేస్తున్నారా? సేవ యొక్క ప్రత్యక్షఫలం కూడా లభిస్తూ ఉంటుంది. ఎంత సేవ చేస్తే అంత ఎగ్స్ట్రా సంతోషంగా లభిస్తుంది కదా! కనుక ప్రత్యక్షఫలం కూడా తింటున్నారు, ఆశీర్వాదాలు కూడా జమ అవుతాయి భవిష్యత్తు కూడా తయారవుతుంది మరియు వర్తమానం కూడా తయారయ్యింది. తన పిల్లలు ప్రాప్తిని చాలా సహజంగా మరియు శ్రేష్టంగా తయారు చేసుకుంటున్నారు అని బాప్‌దాదాకి కూడా సంతోషంగా ఉంటుంది. సేవ, సేవ సేవ అంతే ఇక ఇతర ఏ విషయాలలోకి వెళ్ళకూడదు. సేవ అంటే జమ చేసుకోవటం. ఎంత సమయం లభిస్తే అంతగా డబల్ సంపాదన చేసుకోండి. ప్రత్యక్షఫలం కూడా లభిస్తుంది మరియు భవిష్యఫలం కూడా లభిస్తుంది. సేవ యొక్క అవకాశం కూడా మీకు లభించింది. సేవాధారులంటే బాప్‌దాదాకి విశేషమైన ప్రేమ ఉంటుంది. ఎందుకంటే బాప్‌దాదా కూడా విశ్వసేవకుడు. సమానం అయ్యారు కదా! మనస్సుని బిజీగా ఉంచుకుంటు న్నారా లేక ఖాళీగా ఉంచుకుంటున్నారా? మధువనం అంటే స్మృతి మరియు సేవ. నడుస్తూ, తిరుగుతూ మనస్సు స్మృతి మరియు సేవలో బిజీగా ఉండాలి. సదా సంతోషంగా ఉంటున్నారా? అప్పుడప్పుడు ఉండేవారు కాదు కదా? సదా సంతోషంగా ఉండేవారు. మీ యొక్క సంతోషం చూసి ఇతరులు కూడా సంతోషం అవుతారు. సేవాధారుల యొక్క టర్న్ కూడా లభించింది. సంతోషం కదా! విశేషంగా టర్న్ లభించింది కదా? నిమిత్తంగా మధువనం వారి ద్వారా మీకు కూడా స్వర్ణిమ అవకాశం లభించింది. స్వయం సదా స్వమానంలో ఉంటూ ఎగురుతూ ఉండండి. స్వమానాన్ని ఎప్పుడూ వదలకండి. చీపురుతో తుడుస్తున్నా కానీ స్వమానం ఏమిటి? విశ్వంలోని సర్వాత్మల కంటే శ్రేష్ఠ ఆత్మను. ఏ పని చేస్తున్నా ఆత్మిక స్వమానాన్ని మర్చిపోకూడదు. నషా ఉంటుంది కదా! ఆత్మిక నషా ఉండాలి. మేము ఎవరి వారిగా అయ్యాము! ఈ భాగ్యం స్మృతి ఉంటుంది కదా? మర్చిపోవటం లేదు కదా? ఎంత సేవకి సమయం లభిస్తే అంతగా ఒకొక్క సెకను సఫలం చేసుకోండి వ్యర్థంగా వెళ్ళకూడదు మరియు సాధారణంగా కూడా వెళ్ళకూడదు. ఆత్మిక నషాలో, ఆత్మిక ప్రాప్తిలో ఇమిడి ఉండాలి. ఈ విధమైన లక్ష్యం పెట్టుకుంటున్నారు కదా! మంచిది.

## బ్రాహ్మణ జీవితానికి ఆధారం పవిత్రత యొక్క రీవి .... 25-10-02

ఈరోజు స్నేహ సాగరుడు తన యొక్క స్నేహి పిల్లలను చూస్తున్నారు. నలువైపుల ఉన్న స్నేహి పిల్లలు ఆత్మిక సూక్ష్మ బంధనలో బందింపబడి తమ యొక్క మధురమైన ఇంటికి చేరుకున్నారు. ఏవిధంగానైతే పిల్లలు స్నేహంతో చేరుకున్నారో, అదేవిధంగా బాబా కూడా స్నేహం యొక్క బంధనంలో బందింప బడిన పిల్లల ఎదురుగా చేరుకున్నారు. బాప్‌దాదా చూస్తున్నారు – దూరంగా ఉన్నా కానీ నలువైపుల ఉన్న పిల్లలందరూ స్నేహంలో లీనం అయి ఉన్నారు. ఎదురుగా ఉన్న పిల్లలను చూస్తున్నారు మరియు దూరంగా ఉన్న పిల్లల్ని చూసి చాలా హర్షిస్తున్నారు. ఇటువంటి ఆత్మిక అవినాశి స్నేహం, పరమాత్మ స్నేహం, ఆత్మిక స్నేహం కల్పం మొత్తంలో ఇప్పుడే అనుభవం

Created by Universal Document Converter

చేసుకుంటు న్నారు. బాప్‌దాదా ప్రతీ ఒక్క పిల్లవాని యొక్క పవిత్రత యొక్క రీవిని చూస్తున్నారు. బ్రాహ్మణ జీవితం యొక్క రీవియే పవిత్రత. ప్రతి ఒక్క పిల్లవాని శిరస్సుపై ఆత్మిక రీవికి గుర్తు పవిత్రత యొక్క ప్రకాశ కిరీటాన్ని చూస్తున్నారు. మీరందరూ కూడా మీ పవిత్రత కిరీటాన్ని, ఆత్మిక రీవి యొక్క కిరీటాన్ని చూసుకుంటున్నారు కదా! వెనుక కూర్చున్నవారు చూసుకుంటున్నారా? కిరీటధారుల యొక్క సభ ఎంతో అందమైనది. పాండవులకు కిరీటం మెరుస్తుంది కదా! అటువంటి సభని చూస్తున్నారు కదా! కుమారీలు అందరూ కిరీటధారులే కదా! బాప్‌దాదా చూస్తున్నారు. పిల్లల యొక్క ఉన్నత కుటుంబం ఎంత శ్రేష్టమైనది అని. మీ యొక్క అనాది రీవిని జ్ఞాపకం చేసుకోండి. ఎప్పుడైతే మీరందరూ ఆత్మలుగా పరంధామంలో ఉండేవారో, అప్పుడు ఆ ఆత్మిక రూపంలో కూడా మీది విశేషమైన ఆత్మిక రీవి సర్వాత్మలు కూడా ప్రకాశ రూపంలోనే ఉంటారు, కానీ మీ మెరుపు సర్వాత్మల కంటే శ్రేష్టంగా ఉంటుంది. పరంధామం జ్ఞాపకం వస్తుందా? అనాది కాలం నుండే మీ మెరుపు, కాంతి అతీతమైనది. ఆకాశంలో నక్షత్రాలు కూడా అన్నీ మెరుస్తూ ఉంటాయి. అన్నీ ప్రకాశిస్తాయి. కానీ కొన్ని విశేష సితారల యొక్క మెరుపు అతీతంగా మరియు అతిప్రియంగా ఉంటుంది. అదేవిధంగా సర్వాత్మల మధ్యలో మీ ఆత్మల యొక్క మెరుపు, ఆత్మిక రీవి మరియు పవిత్రత యొక్క మెరుపు అతీతంగా ఉంటుంది. స్మృతి వస్తుంది కదా! ఇప్పుడు ఆది కాలంలోకి రండి ఆది కాలాన్ని జ్ఞాపకం చేసుకోండి. ఆది కాలంలో కూడా అనగా దేవతా స్వరూపంలో కూడా మీ ఆత్మిక రీవి మరియు వ్యక్తిత్వం ఎంత విశేషంగా ఉండేది. మొత్తం కల్పంలో దేవతా స్వరూపానికి ఉన్న రీవి ఎవరికైనా ఉందా? ఆత్మిక రీవి మరియు పవిత్రత యొక్క వ్యక్తిత్వం జ్ఞాపకం ఉన్నాయి కదా! ఉందా జ్ఞాపకం? పాండవులకు జ్ఞాపకం ఉందా? జ్ఞాపకం వచ్చిందా? ఇప్పుడు మధ్య కాలంలోకి రండి. అంటే ద్వాపరయుగం నుండి మీ యొక్క పూజ్యనీయ చిత్రాలు ఏవైతే తయారు చేసారో, ఆ చిత్రాల యొక్క రీవి మరియు పూజ యొక్క రీవి ఇక ఏ చిత్రానికైనా ఉందా? చిత్రాలు అయితే చాలామందివి ఉన్నాయి, కానీ ఇటువంటి విధిపూర్వక పూజ ఏ ఇతరాత్మలకైనా ఉందా? ధర్మపితలైనా, నాయకులైనా, అధినేతలు అయినా ఇలా చిత్రాలైతే అందరివీ తయారుచేస్తారు. కానీ ఆ చిత్రాల యొక్క, పూజ యొక్క రీవి మీ కన్నా ఎక్కువగా ఎవరికైనా చూసారా? డబల్ విదేశీయులు మీ పూజను చూసారా? మీరు చూసారా, లేక కేవలం విన్నారా? ఇటువంటి వీధిపూర్వకమైన పూజ మరియు చిత్రాల యొక్క మెరుపు మరియు ఆత్మీయత ఇతరులకు లేవు మరియు ఉండవు. ఎందుకు? పవిత్రతయే రీవి, పవిత్రతయే వ్యక్తిత్వం. మంచిది. మీ పూజను చూసారా? ఒకవేళ చూడకపోతే చూడండి. ఇప్పుడు అంతిమం అంటే సంగమయుగానికి రండి. సంగమయుగంలో కూడా (మొత్తం విశ్వంలో) పవిత్రత యొక్క రీవి బ్రాహ్మణ జీవితానికి ఆధారం. పవిత్రత లేకపోతే పరమాత్మ ప్రేమ కూడా అనుభవం అవ్వదు. పరమాత్మ యొక్క సర్వప్రాప్తులు అనుభవం అవ్వవు. బ్రాహ్మణ జీవితం యొక్క వ్యక్తిత్వమే పవిత్రత మరియు పవిత్రతయే ఆత్మిక రీవి. కనుక ఆది, అనాది మరియు ఆది, మధ్య అంత్యంలో అనగా మొత్తం కల్పం యొక్క దర్పణం ఉందా? చూసుకోగలరా దర్పణంలో? అయితే చూసుకోండి. నాలో పవిత్రత యొక్క రీవి ఎంత శాతంలో ఉంది? నా ముఖం ద్వారా పవిత్రత యొక్క మెరుపు కనిపిస్తుందా? నడవడికలో పవిత్రత యొక్క తళుకు కనిపిస్తుందా? తళుకు అంటే నషా. నడవడికలో ఆ తళుకు అంటే ఆత్మిక నషా కనిపిస్తుందా? మిమ్మల్ని మీరు చూసుకున్నారా? చూసుకోవడానికి ఎంత సమయం

Created by Universal Document Converter

పడుతుంది? సెకను పడుతుంది కదా! అయితే అందరూ మిమ్మల్ని మీరు చూసుకున్నారు కదా!

కుమారీలతో - తళుకు - మెరుపు ఉందా? మంచిది. అందరూ లేవండి, నిల్చోండి. (కుమారీలు అందరు ఏకవ్రత అని వ్రాసి ఉన్న ఎరుపు బట్ట ధరించి ఉన్నారు). అందంగా అనిపిస్తుంది కదా! ఏకవ్రత అనగా అర్ధం ఏమిటంటే పవిత్రత యొక్క టీవిలో ఉండేవారు. అయితే ఏకవ్రత యొక్క పాఠాన్ని పక్కా చేసుకున్నారు కదా! అక్కడికి వెళ్ళిన తర్వాత పచ్చిగా చేసుకోకూడదు. ఇక కుమారుల గ్రూపు నిల్చోండి. కుమారుల గ్రూపు కూడా బావుంది. కుమారులు, మనస్సులో ప్రతిజ్ఞ యొక్క బట్టను ధరించారు. కుమారీలు అయితే స్థూలంగా కూడా ధరించారు. ప్రతిజ్ఞ యొక్క బట్టను ధరించారా? సదా అంటే నిరంతరం పవిత్రత యొక్క వ్యక్తిత్వంలో ఉండేటటువంటి కుమారులం అనే ప్రతిజ్ఞ యొక్క బట్టను ధరించారా? అలా ఉన్నారా? ఉన్నాము అని చెప్పండి. లేరా లేక ఉన్నారా? కొద్దికొద్దిగా డీలా అయిపోయాం అని అక్కడికి వెళ్ళిన తర్వాత ఉత్తరాలు వ్రాస్తారా? అలా వ్రాయకూడదు. బ్రాహ్మణ జీవితంలో జీవించినంత కాలం సంపూర్ణ పవిత్రంగా ఉండవలసిందే. అలా ప్రతిజ్ఞ చేసారా? పక్కాగా ప్రతిజ్ఞ చేసినవారు చేతులు ఊపండి. టీ.విలో మీ ఫోటో తీస్తున్నారు. ఎవరైనా డీలా అయితే వారికి ఈ ఫోటో పంపిస్తారు. అందువలన డీలా అవ్వకూడదు. ఫక్కాగా ఉండాలి. పాండవులు ఫక్కాగా ఉంటారా? పాండవులు ఫక్కాయే, చాలా మంచిది. పవిత్ర వృత్తి అనగా శుభ భావన మరియు శుభ కామన కలిగి ఉండటం. ఎవరు ఎలా ఉన్నా కానీ పవిత్రత వృత్తి అంటే శుభ భావన, శుభ కామన కలిగి ఉండాలి. పవిత్ర దృష్టి అనగా సదా ప్రతి ఒక్కరినీ ఆత్మిక రూపంలో చూడాలి లేదా ఫరిస్తా రూపంలో చూడాలి. వృత్తి, దృష్టి మరియు మూడవది కృతి. కృతి అనగా కర్మలో సదా ప్రతి ఆత్మకి సుఖం ఇవ్వాలి మరియు సుఖాన్నే తీసుకోవాలి. ఎవరు ఏమి చేసినా కానీ, నింద చేసినా కానీ మన కర్తవ్యం ఏమిటి? దు:ఖం ఇచ్చేవారిని ఫోలో చేసి మనం కూడా దు:ఖం ఇవ్వాలా లేక బాప్‌దాదాని ఫాలో చేయాలా? ఫాలోఫాదర్ అవ్వాలి కదా! అయితే బ్రహ్మాబాబా దు:ఖం ఇచ్చారా లేక సుఖం ఇచ్చారా? సుఖమే ఇచ్చారు కదా! అయితే మాస్టర్ బ్రహ్మా అనగా బ్రాహ్మణాత్మలైన మీరు ఏమి చేయాలి? ఎవరైనా దు:ఖం ఇస్తే మీరు ఏమి చేస్తారు? దు:ఖం ఇస్తారా? ఇవ్వరా? చాలా దు:ఖం ఇస్తే ఏమి చేస్తారు? చాలా తిట్టారు. లేదా చాలా నిందించారు, అప్పుడు కొద్దిగా ఫీల్ అవుతారా? లేదా? కుమారీలు ఫీల్ అవుతారా? కొద్దిగా అవుతారా? ఫాలోఫాదర్ అవ్వండి. నా కర్తవ్యం ఏమిటి? అని ఆలోచించండి. వారి కర్తవ్యాన్ని చూసి మీ కర్తవ్యాన్ని మర్చిపోకండి. వారు నిందిస్తున్నారు మీరు సహనశీల దేవి లేదా దేవతగా అవ్వండి. మీ సహనశీలత ద్వారా నిందించేవారు కూడా మీకు దగ్గర అవుతారు. సహనశీలతలో అంత శక్తి ఉంది. కనుక కొద్దిగా సహించవలసి ఉంటుంది. సహనశీలత దేవి లేక దేవతలు కదా? నేను సహనశీలత దేవతను, నేను సహనశీలదేవిని అని స్మృతి ఉంచుకోండి. దేవత అంటే ఇచ్చేటటువంటి దాత. ఎవరు నిందించినా, గౌరవం ఇవ్వకపోయినా అది మురికి (చెడు) విషయం కదా! లేక మంచి విషయమా? మరి మీరు ఎందుకు దానిని తీసుకుంటున్నారు? చెత్తను ఎవరైనా తీసుకుంటారా? ఎవరైనా మీకు చెత్త ఇస్తే దానిని మీరు తీసుకుంటారా? తీసుకోరు కదా! అలాగే మిమ్మల్ని గౌరవించటం లేదు, నిందిస్తున్నారు, తిడుతున్నారు, మిమ్మల్ని అలజడి చేస్తున్నారు అంటే అది ఏమయ్యింది? అవి మంచి విషయాలా? మరయితే మీరు వాటిని ఎందుకు తీసుకుంటున్నారు? కొద్దిగా అయితే తీసుకుంటున్నారు. కొద్దిగా

Created by Universal Document Converter

తీసుకున్న తర్వాత అనుకుంటున్నారు ఇక నుండి తీసుకోకూడదు. తీసుకోవటం అంటే మనసులో ఉంచుకోవటం, ఫీల్ అవ్వటం. కనుక మీ యొక్క అనాది కాలం, ఆది కాలం, మధ్య కాలం, సంగమకాలం. మొత్తం కల్పంలో పవిత్రత యొక్క రీవిని, వ్యక్తిత్వాన్ని జ్ఞాపకం చేస్కోండి. ఎవరు ఏమి చేసినా కానీ మీ వ్యక్తిత్వాన్ని మీ నుండి దొంగిలించలేరు.

ఈ ఆత్మిక నషా ఉంది కదా! డబల్ విదేశీయులకి డబల్ నషా ఉంది కదా! ఉంది కదా డబల్ నషా? అన్ని విషయాలలో డబల్ నషా. పవిత్రతలో కూడా డబల్ నషా, సహనశీల దేవిదేవతలుగా అవ్వటంలో కూడా డబల్ నషా. డబల్‌గా ఉంది కదా! ఇలా అమరంగా ఉండండి. అమరభవ యొక్క వరదానాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదు. మంచిది, ఎవరైతే ప్రవృత్తి వారు ఉన్నారో, దంపతులుగా ఉంటూ ఒంటరిగా ఉండేవారు నిల్చోండి. వీరు చాలామంది ఉన్నారు, కుమారీలు, కుమారులు తక్కువమంది ఉన్నారు. కుమారుల కంటే దంపతులు ఎక్కువమంది ఉన్నారు. అయితే మిమ్మల్ని అందరినీ ప్రవృత్తిలోనే ఉండండి అనే ఆజ్ఞ బాప్‌దాదా ఎందుకు ఇచ్చారు? మిమ్మల్ని దంపతులుగానే ఉండమని ఎందుకు చెప్పారు? ప్రవృత్తిలోనే ఉండే అవకాశం ఎందువలన ఇచ్చారు? తెలుసా? ఎందుకంటే మీరు దంపతులుగా ఉంటూనే మహామండలేశ్వరులని మీ పాదాలపై వంగింపజేయాలి. ఉందా అంత ధైర్యం? కలిసి ఉంటూ పవిత్రంగా ఉండటం కష్టం అని వారు అంటున్నారు. మరి మీరు ఏమంటున్నారు? కష్టమా? లేక సహజమా? (చాలా సహజం అని చెప్పారు) పక్కాయేనా? లేక ఒకొక్కసారి సహజంగా, ఒకొక్కసారి సోమరితనంగా ఉంటున్నారా? అందువలనే బాప్‌దాదా డ్రామానుసారంగా మిమ్మల్ని అందరినీ ప్రపంచం ముందు, విశ్వం ముందు ఉదాహరణగా ఉంచారు. వారితో ఛాలెంజ్ చేసేటందుకు మిమ్మల్ని నిమిత్తం చేశారు. అందువలన ప్రవృత్తిలో ఉంటూ కూడా నివృత్తి అనగా అపవిత్రత నుండి నివృత్తిగా ఉండగలరు కదా! ఛాలెంజ్ చేసే వారే కదా! అందరూ ఛాలెంజ్ చేసేవారేనా, కొద్దికొద్దిగా భయం అయితే లేదు కదా! ఛాలెంజ్ అయితే చేస్తాము కానీ ఏమీ జరుగుతుందో అనే భయం లేదు కదా! విశ్వానికి ఛాలెంజ్ చేస్తారా? ఎందుకంటే క్రొత్త విషయం ఏమిటంటే కలసి ఉంటూ కూడా స్వప్నమాత్రంగా కూడా అపవిత్రత యొక్క సంకల్పం కూడా రాకూడదు. సంగమయుగి బ్రాహ్మణ జీవితం యొక్క విశేషత ఇదే. ఈ విధంగా విశ్వం అనే ఫోకేస్‌లో మీరు ఒక మోడల్. మిమ్మల్ని చూసి అందరికీ శక్తి వస్తుంది – మేము కూడా తయారుకాగలం అని. సరేనా? శక్తులూ! సరేనా? పక్కాయే కదా! కొంచెం పచ పచ్చిగా, కొంచెం పక్కాగా కాదు కదా! పక్కా..... మిమ్మల్ని చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. శుభాకాంక్షలు. చాలా మంచిది. ఇక టీచర్స్ మిగిలారు. టీచర్స్ లేకుండా సేవ తీవ్రం అవ్వదు. టీచర్స్ నిల్చోండి. మంచిది.

మంచి మంచి పాండవులు కూడా ఉన్నారు. ఓహో! టీచర్స్ యొక్క విశేషత ఏమిటంటే – ప్రతి ఒక్క టీచర్స్ యొక్క ముఖకవళికల (ఫీచర్స్) ద్వారా భవిష్యత్తు (ఫ్యూచర్) కనిపించాలి. లేదా ప్రతి ఒక్క టీచర్ యొక్క ముఖకవళికల ద్వారా ఫరిస్తా స్వరూపం కనిపించాలి. ఫరిస్తాలైన మిమ్మల్ని చూసి ఇతరులు కూడా ఫరిస్తాలు అయిపోవాలి. చూడండి ఎంతమంది టీచర్స్ ఉన్నారో! విదేశీ టీచర్స్ కూడా చాలామంది ఉన్నారు. విదేశీ గ్రూపులో టీచర్స్ చాలామంది ఉన్నారు. ఇప్పుడు కొద్దిమందే వచ్చారు. ఎవరైతే ఇక్కడికి రాలేదో వారిని కూడా బాప్‌దాదా జ్ఞాపకం చేసుకుంటున్నారు. మంచిది

Created by Universal Document Converter

ఇప్పుడు టీచర్స్ అందరూ కలిసి ఈ ప్లాన్ తయారుచేస్కోండి – మీ నడవడిక మరియు ముఖం ద్వారా బాబాని ఏవిధంగా ప్రత్యక్షం చేయాలి? ప్రపంచంలోని వారు పరమాత్మ సర్వవ్యాపి అని అంటారు మరి మీరు అంటున్నారు కాదు అని. కానీ బాప్‌దాదా అంటున్నారు ఇప్పుడు సమయ ప్రమాణంగా ప్రతీ టీచర్‌లో బాబా ప్రత్యక్షంగా కనిపించాలి. అప్పుడు సర్వవ్యాపిగా కనిపించినట్లే కదా! ఎవరిని చూసినా కానీ బాబాయే కనిపించాలి. పరమాత్మ ముందు ఆత్మ గుప్తం అయిపోవాలి మరియు పరమాత్మయే కనిపించాలి. ఇది జరుగుతుందా? చేయగలరా? దీని యొక్క తారీఖు ఏమిటి? తారీఖు అయితే నిర్ణయం కావాలి కదా! అయితే ఏ తారీఖు? ఎంత సమయం కావాలి? (ఇప్పటి నుండే ప్రారంభిస్తాం) ప్రారంభిస్తారా అయితే ధైర్యం బావుంది. ఎంత సమయం కావాలి? 2002 వ సంవత్సరం నడుస్తుంది, ఈ రెండువేలలో ఎంత వరకు చేస్తారు? బాబాలో లీనం అయిపోయి నేను కనిపించాలి, అనగా నా ద్వారా బాబా కనిపించాలి అని టీచర్స్ బావించాలి. దీని కొరకు ప్లాన్ తయారు చేసుకుంటారు కదా! మీటింగ్ పెట్టుకోవటంలో డబల్ విదేశీయులు తెలివైనవారేనా? ఇప్పుడు ఈ విషయం గురించి మీటింగ్ పెట్టుకోండి, ఈ మీటింగ్ పెట్టుకోకుండా వెళ్ళకూడదు. ఏవిధంగా మా ఒకొక్కరి ద్వారా బాబా కనిపిస్తారు అని ప్లాన్ చేస్కోండి. ఇప్పుడు బ్రహ్మకుమారీలు కనిపిస్తున్నారు. బ్రహ్మకుమారీలు చాలా మంచివారు వీరి తండ్రి ఎంత మంచివారు అని చూడాలి. అప్పుడే విశ్వపరివర్తన జరుగుతుంది కదా! అయితే డబల్ విదేశీయులు ఈ ప్లాన్‌ని ప్రాక్టికల్‌గా ప్రారంభిస్తారు కదా! ప్రారంభిస్తారా? పక్కాగా కదా! మంచిది. అప్పుడు మీ దాది యొక్క ఆశ కూడా పూర్తి అయిపోతుంది. సరేనా? మంచిది. అదర్‌కుమారులు మరియు మాతలు ఎవరైతే ఒంటరిగా ఉన్నారో వారు నిల్చోండి. మంచిది – మీరు కూడా ఒంటరివారు కాదు. మీ జీవితతోడు చాలా శక్తివంతుడు. ఎందుకంటే బాప్‌దాదా పిల్లలందరికీ చెప్తున్నారు. మీరందరూ అనగా మీరు మరియు బాబా కంబైండ్. కంబైండ్‌గా ఉంటున్నప్పుడు ఒంటరివారు అయ్యారా? లౌకిక జీవితం అనేది వేరే విషయం, కానీ మీరు బ్రాహ్మణ జీవితంలో కంబైండ్‌గా ఉన్నారు. ఎంత కంబైండ్‌గా ఉన్నారు అంటే ఎవరూ కూడా వేరు చేయలేరు అంత కంబైండ్‌గా ఉన్నారు కదా! లేక ఒంటరిగా ఉన్నారా? కంబైండ్ కదా! మీ ప్రతి కార్యంలో సదా బాబా మీకు సహయోగిగా ఉంటారు. మీ తోడుగా ఉంటారు. ఈ నషా ఉంటుంది కదా? లేక ఒంటరిగా ఉన్నారా? కంబైండ్‌గా ఉన్నారా? సదా ప్రతి కార్యంలో బాబాకి సహయోగి, సాతీలు. ఈ నషా ఉంటుంది కదా? ఎప్పుడు మిమ్మల్ని మీరు ఒంటరిగా భావించడం లేదు కదా? అప్పుడప్పుడు భావిస్తు న్నారా? లేదు కదా? మొదట బాప్‌దాదా మీ అందరి యొక్క సాతీ మరియు తోడుని నిలిపేవారు, బాబా అనగానే బాబా హాజరవుతారు. మజాలో ఉంటున్నారు కదా! ఉదాశీనంగా అవ్వటం లేదు కదా! అవుతున్నారా? అవును లేదా కాదు అని చెప్పటం లేదు. ఉదాశీనంగా లేరు కదా! మజాలో ఉంటున్నారు కదా! మేము బాబా వాళ్లం బాబా మా వారు అనే మజాయే మజాలో ఉంటున్నారు కదా! బాబా మీ యొక్క ప్రతీ సేవలో సహయోగం ఇస్తారు. అందువలన బాబా మరియు నేను కంబైండ్ అనే ఆత్మిక నషాలోనే సదా ఉండండి. కంబైండ్ కదా! చాలా మంచి ఆత్మిక నషా ఉన్నవారు ఉన్నవారు. నషా ఉంది కదా! మీరు బాప్‌దాదాకి అతి ప్రియం కంటే కూడా ప్రియమైనవారు. చిన్న పిల్లలతో – పిల్లలకి బాప్‌దాదా స్పెషల్ కార్డు పంపించారు. పంపించారు కదా? మీ అందరికీ కార్డు లభించింది కదా! విన్నారా పిల్లలూ? మంచి మంచి కార్డులు ఉన్నాయి. చాలా మంచి కార్డులు

Created by Universal Document Converter

వ్రాశారు పిల్లల యొక్క అద్భుతం చూశారు కదా! పిల్లల యొక్క సంలగ్నత బావుంది. అందువలనే ఇక్కడికి వచ్చారు. ఈ సంగల్నతయే పిల్లలకి బాబాపై ఉన్న ప్రేమ ముందుకి నడిపిస్తూ ఉంటుంది.

(మొదటిసారిగా వచ్చిన వారు చాలామంది ఉన్నారు) మంచిది. చేతులెత్తండి. మొదటసారిగా వచ్చినవారు మొదటి నెంబరులోకి వెళ్ళాలి. లాస్ట్ నుండి ఫాస్ట్‌గా అవ్వాలి. మొదటి నెంబరు తీసుకోవాలి అయితే మరి వేగంగా వెళ్తారు కదా! మొత్తం బ్రాహ్మణ పరివారం అందరూ మొదటిసారిగా వచ్చిన మీ అందరికీ చాలా - చాలా - చాలా శుభాకాంక్షలు ఇస్తున్నారు. మంచిది. భారతదేశీయులు కూర్చున్నారు. వారు నిల్చోండి. భారతదేశం మహాన్ దేశం అయితే భారతవాసీయులు కూడా మహాన్ ఆత్మలు. భారతదేశం అంటే బాబాకి ప్రేమ అందువలన భారతదేశంలోనే వచ్చారు. విదేశంలో రాలేదు, భారతదేశంలోనే వచ్చారు. కానీ విదేశీయులు, భారతదేశవాసీయులని మేల్కోల్పేటందుకు నిమిత్తం అవుతారు. భారతదేశీయులు అయితే అవకాశం తీసుకోవటంలో తెలివైనవారు. డబల్ విదేశీయుల మిలనంలో కూడా ఎంతమంది భారతవాసీయులు వచ్చారో చూడండి? అందువలనే ఇప్పుడు భారతవాసీయుల మిలనంలో డబల్ విదేశీయులకి కూడా ఆహ్వానం ఉంది. స్వాగతం. డబల్ విదేశీయులు తెలివైనవారు. అక్కడికి వెళ్తూనే ముందుగానే టికెట్ కొరకు ధనం జమ చేసుకుంటారు. మధువనం అంటే కూడా ప్రేమ కదా! మధువనం లేదా భారతదేశం అంటే మాకు ప్రేమ అంటారు ఎందువలన? ఎందుకంటే వాస్తవానికి మీరందరూ భారతవాసీయులు. సేవ కారణంగా విదేశానికి వెళ్ళారు. ఒకవేళ మీరు ఒకప్పుడు భారతవాసీయులు కాకపోతే భారతదేశ చరిత్రతో కూడా మీకు ప్రేమ ఉండదు. భారతదేశ సంస్కృతితో కూడా ప్రేమ ఉండదు. కానీ మీకు ప్రేమ ఉంది అంటే మీరు భారతవాసీయులే. కేవలం విశ్వసేవార్ధం అక్కడికి వెళ్ళారు. విశ్వసేవార్ధం వేర్వేరు స్థానానికి వెళ్ళారు. భాషలు కూడా ఎన్ని ఉన్నాయో చూడండి. భారతదేశీయులు సేవ చేయాలంటే ఆ భాషలు నేర్చుకోవాల్సి ఉంటుంది. అందువలన సేవ కొరకే మీకు అక్కడ జన్మ లభించింది. ఆదిలో అనగా సత్యయుగంలో భారతదేశంలోనే ఉండేవారు, మధ్యలో కూడా భారతదేశంలోనే ఉండేవారు ఇప్పుడు కొద్ది సమయం కొరకు సేవ కొరకు విదేశం వెళ్ళారు. మేము భారతీయులమే అనే నషా ఉంది కదా! సంతోషం ఉంది కదా! ఒకప్పుడు భారతీయులే, ఇప్పుడు మరియు ఇక ముందు కూడా భారతవాసీయులే. ప్రతీ కల్పంలో అవుతారు. మంచిది.

(పాండవభవనంలో చాలామంది కూర్చున్నారు, జ్ఞాన సరోవరం, శాంతివనం అన్ని చోట్ల కూర్చుని వింటున్నారు) విజ్ఞానం యొక్క లాభాన్ని మీరు తీసుకుంటున్నారు. విజ్ఞానం మీ కొరకే తయారయ్యింది. స్థాపన యొక్క పాత్రకి కొద్ది సమయం ముందు నుండే విజ్ఞానం యొక్క అవిష్కరణలు తీవ్రతరం అయ్యాయి. ప్రజలు విజ్ఞానం నుండి లాభం తీసుకున్నా, నష్టం తీసుకున్నా కానీ మీరు మాత్రం లాభమే తీసుకుంటున్నారు.కదా! అందువలన బాప్‌దాదా, విజ్ఞాన సాధనాలను ఇచ్చే వారికి కూడా శుభాకాంక్షలు చెప్తున్నారు. క్రింద కూడా విశ్రాంతిగా వింటున్నారు. విదేశాలలో కూడా కొంతమంది వింటున్నారు. మోహినీ అక్కయ్య (న్యూయర్క్) మరియు చందూ అక్కయ్య కూడా వింటున్నారు. మంచిది. ఏది వచ్చినా కానీ అంటే శారీరకరోగం వచ్చినా, సేవకి అవకాశం వచ్చినా రెండింటినీ తమ శక్తి ద్వారా దాటి విజయీ అవుతున్నారు. శారీరక రోగం అనేది కూడా ఒక పరీక్ష ఇతర పరీక్షలలో ఎలా అయితే పాస్ అవుతున్నారో ఇది కూడా ఒక పరీక్ష, దీనిలో

Created by Universal Document Converter

కూడా పాస్ అవుతూ ఉన్నారు మరియు సహజంగా పాస్ అవుతున్నారు. మదువన నివాసీయులు అందరికీ అంటే బాప్‌దాదా శాంతివనం వారిని, హాస్పిటల్ వారిని, ఇక్కడ ఆబూ నివాసీయులను, జ్ఞానసరోవర్ నివాసీయులను అందరినీ మధువన నివాసీయులు అంటారు. ఇక్కడ మంచి పుణ్యాన్ని జమ చేసుకున్నారు. ఇతరులకి అవకాశం ఇచ్చారు. అవకాశం ఇవ్వటం కూడా మీకు పుణ్యఖాలో జమ అయిపోయింది. విశ్రాంతిగా కూర్చుని వింటున్నారు. ఎవరైతే క్రింద కూర్చుని వింటున్నారో వారికి బాప్‌దాదా కూడా మొదట స్మృతి చేస్తున్నారు. వారితో పాటు వెనువెంట ఎవరైతే విదేశంలో వింటున్నారో వారిని, ఎవరైతే దూరంగా కూర్చుని వింటున్నారో వారిని, భారతదేశంలో అయినా, విదేశంలో అయినా మొదట వారిని స్మృతి చేస్తున్నారు. మరియు వెనువెంట పిల్లలందరు ఎవరైతే కార్డులు, పత్రాలు పంపించారో వారందరి పత్రాలు, కార్డులు, మనస్సు యొక్క సమాచారం, సేవ యొక్క సమాచారం, ధైర్యం యొక్క సమాచారం అన్నీ బాప్‌దాదా దగ్గరికీ చేరుకున్నాయి. మరియు రిటన్‌లో బాప్‌దాదా ఒక్కొక్క పిల్లవానికి పేరు. పేరున మనస్సులో చాలా, చాలా ప్రియస్మృతులు ఇస్తున్నారు. చాలా ప్రేమతో ఉత్తరం వ్రాస్తున్నారు. ఎంత ఖర్చు చేస్తున్నారు! ఎంత గొప్ప కార్డులు పంపిస్తున్నారు! కానీ బాప్‌దాదా ఖర్చు చూడటంలేదు, వారి యొక్క ప్రేమ చూస్తున్నారు. ప్రేమ ముందు గొప్ప వస్తువు ఏదీ లేదు. మంచిది.

(హాస్పిటల్‌కి నిమిత్తమైన వారు కూడా వచ్చారు) మంచిది, ఈ హాస్పటల్ కూడా విశ్వంలో ధ్వని వ్యాపింపచేయడానికి మంచి సాధనం. ఎందుకంటే దీనిలో డబల్ లాభం లభిస్తుంది. ఒకటి శరీరానికి మరియు రెండు, ఆత్మకి కూడా లాభం లభిస్తుంది. అందువలన బాప్‌దాదా హాస్పిటల్‌లో ఎవరైతే నిమిత్తంగా లేక సేవాధారిగా ఉన్నారో వారందరికీ విశేష సేవ యొక్క శుభాకాంక్షలు చేస్తున్నారు. ఇది పేరుకి హాస్పిటల్ కానీ ఆత్మలను బాబాతో కలపడానికి సాధనం. హాస్పటల్ అనే పేరుతో సహజంగా అందరు వస్తున్నారు. అందరు మంచిగా నడుస్తున్నారు కదా! ఎక్కడ హాస్పిటల్స్ ఉన్నాయో అవన్నీ మంచిగా నడుస్తున్నాయి కదా! బొంబాయి హాస్పిటల్ మంచిగా నడుస్తుందా? గ్లోబల్ హాస్పిటల్ యొక్క పేరు అయితే ప్రసిద్ధం అయిపోయింది. చాలా మంచిది, శుభాకాంక్షలు. విదేశం యొక్క పాత అన్నయ్యలు, అక్కయ్యలతో–ఆదిరత్నాలు కదా! విదేశీ సేవ యొక్క ఆదిరత్నాలు చాలా మంచి సేవాధారులు అని బాప్‌దాదాకి కూడా సంతోషం ఉంటుంది. అలసిపోనివారు మరియు ముందుకు వెళ్ళేవారు కూడా! (25 సంవత్సరాల నుంచి జ్ఞానంలో ఉన్నవారు కూర్చున్నారు) పెద్దగా చేతులు ఎత్తండి! మంచిది.

అమరభవ యొక్క వరదానీలు. జన్మ నుండే అమరం యొక్క వరదానం లభించింది. అమరంగా ఉన్నారు, అమరంగా ఉంటారు. మంచిది! అందరికీ మిలనం జరిగిందా లేక ఎవరైనా ఉండిపోయారా?

సింద్ దేశ గ్రూప్ ఉండిపోయింది, సింధు గ్రూప్ ఇప్పుడు బ్రాహ్మణ గ్రూప్ అయిపోయింది. ఇప్పుడు మిమ్మల్ని మీరు సింధువుగా భావిస్తున్నారా లేక బ్రాహ్మణులుగా భావిస్తున్నారా? ఏమని భావిస్తున్నారా? కానీ ఎక్కడ నుండి బ్రహ్మబాబా వచ్చారో అక్కడివాళ్ళము మేము అనే నషా అయితే ఉంది. ఈ నషా మంచిదే కానీ ఇప్పుడు బ్రాహ్మణ పరివారం యొక్క విశేష సేవాధారి ఆత్మలు. సేవాధారులు కదా? మొత్తం గ్రూప్‌కి సేవ యొక్క కోరిక ఉంది అని బాప్‌దాదాకి తెలుసు. మరియు నెమ్మది నెమ్మదిగా సింధు గ్రూప్‌ని పెంచుతున్నారు, పెరుగుతూనే ఉంటుంది.

Created by Universal Document Converter

అందువలనే అందరికీ డబల్ శుభాకాంక్షలు. 1. సింధు వారిగా అయినందుకు మరియు 2. బ్రాహ్మణ జీవితం యొక్క శుభాకాంక్షలు. అందరు పక్కాగా ఉన్నారా! బాప్‌దాదా చూసి సంతోషిస్తున్నారు. మంచిది!

చూడండి! డబల్ విదేశీయులు ఎంత సేవాధారులో మీ కారణంగా అందరికీ శుభాకాంక్షలు లభిస్తున్నాయి. బాప్‌దాదాకి కూడా డబల్ విదేశీయులపై ఎక్కువ ప్రేమ కాదు కానీ విశేషమైన ప్రేమ ఉంది. ఎందుకు ఉంది? ఎందుకంటే ఎవరైతే డబల్‌విదేశీ ఆత్మలు సేవకి నిమిత్తం అయ్యారో వారు విశ్వం యొక్క కోన, కోనలో బాబా యొక్క సందేశం అందించడానికి నిమిత్తం అయ్యారు. లేకపోతే నలువైపుల విదేశీ ఆత్మలు దాహంతో ఉండిపోతారు. ఇప్పుడు ఇక బాబాకి విదేశంలో ఎందుకు సందేశం ఇవ్వలేదు భారతదేశంలో ఎందుకు వచ్చారు అనే నింద రాదు. బాబా యొక్క నింద తొలగించడానికి నిమిత్తంగా అయ్యారు. ఏ దేశం సందేశం అందకుండా మిగిలిపోకూడదు. అని జానకిదాదీకి చాలా ఉత్సాహం ఉంది. బాబాపై నిందని తొలగిస్తారు కదా! కానీ సహయోగులను చాలా అలసింపచేస్తున్నారు. అలసిపోతున్నారు. కదా! జయంతి అక్కయ్య అలసిపోతున్నారా? కానీ ఈ అలసటలో కూడా ఆనందం నిండి ఉంటుంది. మొదట మాటి మాటికి ఇది ఏమిటి అనిపిస్తుంది కానీ మరలా ఉపన్యాసం చెప్పినప్పుడు ఆశీర్వాదాలు రాగానే ముఖం మారిపోతుంది కదా! మంచిది, ఇద్దరి దాదీలలో ఉత్సాహ, ఉల్లాసాలను పెంచే విశేషత ఉంది. వీరు శాంతిగా కూర్చుని ఉండలేరు. ఇప్పుడు సేవ అయితే ఉంది కదా? ఇప్పుడు భారతదేశం మరియు, విదేశం యొక్క ప్రపంచపటం తీసుకుని ఒక్కొక్క స్థానంలో లైట్ పెడుతూ వెళ్తే ఇప్పుడు మిగిలి ఉన్న స్థానాలు కనిపిస్తాయి. అందువలన బాప్‌దాదా సంతోషిస్తున్నారు మరియు ఎక్కువ అలసిపోకండి అని కూడా చెప్తున్నారు. ఇప్పుడు సేవలో అందరు సంతోషంగా ఉన్నారు కదా! ఈ కుమారీలు కూడా టీచర్‌గా అవుతారు కదా! టీచర్స్ అయితే టీచర్స్ కానీ టీచర్‌గా కానివారు టీచర్‌గా అయ్యి ఏదొక సెంటర్ సంభాళిస్తారు కదా! సహయోగులుగా అవుతారు కదా! డబల్ విదేశీ పిల్లలకు రెండు పనులు చేసే అభ్యాసం ఉంది. ఉద్యోగం కూడా చేస్తారు, సెంటర్ కూడా సంభాళిస్తారు అందువలన బాప్‌దాదా యొక్క డబల్ శుభాకాంక్షలు. మంచిది.

**నలువైపుల ఉన్న అతి స్నేహి అతి సమీప ఆత్మలకి, సదా ఆది కాలం నుండి ఇప్పటివరకు రాయల్టీ యొక్క అధికారులను, సదా మీ యొక్క ముఖం మరియు నడవడిక ద్వారా పవిత్రత యొక్క మెరుపు చూపించే వారికి, సదా స్వయాన్ని సేవ మరియు స్మృతిలో తీవ్ర పురుషార్థం ద్వారా నెంబర్‌వన్‌గా తయారు చేసుకునే వారికి బాబా సమానంగా సర్వశక్తి, సర్వ గుణ సంపన్న స్వరూపంగా ఉండేవారికి ఈ విధంగా అన్ని వైపుల ఉన్న ప్రతి పిల్లవానికి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# బ్రాహ్మణ జీవితానికి పునాది మరియు సఫలతకి ఆధారం - నిశ్చయబుద్ధి .... 14-11-02

ఈరోజు సమర్థుడైన బాబా తన యొక్క సమర్థులైన పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక్క పిల్లవాడు సమర్థంగా అయ్యి బాబా సమానంగా అయ్యే శ్రేష్ఠ పురుషార్థంలో నిమగ్నమై ఉన్నారు. పిల్లల యొక్క ఈ సంలగ్నతని చూసి బాప్‌దాదా కూడా హర్షిస్తూ ఉన్నారు. పిల్లల యొక్క ఈ ధృడ సంకల్పం బాప్‌దాదాకి కూడా ఇష్టమనిపిస్తుంది. బాప్‌దాదా అయితే పిల్లలకి ఇదే చెప్తున్నారు - మీరు బాబా కంటే కూడా ముందుకి వెళ్ళగలరు ఎందుకంటే స్మృతిచిహ్న రూపంలో కూడా బాబాకి సింగిల్ పూజ జరుగుతుంది, పిల్లలైన మీకు డబల్ రూపంలో పూజ జరుగుతుంది. మీరు బాప్‌దాదా యొక్క శిరోకిరీటాలు. బాప్‌దాదా పిల్లల యొక్క స్వమానాన్ని చూసి సదా అనుకుంటారు - ఓహో శ్రేష్ఠ స్వమానధారి, స్వరాజ్యాధికారి పిల్లలూ ఓహో!! ప్రతి ఒక్క పిల్లవాని యొక్క విశేషత బాబాకి ప్రతి ఒక్కరి మస్తకంలో మెరుస్తూ కనిపిస్తుంది. మీరు కూడా మీ విశేషతను తెలుసుకుని విశ్వసేవలో ఉపయోగిస్తూ వెళ్ళండి. నేను బాబాకి ప్రియంగా మరియు పరివారానికి ప్రియంగా ఎంత వరకు అయ్యాను? అని పరిశీలించుకోండి. ఎందుకంటే సంగమయుగంలో బాబా బ్రాహ్మణ పరివారాన్ని రచిస్తారు. అందువలన మీరు బాబాకి ప్రియంగా మరియు పరివారానికి కూడా ప్రియంగా అవ్వటం అవసరం. ఈరోజు బాప్‌దాదా పిల్లలందరి యొక్క బ్రాహ్మణజీవితం యొక్క పునాదిని చూశారు.

బ్రాహ్మణ జీవితానికి పునాది - నిశ్చయబుద్ధి అందువలన ఎక్కడైతే నిశ్చయం ఉంటుందో అక్కడ ప్రతి సంకల్పంలో, ప్రతి కార్యంలో విజయం తప్పక లభించే ఉంటుంది. సఫలత జన్మసిద్ధ అధికార రూపంలో స్వతహాగా మరియు సహజంగా ప్రాప్తిస్తుంది. జన్మసిద్ధ అధికారం కొరకు శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. సఫలత బ్రాహ్మణ జీవితానికి కంఠహారం. బ్రాహ్మణ జీవితమే సఫలతా స్వరూపం. సఫలత లభిస్తుందా? లేదా? అనే ప్రశ్న బ్రాహ్మణ జీవితంలో లేనే లేదు. నిశ్చయబుద్ధి ఆత్మలు సదా బాబాతో కంబైండ్‌గా ఉంటారు కనుక ఎక్కడ బాబా ఉంటారో అక్కడ సఫలత సదా లభిస్తుంది. కనుక సదా పరిశీలించుకోండి - సఫలతా స్వరూపంగా ఎంత వరకు అయ్యాను? అని. ఒకవేళ సఫలతలో శాతం వస్తుంది అంటే దానిని కారణం ఏమిటంటే నిశ్చయంలో శాతం ఉన్నట్లే. కేవలం బాబాపై నిశ్చయం ఉంది అనేది చాలా మంచిది.

నిశ్చయం అనేది - బాబాపై, స్వయంపై, డ్రామాపై మరియు వెనువెంట పరివారంపై నిశ్చయం ఉండాలి. ఈ నాలుగు విషయాల యొక్క నిశ్చయం ఆధారంగా సఫలత సహజంగా మరియు స్వతహాగా లభిస్తుంది. బాబాపై నిశ్చయం అయితే పిల్లలందరికీ ఉంది కనుకనే ఇక్కడికి వచ్చారు. బాబాకి కూడా మీ అందరిపై నిశ్చయం ఉంది కనుకనే తన వారిగా చేసుకున్నారు కానీ బ్రాహ్మణ జీవితంలో సంపన్నంగా మరియు సంపూర్ణంగా అయ్యేటందుకు స్వయంపై నిశ్చయం కూడా చాలా అవసరం. బాప్‌దాదా ద్వారా లభించిన శ్రేష్ఠ ఆత్మ యొక్క స్వమానం సదా స్మృతిలో ఉండాలి - నేను పరమాత్మ ద్వారా స్వమానధారి శ్రేష్ఠ ఆత్మను. సాధారణ ఆత్మలు కాదు, పరమాత్మ స్వమానధారి ఆత్మలు. ప్రతి సంకల్పంలో, ప్రతి కర్మలో స్వమానం ఉన్నప్పుడు సఫలత తప్పకుండా లభిస్తుంది. సాధారణ కర్మ చేసే ఆత్మను కాదు, స్వమానధారి ఆత్మను. ప్రతి కర్మలో స్వమానం

Created by Universal Document Converter

అనేది సహజంగా సఫలతలను ఇప్పిస్తుంది. కనుక స్వయంపై నిశ్చయబుద్ధికి గుర్తు - సఫలత లేదా విజయం. అదేవిధంగా బాబాపై అయితే నిశ్చయం ఫక్కాగా ఉంది. వారి యొక్క విశేషత నిరంతరం నేను బాబా వాడిని మరియు బాబా నావాడు ఇదే నిరంతర విజయానికి ఆధారం. నా బాబా అంటారు. కేవలం బాబా కాదు, నా బాబా అంటే నాది అనుకున్నప్పుడు అధికారం ఉంటుంది. నా బాబా అనే నిశ్చయబుద్ధి ఆత్మ సఫలతకి. విజయానికి అధికారి అవుతుంది. అలాగే డ్రామాపై కూడా పూర్తి నిశ్చయం ఉండాలి.డ్రామాలో సఫలత మరియు సమస్య రెండు విషయాలూ ఉంటాయి. కానీ సమస్య సమయంలో నిశ్చయబుద్ధి అయిన వారు సమాధాన స్వరూపంలో ఉంటారు. సమస్యని సెకనులో సమాధాన స్వరూపం ద్వారా పరివర్తన చేయాలి. సమస్య యొక్క పని రావటం, నిశ్చయబుద్ధి ఆత్మ యొక్క పని సమాధాన స్వరూపం ద్వారా సమస్యని పరివర్తన చేయటం. ఎందుకు? బ్రాహ్మణ ఆత్మగా జన్మ తీసుకుంటూనే మాయతో ప్రతిజ్ఞ చేశారు. చేశారా లేక మేము మాయాజీత్‌గా అవ్వాలి అనేది మర్చిపోయారా? సమస్య యొక్క స్వరూపమే మాయ స్వరూపం. ప్రతిజ్ఞ చేసినప్పుడు మాయ ఎదుర్కొంటుంది కదా! అది రకరకాల సమస్యల రూపంలో మీ ప్రతిజ్ఞను పూర్తి చేయడానికి వస్తుంది. మీరు నిశ్చయబుద్ధి విజయీ స్వరూపంతో దాటాలి. ఎందుకు? క్రొత్తదేమీ కాదు. ఎన్నిసార్లు విజయీగా అయ్యారు? ఇప్పుడు సంగమయుగంలో ఒకసారే విజయీగా అయ్యారా లేక అనేకసార్లు విజయీగా అయిన దానిని రిపీట్ చేస్తున్నారా? కనుక సమస్య మీకు క్రొత్తదేమీ కాదు. అనేకసార్లు విజయీ అయ్యారు, ఇప్పుడు అవుతున్నారు మరియు ఇక ముందు కూడా అవుతారు. ఇది డ్రామాపై నిశ్చయబుద్ధి విజయీగా అవ్వటం. మరియు బ్రాహ్మణ పరివారంపై నిశ్చయం ఉండాలి. ఎందుకు?బ్రాహ్మణ పరివారం అంటే అర్థమే సంగటన, చిన్న పరివారం కాదు, బ్రహ్మాబాబా యొక్క బ్రాహ్మణ పరివారం అన్ని పరివారాల కంటే శ్రేష్టమైనది మరియు పెద్దది. కనుక పరివారం మధ్యలో, పరివారం పట్ల ప్రేమను నిలుపుకోవటంలో కూడా విజయీగా అవ్వాలి. బాబా నా వాడు, నేను బాబా వాడిని, నాకు బాబాతో పని ఉంది, పరివారంతో పని ఏమిటి అని భావించకూడదు. కానీ ఇది కూడా నిశ్చయం యొక్క విశేషత. నాలుగు విషయాలపై నిశ్చయం ఉంటే విజయం తప్పకుండా లభిస్తుంది. పరివారం కూడా అందరినీ కొన్ని, కొన్ని విషయాలలో గట్టిగా చేస్తారు. పరివారంలో ఇదే స్మృతిలో ఉండాలి - అందరు తమ, తమ నెంబర్ అనుసరించి ధారణా స్వరూపులు అని. వెరైటీగా ఉంటారు. దీనికి స్మృతిచిహ్నంగానే 108 మాల తయారవుతుంది. ఆలోచించండి - ఎక్కడ మొదటినెంబర్ మరియు ఎక్కడ 108 నెంబర్ ఎందుకు ఇలా తయారయ్యింది? అందరు మొదటి నెంబర్‌గా ఎందుకు అవ్వలేదు? 16 వేలు ఎందుకు తయారయ్యింది? కారణం ఏమిటి? వెరైటీ (రకరకాల) సంస్కారాలను అర్థం చేసుకుని జ్ఞానస్వరూపులుగా అయ్యి నడుచుకోవాలి, నిలుపుకోవాలి ఇదే విజయీస్థితి. నడవలసే ఉంటుంది. పరివారాన్ని వదిలి ఎక్కడికి వెళ్తారు? మాకు ఇంత పెద్ద పరివారం ఉంది అనే నషా ఉంది కదా! కనుక ఇంత పెద్ద పరివారంలో విశాల హృదయంతో ప్రతి ఒక్కరి సంస్కారాలను తెలుసుకుని నడవాలి, నిర్మాణంగా అయ్యి నడవాలి, శుభభావన, శుభకామన యొక్క వృత్తితో నడవాలి .... ఇదే పరివారంపై నిశ్చయబుద్ధి యొక్క విజయానికి గుర్తు. అందరు విజయీలే కదా ?డబల్ విదేశీయులు విజయీలేనా? చేతులైతే చాలా మంచిగా ఊపుతున్నారు. చాలా మంచిది. బాప్‌దాదాకి ఆనందంగా ఉంది. మంచిది - టీచర్స్ విజయీలేనా? లేక కొద్ది, కొద్దిగా అవుతున్నారా? ఏమి

Created by Universal Document Converter

చేయము, ఇది జరగటం లేదు అంటున్నారా? ఎలా అనేదానికి బదులు ఇలా అనే శబ్దాన్ని ఉపయోగించండి. ఎలా చేయము అని కాదు, ఇలా చేయాలి అనండి. 21 జన్మలు పరివారంతో సంబంధం ఉంటుంది. కనుక ఎవరైతే పరివారం విషయంలో పాస్ అవుతారో వారు అన్నింటిలో పాస్ అవుతారు. నాలుగు విషయాల యొక్క నిశ్చయం పరిశీలించుకోండి ఎందుకంటే ప్రభు ప్రియంగా అవ్వటంతో పాటు పరివారానికి కూడా ఇష్టమైన వారిగా అవ్వటం చాలా అవసరం. ఈ నాలుగు విషయాల యొక్క నిశ్చయం ఆధారంగానే నెంబర్ లభిస్తుంది.

నేను బాబా వాడిని, బాబా నావాడు అంతే అయిపోయింది అంటే ఇలా కుదరదు. నా బాబా అని చాలా మంచిగా అంటున్నారు సదా ఈ నిశ్చయంలో స్థిరంగా కూడా ఉన్నారు కానీ ఇంకో మూడు కూడా ఉన్నాయి. నాలుగూ అవసరం అని టీచర్స్ భావిస్తున్నారా? లేక మూడు అవసరం ఒకటి అవసరం లేదు అని భావిస్తున్నారా? ఎవరైతే నాలుగు నిశ్చయాలు అవసరం అని భావిస్తున్నారో వారు ఒక చేయి ఎత్తండి అందరికీ లేదు. నిలుపుకోవటం కష్టం కాదు కదా? చాలా మంచిది. ఒకవేళ అందరు మనస్సుతో చేతులు ఎత్తితే అందరు పాస్ అయిపోయినట్లే.

చూడండి – ఎక్కడెక్కడి నుండో వచ్చి అందరు మధువనంలో రకరకాల దేశాల యొక్క కొమ్మలన్నీ ఒక వృక్షంగా అవుతున్నాయి. మధువనంలో మేము ఢిల్లీ వారము, కర్ణాటక వారము, గుజరాత్ వారము అని స్మృతి ఉంటుందా? అందరు మధుబన్ నివాసీయులే. ఒకే వృక్షంగా అయ్యారు కదా! అందరు ఈ సమయంలో మధుబన్ నివాసీయులా లేక తమ తమ దేశం యొక్క నివాసీయులా? ఏమని భావిస్తున్నారు? మధుబన్ నివాసీయులేనా? అందరు మధుబన్ నివాసీయులే చాలా మంచిది. అలాగే ప్రతి బ్రాహ్మణాత్మ యొక్క స్థిరమైన ఎడ్రస్ కూడా మధువనమే. మీ స్థిరమైన ఎడ్రస్ ఏమిటి? బాంబే, ఢిల్లీయా? పంజాబా? మధువనం కదా? అవి అయితే సేవ కోసం సేవా కేంద్రాలకు పంపారు. అవి సేవాస్థానాలు మీ అందరి ఇల్లు మధువనం. చివరికి రక్షణ కూడా ఎక్కడ లభిస్తుంది? మధువనంలోనే లభిస్తుంది. అందువలనే పెద్ద, పెద్ద స్థానాలు తయారు చేస్తున్నారు కదా! అందరి యొక్క లక్ష్యం బాబా సమానంగా అవ్వాలి అని. కనుక మొత్తం రోజంతటిలో మనస్సు యొక్క వ్యాయామం చేయండి. శరీరం యొక్క వ్యాయామం అయితే శారీరక ఆరోగ్యం కోసం చేస్తున్నారు, అది చేస్తూ ఉండండి ఎందుకంటే ఈ రోజుల్లో మందుల కంటే వ్యాయామం చాలా అవసరం. అది చేయండి సమయానికి ఎక్కువగా చేయండి అలా అని సేవ సమయంలో వ్యాయామం చేస్తూ ఉండకండి. మిగిలిన సమయంలో వ్యాయామం చేయటం మంచిది. కానీ వెనువెంట మనస్సు యొక్క వ్యాయామం కూడా మాటి మాటికి చేయండి. బాబా సమానంగా అవ్వాలంటే – 1. నిరాకారిగా అవ్వాలి 2. అవ్యక్త ఫరిస్తాగా అవ్వాలి. ఎప్పుడు సమయం లభించినా సెకనులో బాబా సమానంగా నిరాకారి స్థితిలో స్థితులవ్వండి. బాబా సమానంగా అవ్వాలంటే నిరాకారి స్థితిలో బాబా సమానంగా అవ్వాలి.

కార్యం చేస్తూ ఫరిస్తాగా అయ్యి కర్మ చేయండి. ఫరిస్తా అంటే డబల్ లైట్. కార్యం యొక్క బరువు ఉండకూడదు. కార్యం యొక్క బరువు అవ్యక్త ఫరిస్తాగా అవ్వనివ్వదు. కనుక మధ్యమధ్యలో నిరాకారి మరియు ఫరిస్తా రూపం యొక్క మనస్సు యొక్క వ్యాయామం చేస్తే అలసట ఉండదు. ఎలా అయితే బ్రహ్మబాబాని సాకార రూపంలో చూసారు కదా – డబల్ లైట్‌గా ఉండేవారు. సేవ యొక్క బరువు కూడా ఉండేది కాదు. అవ్యక్త ఫరిస్తా రూపంలో ఉండే వారు. ఇలా అవ్వటం

Created by Universal Document Converter

ద్వారా సహజంగా బాబా సమానంగా అయిపోతారు. ఆత్మ నిరాకారి కనుక నిరాకారి స్థితిలో స్థితిలో స్థితులవ్వటం ద్వారా నిరాకారి బాబా యొక్క స్మృతి సహజంగా బాబా సమానంగా చేస్తుంది. ఇప్పుడిప్పుడే ఒక సెకనులో నిరాకారి స్థితిలో స్థితులవ్వగలుగుతున్నారా? (బాప్‌దాదా డ్రిల్ చేయించారు) ఈ అభ్యాసం మరియు ధ్యాస నడుస్తూ తిరుగుతూ, కర్మ చేస్తూ మధ్యమధ్యలో చేస్తూ ఉండాలి. ఈ అభ్యాసం మనసాసేవ చేయటంలో కూడా సహయోగం చేస్తుంది మరియు శక్తిశాలి యోగస్థితిలో కూడా చాలా సహాయం లభిస్తుంది. మంచిది.

ఇప్పుడు డబల్ విదేశీయులు నిల్చోండి – డబల్ విదేశీయులకు ఈ సీజన్‌లో కారణంగా అయిన అకారణంగా అయినా అన్ని గ్రూప్‌లలో అవకాశం లభించింది. ప్రతి గ్రూప్‌లో రావచ్చు అవకాశం ఉంది. ఇది భాగ్యం కదా డబల్ భాగ్యం లభించింది. ఈ గ్రూప్‌లో కూడా కొంతమంది మొదటి సారి వచ్చారు, కొంతమంది ఇంతకుముందు వచ్చినవారు కూడా వచ్చారు. బాప్‌దాదా యొక్క దృష్టి విదేశీయులపై ఎక్కువగా ఉంది. మీకు బాబాపై ఎంత ప్రేమ ఉంటుందో అంత బాబాకి మీపై కోటిరెట్లు ఎక్కువ ప్రేమ ఉంటుంది. కోటిరెట్లు ప్రేమ ఉందా? మీకు కూడా మనస్సు యొక్క ప్రేమ ఉంది కనుకనే బాబా దగ్గరికి చేరుకున్నారు. డబల్ విదేశీయులు బ్రాహ్మణ పరివారం యొక్క శృంగారం. విశేషమైన శృంగారం. ప్రతి దేశంలో బాప్‌దాదా చూస్తున్నారు – స్మృతిలో కూర్చున్నారు, వింటున్నారు అంటే స్మృతిలో కూర్చున్నట్లే కదా! చాలా మంచిది!

**టీచర్స్‌తో** – టీచర్స్ యొక్క గుంపు కూడా చాలా పెద్దది. బాప్‌దాదా టీచర్స్‌కి ఒక టైటిల్ ఇస్తున్నారు. ఏమి టైటిల్ ఇస్తున్నారు? అందరు స్నేహితులే. డబల్ విదేశీయులు మొదటి స్నేహితులు. వీరికి స్నేహితుని యొక్క సంబంధం ఇష్టంగా అనిపిస్తుంది. టీచర్స్‌ని బాప్‌దాదా యోగ్యమైన టీచర్స్‌ని అందరినీ కాదు ఎవరైతే యోగ్యమైన టీచర్స్ ఉన్నారో వారిని వీరు గురువుతో సమానం అంటారు. ఎలా అయితే పెద్ద పిల్లవాడు తండ్రితో సమానం కదా అలాగే టీచర్స్ కూడా గురువుతో సమానం ఎందుకంటే సదా బాబా యొక్క సేవకి నిమిత్తమై ఉన్నారు. బాబా సమానంగా సేవాధారులుగా ఉంటారు. టీచర్స్‌కి కూడా మురళి వినిపించడానికి బాబా యొక్క సింహాసనం లభిస్తుంది. గురువుకి సింహాసనం కూడా లభిస్తుంది కదా! అందువలనే టీచర్స్ అంటే నిరంతర సేవాధారులు. మనస్సు ద్వారా అయినా, వాచా ద్వారా అయినా, సంబంధ, సంపర్కాల ద్వారా అంటే కర్మణా ద్వారా సదా సేవాధారులుగా ఉండాలి. ఇలా ఉన్నారు కదా! విశ్రాంతి ఇష్టం అనిపించటం లేదు కదా! సేవాధారిగా ఉండాలి. సేవ, సేవ మరియు సేవ ఇలా ఉండాలి.

**సేవలో ఢిల్లీ, ఆగ్రా వారికి అవకాశం లభించింది, వారితో బాప్‌దాదా మాట్లాడుతున్నారు.**

ఆగ్రా వారు సహయోగులు, ఢిల్లీ వారి సేవ చాలా పెద్దది. ఢిల్లీలో స్థాపన యొక్క పునాది పడింది, ఇది చాలా మంచిది. ఇప్పుడు బాబాని ప్రత్యక్షం చేసే పునాది ఎక్కడి నుండి పడుతుంది? ఢిల్లీ నుండియా లేక మహారాష్ట్ర నుండియా? కర్ణాటక నుండియా లేక లండన్ నుండియా? ఎక్కడి నుండి ప్రారంభం అవుతుంది? ఢిల్లీ నుండి ప్రారంభం అవుతుందా? నిరంతర సేవ మరియు తపస్సు చేయండి. సేవ మరియు తపస్సు రెండిటి సమానత ద్వారా ప్రత్యక్షత జరుగుతుంది. ఎలా అయితే సేవ యొక్క డైలాగ్ తయారు చేసారు కదా అదేవిధంగా తపస్య వర్ణన యొక్క డైలాగ్ తయారుచేయండి అప్పుడు ఢిల్లీ, ఢిల్లీ అని అందరు అంటారు. బాబాపై మనస్సు ఉంది కానీ కార్యం చేసి చూపించినప్పుడు బాబా యొక్క మనస్సుకి ఇష్టమైన వారిగా అవుతారు. పొందుపు

Created by Universal Document Converter

చేయాలి కదా? చేస్తారు, తప్పకుండా చేస్తారు. అన్ని గాలిపటాలు బాబా, బాబా అంటూ ఢిల్లీ యొక్క విశేష స్థానానికి చేరుకోవాలి ఈ విధమైన తపస్య చేయండి. దీపపుపురుగులు బాబా, బాబా అంటూ రావాలి అప్పుడే ప్రత్యక్షత అంటారు. ఇక ముందు సంవత్సరం ఇది చేయాలి. ఎన్ని దీపపుపురుగులు బాబా, బాబా అంటూ వచ్చి స్వాహా అయ్యాయి అనే ఫలితం చూపించాలి. మంచిదే కదా! చాలా మంచిది, మాతలు కూడా చాలా మంది వచ్చారు.

**కుమారీలతో** – సగం హాల్‌లో కుమారీలు, కుమారులే ఉన్నారు కుమారీ, కుమారులకు శభాష్. కుమారీ, కుమారులు జ్వాలా రూపంగా అయ్యి ఆత్మలను పావనంగా తయారు చేసేవారు. ఈ రోజుల్లో భ్రమించే కుమారీ, కుమారులను చూసి కుమారీ, కుమారులైన మీకు దయ రావాలి. భ్రమించే వారికి మార్గం చూపించాలి. ఎవరైతే కుమారీ, కుమారులు వచ్చారో వారు ఈ సంవత్సరం ఎవరు ఇతరులను మీ సమానంగా తయారు చేసారో వారు చేతులు ఎత్తండి! ఎవరైతే సేవలో తమ సమానంగా తయారు చేసారో వారు పెద్దగా చేతులు ఎత్తండి! కుమారీలు తమ సమానంగా తయారుచేసారా? మంచి ప్లాన్ తయారు చేస్తున్నారు, హాస్టల్ వారు చేతులు ఎత్తుతున్నారు. ఇప్పుడు సేవ యొక్క ప్రత్యక్షత తీసుకురాలేదు. కుమారీ, కుమారులు సేవ యొక్క ప్రత్యక్షత తీసుకురావాలి. అధర్ కుమారులు కూడా తక్కువ కాదు. అధర్ కుమారులు సేవ యొక్క నవీనత ఏమి చూపిస్తారు? అధర్ కుమారులు విశ్వంలో ప్రతిజ్ఞ చేసి చూపించాలి – మొత్తం కల్పంలో ఏ కార్యం అయితే జరిగిందో దానికి అతీతమైన కార్యం ఇప్పుడు జరుగుతుంది అని. అదర్ కుమారులు కుటుంబంలో ఉంటూ ప్రతిజ్ఞ చేయాలి – ఇద్దరు కలిసి ఉంటూ కూడా స్వప్నంలో కూడా పవిత్రంగానే ఉంటాము వారు అసంభవం అనుకునే దానిని సంభవం చేసి చూపించండి. వారు గడ్డి మరియు నిప్పు కలిసి ఉండటం అసంభవం అని భావిస్తారు. మరియు మీరేమి అంటున్నారు? కలిసి ఉంటూ కూడా పవిత్రంగా ఉంటున్నాము అంటున్నారు. ఇటువంటి ప్రతిజ్ఞ చేస్తున్నారు కదా? బలహీనంగా లేరు కదా! స్వప్నంలో, సంకల్పంలో కూడా రాకూడదు అప్పుడే ప్రతిజ్ఞ చేయగలరు. పెద్ద, పెద్ద మహామండలేశ్వరులు మీ పాదాలపై వంగిపోయే రోజు కూడా వస్తుంది. కానీ ఆవిధంగా సంపన్నంగా అవ్వాలి. అధర్ కుమారల యొక్క సంఖ్య కూడా చాలా ఎక్కువగా ఉంది. బ్రాహ్మణ పరివారం యొక్క శోభ. మంచిది.

ఇప్పుడు ఇక మిగిలిన వారు – భోళానాథ్ యొక్క మధురాతి మధుర మైన మాతలు. ఎంతమంది మాతల యొక్క గుంపు ఉందో చూడండి. చాలా మంచిగా ఉంది. అందరినీ టీ.వి.లో చూపించండి. సైన్స్ సాధనాల ద్వారా లాభం అయితే పొందుతున్నారు. శక్తిసేన శక్తులు విజయీ, విజయీ, విజయీ. బాప్‌దాదా అబలల నుండి శక్తులుగా తయారు చేసారు. ఇప్పుడు మిమ్మల్ని మీరు అబలగా భావించడం లేదు కదా! శక్తులు కదా! శక్తులు కనుకే విజయం లభిస్తుంది.

శక్తులకు విజయానికి గుర్తుగానే శస్త్రాలను చూపించారు. శస్త్రధారి శక్తులు అంటే సర్వశక్తుల యొక్క శక్తులు. కనుక సదా మిమ్మల్ని మీరు సర్వశక్తి స్వరూపంగా అనుభవం చేసుకోండి. సర్వశక్తుల యొక్క సూచకమే మీ యొక్క స్మృతిచిహ్నం. ఇలా ఉన్నారు కదా? అన్ని శక్తులతో శక్తి సంపన్నంగా ఉన్నారా? చాలా మంచిది. విజయీలు సదా విజయీగా ఉంటారు. మంచిది. అందరితో కలుసుకున్నాను కదా ఇప్పుడు ఇక ఎవరు మేము బాబాతో కలవలేదు అని అనరు. అందరితో కలయిక అయిపోయింది.

Created by Universal Document Converter

ఇండోర్ హాస్టల్ కుమారీలతో – ఆత్మలకి 21 కులాల యొక్క ఉద్ధరణ చేసేవారే కుమారీ. ఎన్ని ఆత్మలకి 21 కులాలు మంచిగా చేసారు? సేవ చేస్తున్నారా లేక సేవాధారిగా అవుతున్నారా? మంచిగా తయారవుతున్నారు కదా! ఇప్పుడు కూడా ఏదైనా జరుగుతుంటే మీకు ఆహ్వానం లభిస్తుంది కదా! విశేషాత్మలుగా అయ్యారు కదా! విశేష ఆహ్వానం ద్వారా మిమ్మల్ని పిలుస్తున్నారు. స్వయం కూడా శక్తిరూపంగా అవుతున్నారు మరియు ఇతరులను తయారు చేయటంలో కూడా తెలివైన వారు అయ్యి మెరుపు చూపిస్తున్నారు. మంచిది, శుభాకాంక్షలు.

నలువైపుల ఉన్నటువంటి విజయీరత్నాలకు, సదా నిశ్చయబుద్ధి అయ్యి సహజ సఫలతామూర్తి పిల్లలకు, సదా నా బాబా అనే అధికారం ద్వారా ప్రతి సేవలో సఫలత పొందే సఫలతామూర్తి పిల్లలకు, సదా సమాధాన స్వరూపులకు, సమస్యను పరివర్తన చేసే పరివర్తక ఆత్మలకు, ఈ విధమైన శ్రేష్ఠ పిల్లలకు, సదా బాబాని ప్రత్యక్షం చేసే ప్లాన్‌ని ప్రత్యక్షంలోకి తీసుకువచ్చే పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు మరియు నమస్తే.

## రిటన్ (బదులు ఇవ్వటం) అనే మాటను స్మృతిలో ఉంచుకుని సమానంగా అవ్వండి మరియు రిటన్ జర్ని (తిరుగుప్రయాణం) యొక్క స్మృతి స్వరూపంగా అవ్వండి .... 30–11–02

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్నటువంటి తన యొక్క హృదయ సింహాసనాధికారి, భృకుటి సింహాసనాధికారి, విశ్వం యొక్క రాజ్యసింహాస నాధికారి, స్వరాజ్యాధికారి పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. పరమాత్మ యొక్క హృదయ సింహాసనం మొత్తం కల్పంలో ఇప్పుడే మరియు ప్రియమైన, గారాభమైన పిల్లలకే లభిస్తుంది. భృకుటి యొక్క సింహాసనం అయితే అందరికీ ఉంది, కానీ పరమాత్మ హృదయసింహాసనం బ్రాహ్మణాత్మలకి తప్ప మరెవ్వరికీ లభించదు. ఈ హృదయసింహాసనమే విశ్వం యొక్క సింహాసనాన్ని ఇప్పిస్తుంది. వర్తమాన సమయంలో స్వరాజ్యాధికారిగా అయ్యారు. ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మకి స్వరాజ్యం అనేది కంఠహారం. స్వరాజ్యం మీ యొక్క జన్మసిద్ధ అధికారం. ఇలా స్వయాన్ని ఈ విధమైన స్వరాజ్యాధికారిగా అనుభవం చేసుకుంటున్నారా? మా యొక్క ఈ జన్మసిద్ధ అధికారాన్ని ఎవరూ దొంగిలించలేరు అని మనస్సులో ఇదే ధృఢసంకల్పం ఉంది కదా! వెనువెంట ఈ ఆత్మికనషా కూడా ఉంది – మేము పరమాత్మ యొక్క హృదయసింహాసనాధికారులం అని. మానవ జీవితంలో కూడా, తనువులో అన్ని భాగాల కంటే ఎక్కువగా హృదయమే గొప్పగా మహిమ చేయబడుతుంది. హృదయం ఆగిపోతే జీవితం సమాప్తి అయిపోతుంది. ఆధ్యాత్మిక జీవితంలో కూడా హృదయసింహాసనానికి చాలా గొప్పతనం ఉంది. ఎవరైతే హృదయసింహాసనాధికారి ఆత్మలు ఉన్నారో వారే విశ్వంలో విశేషాత్మగా మహిమ చేయబడుతున్నారు. ఆ ఆత్మలే భక్తాత్మల కొరకు మాలలోని మణులుగా స్మరించబడుతున్నారు. అటువంటి ఆత్మలు కోట్లలో కొద్దిమంది, కొద్దిమందిలో కొద్దిమందిగా మహిమ చేయబడుతున్నారు. వారు ఎవరు? మీరేనా? పాండవులు కూడా ఉన్నారా? మాతలు కూడా ఉన్నారు. (చేతులు ఊపుతున్నారు) కనుక బాబా చెప్తున్నారు – ఓ గారాభమైన పిల్లలూ! అప్పుడప్పుడు హృదయము

Created by Universal Document Converter

సింహాసనాన్ని వదిలేసి దేహ రూపి మట్టిపై మనస్సు ఎందుకు పెడుతున్నారు? దేహం అంటే మట్టి, గారాభమైన పిల్లలు ఎప్పుడు మట్టిలో పాదం పెట్టరు, సదా సింహాసనంపై ఉంటారు లేదా ఒడిలో లేదా అతీంద్రియసుఖం యొక్క ఊయలలో ఊగుతూ ఉంటారు. మీ కొరకు బాప్‌దాదా రకరకాలైన ఊయలలు ఇచ్చారు. అప్పుడప్పుడు సుఖం యొక్క ఊయలలో ఊగండి, అప్పుడప్పుడు సంతోషం యొక్క ఊయలలో ఊగండి, అప్పుడప్పుడు ఆనందమయ ఊయలలో ఊగండి.

ఈరోజు బాప్‌దాదా నషాగా ఊయలలో ఊగేటటువంటి ఈ విధమైన శ్రేష్ఠ పిల్లలను చూస్తున్నారు. ఊగుతూ ఉన్నారా? ఊగుతున్నారా. మట్టిలోకి వెళ్ళటం లేదు కదా! అప్పుడప్పుడు మట్టిలో పాదం పెట్టాలి అని మనస్సులో అనిపిస్తుందా? ఎందుకంటే 63 జన్మల నుండి మట్టిలోనే పాదం పెట్టారు, మట్టితోనే ఆడుకున్నారు. ఇప్పుడైతే మట్టితో ఆడుకోవటం లేదు కదా? అప్పుడప్పుడు మట్టిలోకి పాదం వెళ్ళటం లేదు కదా? అప్పుడప్పుడు వెళ్తుంది. దేహభ్రాంతి వచ్చింది అంటేనే మట్టిలో పాదం పెట్టినట్లు, దేహాభిమానం అనేది చాలా లోతైన మట్టిలో పాదం పెట్టడం. కానీ దేహ భ్రాంతి అంటే శరీర అభిమానం ఇది కూడా మట్టి. సంగమయుగం యొక్క సమయంలో ఎంత ఎక్కువ సమయం హృదయ సింహాసనాధికారిగా అవుతారో, అంతగా సూర్యవంశీ రాజధానిలో మరియు చంద్రవంశంలో కూడా సూర్యవంశం యొక్క రాజ్య వంశంలో ఉంటారు. ఒకవేళ ఇప్పుడు సంగమయుగంలో అప్పుడప్పుడు హృదయ సింహాసనాధికారిగా ఉంటే సూర్యవంశం యొక్క రాయల్ కుటుంబంలో కూడా కొద్ది సమయమే ఉంటారు. సింహాసనం అనేది ఒకరి తర్వాత ఒకరికి ఉంటుంది కానీ సదా రాయల్ కుటుంబంలో, రాజ్యవంశం యొక్క సంబంధంలో ఉంటారు. కనుక సంగమయుగం యొక్క ఆది సమయం నుండి ఇప్పటి వరకు 10 సంవత్సరాలైనా, 50 సంవత్సరాలైనా, 66 సంవత్సరాలైనా కానీ ఎప్పటి నుండి బ్రాహ్మణులుగా అయ్యారో ఆది నుండి ఇప్పటి వరకు ఎంత సమయం హృదయ సింహాసనాధికారిగా, స్వరాజ్య సింహాసనాధికారిగా ఉన్నాను? అని పరిశీలించుకోండి. చాలా కాలం ఉన్నానా, నిరంతరం ఉన్నానా లేక అప్పుడప్పుడు ఉన్నానా? ఎవరైతే పరమాత్మ యొక్క హృదయ సింహాసనాధికారిగా ఉంటారో వారి యొక్క గుర్తు – ప్రత్యక్ష నడవడిక మరియు ముఖం ద్వారా నిశ్చింతాచక్రవర్తిగా కనిపిస్తారు. స్థూల బరువు అయితే తలపై ఉంటుంది కానీ సూక్ష్మ బరువు మనస్సులో ఉంటుంది. వారికి మనస్సులో కూడా ఏ బరువు ఉండదు. చింత ఉంటే బరువు ఉంటుంది, నిశ్చింతగా ఉంటే డబల్‌లైట్‌గా ఉంటారు. ఒకవేళ ఏ విధంగా అయినా సేవ యొక్క బరువు, సంబంధ, సంపర్కాల యొక్క బరువు, స్థూలసేవ యొక్క బరువు, ఆత్మికసేవ యొక్క బరువు కూడా ఉండదు. ఏమౌతుంది, ఎలా అవుతుంది .... సఫలత లభిస్తుందా, లభించదా.. అనే బరువు ఉండదు. ఆలోచించడం, ప్లాన్ తయారు చేయటం ఇది వేరే విషయం, బరువు అనేది వేరే విషయం.

బరువు ఉన్నవారి యొక్క గుర్తు – సదా ముఖంలో కొద్దిగా లేదా చాలా అలసట కనిపిస్తుంది. సేవలో అలసిపోవటం ఇది వేరే విషయం, కానీ అలసట యొక్క గుర్తులు కనిపించడం అనేది బరువుకి గుర్తు. నిశ్చింతాచక్రవర్తి అంటే సోమరితనంలో ఉండి మాకు ఏ చింత లేదు అని అనటం కాదు. సోమరితనం అనేది చాలా మోసం చేస్తుంది. తీవ్ర పురుషార్థానికి మాట అదే మరియు సోమరితనానికి కూడా అదే మాట. తీవ్రపురుషార్థికి, సదా దృఢ నిశ్చయం ఉన్న కారణంగా ప్రతి కార్యం ధైర్యం మరియు బాబా యొక్క సహాయం ద్వారా సఫలత పొందే ఉంటాం అని భావిస్తారు.

Created by Universal Document Converter

మరియు సోమరితనంగా ఉండేవారు కూడా ఇదే మాట మాట్లాడుతారు – అయిపోతుంది, జరిగిపోతుంది, అయిపోయే ఉంది అని. ఏదైనా కార్యం ఉండిపోయిందా ఏమిటి, అన్నీ అయిపోతాయి అంటారు. మాట ఒకటే కానీ రూపాలు వేర్వేరు. వర్తమాన సమయంలో మాయ యొక్క రెండు విశేషమైన రూపాలు పరీక్ష తీసుకుంటున్నాయి, అవి మీకు తెలుసా? తెలుసుకోవటం అయితే తెలుసుకున్నారు. ఒకటి – వ్యర్ధసంకల్పాలు, వికల్పాలు కాదు, వ్యర్ధసంకల్పాలు. రెండవది కూడా చెప్పనా? రెండవది – నేనే రైట్ (నేనే సత్యం) ఏది చేసినా, ఏది చెప్పినా, ఏది ఆలోచించినా... నేనేమి తక్కువ కాదు, నేనే సత్యం. ఇప్పుడు సమయం అనుసరించి బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు – ఒక మాట సదా స్మృతిలో ఉంచుకోండి – బాబా ద్వారా లభించిన సర్వప్రాప్తుల యొక్క, స్నేహం యొక్క, సహయోగం యొక్క రిటన్ (బదులు) ఇవ్వాలి. రిటన్ ఇవ్వటం అంటే సమానంగా అవ్వటం. రెండవది మన యొక్క రిటన్ జర్నీ (తిరుగు ప్రయాణం లేదా యాత్ర) రిటన్ అనే ఒకే మాట స్మృతి ఉంచు కోవాలి. దీని కొరకు చాలా సహజమైన సాధనం – ప్రతి సంకల్పం, మాట మరియు కర్మని బ్రహ్మాబాబాతో పోల్చి చూసుకోండి.

బాబా యొక్క సంకల్పం ఎలా ఉండేది? బాబా యొక్క మాట ఎలా ఉండేది? బాబా యొక్క కర్మ ఎలా ఉండేది? దీనినే తండ్రిని అనుసరించడం అంటారు. అనుసరించడం అయితే సహజమే కదా! క్రొత్తగా ఆలోచించవలసిన, క్రొత్తగా చేయవలసిన అవసరమే లేదు, బాబా ఏదైతే చేసారో అదే చేయండి. సహజమే కదా! టీచర్లు చేతులు ఎత్తండి? అనుసరించడం కష్టమా లేక సహజమా? సహజమే కదా! మొదట పరిశీలించుకోండి, మొదట ఆలోచించి తర్వాత చేయండి, ఆచితూచి మాట్లాడండి అంటారు కదా! ఈ సంవత్సరం టీచర్స్ అందరు, ఇప్పుడు ఇది ఈ సంవత్సరం యొక్క చివరి నెల, ఇప్పుడు ఇక పాత సంవత్సరం వెళ్ళిపోతుంది, క్రొత్తది వస్తుంది. క్రొత్తది వచ్చేముందే ఏమి చేయాలి అనేది తయారు చేసుకోండి. బాబా అడుగుపై అడుగు తప్ప ఇంకే అడుగు వేయకండి, బాబా అడుగుపై అడుగు చేయండి. అడుగుపై అడుగు వేయటం సహజమే కదా! ఇప్పటి నుండి సంకల్పంలో క్రొత్త సంవత్సరం యొక్క ప్లాన్ తయారు చేసుకోండి. ఏవిధంగా అయితే బ్రహ్మాబాబా నిమిత్త భావంతో, నిర్మాణభావంతో ఉండేవారో అదేవిధంగా నిమ్మితభావం మరియు నిర్మాణభావం ఉండాలి. కేవలం నిమిత్తభావమే కాదు, నిమిత్తభావంతో పాటు సంకల్పంలో, మాటలో, ఎవరి యొక్క సంబంధంలో, కర్మలో నిర్మాణంగా ఉండాలి. ఎవరైతే నిర్మాణంగా ఉండరో వారిలో కొద్దిగా అనగా మహాన్ రూపంలో అభిమానం లేకపోయినా, అహంకారం అయితే ఉంటుంది. ఈ అహంకారం కూడా అభిమానం యొక్క అంశం. మరియు మాటలో – సదా నిర్మలభాష, మధురభాష ఉండాలి. సంబంధ, సంపర్కంలో ఆత్మికరూపం యొక్క స్మృతి ఉంటే సదా నిరాకారిగా మరియు నిరహంకారిగా ఉంటారు. బ్రహ్మాబాబా యొక్క చివరి మూడు మాటలు స్మృతి ఉంటున్నాయా? నిరాకారి, నిరహంకారిగా ఎవరైతే ఉంటారో వారే నిర్వికారిగా అవుతారు. మంచిది. బాబాని అనుసరించండి. పక్కా కదా!

గత సంవత్సరం యొక్క ముఖ్య లక్ష్య స్వరూపం యొక్క స్మృతి – ఈ మూడు మాటలే – నిరాకారి, నిర్వికారి మరియు నిరహంకారి. అంశం కూడా ఉండకూడదు. పెద్ద, పెద్ద రూపాలు అయితే సరి అయిపోయాయి కానీ అంశం కూడా ఉండకూడదు ఎందుకంటే అంశమే మోసం చేస్తుంది. ఫాలో ఫాదర్ యొక్క అర్ధం – ఈ మూడు మాటలు సదా స్మృతిలో ఉంచటం. సరేనా!

Created by Universal Document Converter

మంచిది – డబల్ విదేశీయులు నిల్చోండి. మంచి గ్రూపు వచ్చారు. బాప్‌దాదాకి డబల్ విదేశీయుల యొక్క ఒక విషయం గురించి ఆనందంగా ఉంది, ఏ విషయం గురించి ఆనందంగా ఉందో తెలుసా? ఎంత దూరం నుండి, దూరదేశం నుండి వస్తున్నారు కానీ ఈ టర్న్‌లో రండి అని సలహా లభించగానే చేరుకున్నారు కదా! ఏదోక విధంగా ప్రయత్నం చేసి పెద్ద గ్రూప్ చేరుకున్నారు. దాదీ యొక్క డైరెక్షన్ మంచిగా అంగీకరించారు కదా! దీనికి శుభాకాంక్షలు. బాప్‌దాదా ఒక్కొక్కరినీ చూస్తున్నారు, దృష్టి ఇస్తున్నారు. స్టేజ్‌పైనే దృష్టి లభిస్తుంది అని భావించకండి. దూరం నుండి ఇంకా బాగా కనిపిస్తున్నారు. డబల్ విదేశీయులు, “ అలాగే ” అనే పాఠం మంచిగా చదువుకున్నారు. బాప్‌దాదాకి డబల్‌విదేశీయులపై ప్రేమ అయితే ఉండనే ఉంది కానీ గర్వంగా కూడా ఉంది ఎందుకంటే విశ్వం యొక్క కోనకోనలో సందేశం ఇవ్వడానికి డబల్ విదేశీయులే నిమిత్తం అయ్యారు. విదేశంలో ఇప్పుడు ఏదైనా విశేష స్థానం ఉందా, గ్రామ, గ్రామం అయిపోయిందా లేక విశేష స్థానం ఏదైనా ఉందా? కోన – కోన, గ్రామ – గ్రామం, చిన్న స్థానాలు, విశేషస్థానాలు ఏమైనా ఉండిపోయాయా? ఏ స్థానం ఉండిపోయింది? ఈ గ్రూప్ కూడా ఎన్ని దేశాల యొక్క గ్రూప్‌యో చూడండి! లెక్క తీశారా? తీయలేదు. అయినప్పటికీ బాప్‌దాదాకి తెలుసు అనేక భిన్న, భిన్న దేశాలకు మీరు నిమిత్తం అయ్యారు. బాప్‌దాదా సదా చెప్తూనే ఉంటారు – విశ్వకళ్యాణకారి అనే టైటిల్‌ని డబల్‌విదేశీయులే ప్రత్యక్షం చేస్తారు అని. మంచిది. ప్రతి ఒక్కరు తమ, తమ స్థానాలలో తమ యొక్క పురుషార్ధంలో మరియు సేవలో ముందుకు వెళ్తున్నారు మరియు సదా ముందుకు వెళ్తూ ఉంటారు. సఫలతా సితారలు. చాలా మంచిది.

**2. కుమారులతో** – మధువనం యొక్క కుమారులు కూడా ఉన్నారు. కుమారుల యొక్క సంఖ్య ఎంత ఉందో చూడండి? సగం క్లాస్ కుమారులతో ఉంది. కుమారులు ఇప్పుడు సాధారణ కుమారులు కాదు. ఇప్పుడు కుమారుల యొక్క టైటిల్ ఏమిటి? ఏ కుమారులు? బ్రహ్మాకుమారులే కానీ బ్రహ్మాకుమారుల యొక్క విశేషత ఏమిటి? కుమారుల యొక్క విశేషత – సదా ఎక్కడ అశాంతి ఉన్నా దానిలో శాంతి వ్యాపింపచేసే శాంతి దూతలు. మనస్సు యొక్క అశాంతి ఉండకూడదు. బయటి అశాంతి ఉండకూడదు. కుమారుల యొక్క పనియే – కష్టమైన పని చేయటం, హార్డ్‌వర్కర్‌గా ఉంటారు కదా! ఈరోజు అన్నింటికంటే పెద్ద హార్డ్ కంటే హార్డ్ వర్క్ (అతి కష్టమైన పని) – అశాంతిని తొలగించి శాంతిదూత అయ్యి శాంతిని వ్యాపింపచేయటం. అటువంటి కుమారులేనా? అశాంతి యొక్క గుర్తులు ఉండకూడదు. అటువంటి శాంతి దూతలే కదా? విశ్వంలో అశాంతి ఉండకూడదు, మీ యొక్క సంబంధ, సంపర్కంలో కూడా అశాంతి ఉండకూడదు. అగ్ని ఆర్పేవారు ఎక్కడ అగ్ని అంటుకుంటే అక్కడ ఆర్పుతారు కదా! అదేవిధంగా శాంతిదూత యొక్క కార్యం – అశాంతిని శాంతిలోకి మార్చడం. శాంతిదూతలు కదా! పక్కా కదా! పక్కాయేనా? పక్కాయేనా? చాలా మంచిగా అనిపిస్తుంది. బాప్‌దాదా ఇంతమంది కుమారులను చూసి సంతోషిస్తున్నారు. అంతకు ముందు కూడా బాప్‌దాదా ప్లాన్ ఇచ్చారు కదా – ఢిల్లీలో ఎక్కువలో ఎక్కువ కుమారులు ఉన్నారు, గవర్నమెంట్ వారు కుమారులు అంటే గొడవ చేసేవారు అని భావిస్తున్నారు కుమారులతో భయపడుతున్నారు. ఇలా భయపడే గవర్నమెంట్ వారు ప్రతి బ్రహ్మాకుమార్‌ని, శాంతిదూత యొక్క టైటిల్‌తో స్వాగతం చేయాలి. అప్పుడే కుమారులది అద్భుతం అవుతుంది. మొత్తం విశ్వంలో బ్రహ్మాకుమారులు శాంతిదూతలు అని రావాలి. ఢిల్లీలో చేయాలి. చేయాలి కదా – [illegible]

Created by Universal Document Converter

చేస్తారా? ఒక గ్రూప్‌లో ఇంత మంది కుమారలు ఉంటే అన్ని గ్రూప్‌లలో ఎంత మంది ఉంటారు? విశ్వంలో ఎంత మంది ఉంటారు? (సుమారు లక్ష మంది ఉంటారు) కనుక కుమారులు అద్భుతం చేయండి. గవర్నమెంట్ వారికి కుమారుల గురించి ఏదైతే వ్యతిరేఖం ఉందో దానిని మంచిగా చేయండి. కానీ మనస్సులో కూడా అశాంతి ఉండకూడదు. అప్పుడు బోర్డ్ పెట్టుకోవలసిన అవసరం లేదు కానీ కుమారుల ముఖంలో, మస్తకంలో స్వతహాగా వీరు శాంతిదూతలు అని వ్రాసి ఉన్నట్లు అనుభవం అవుతుంది.

**కుమారీలు** నిల్చోండి - కుమారీలు కూడా చాలా మంది ఉన్నారు. ఎవరైతే సెంటర్‌లో ఉంటున్నారో వారు కాకుండా, ఎవరైతే సెంటర్‌లో ఉండటం లేదో వారు నిల్చోండి. ఈ కుమారీల అందరి యొక్క లక్ష్యం ఏమిటి? ఉద్యోగం చేయాలనా లేక విశ్వసేవ చేయాలనా? తలపై కిరీటం పెట్టుకోవాలా లేక బుట్ట పెట్టుకోవాలా? ఏమి పెట్టుకోవాలి? కుమారీలందరు దయా హృదయులుగా అవ్వాలి. విశ్వాత్మల యొక్క కళ్యాణం జరగాలి. కుమారీలకు మహిమ ఉంది - 21 కులాలను ఉద్ధరించేవారు అని. అర్ధకల్పం 21 కులాలు అవుతుంది. అటువంటి కుమారీలేనా? ఎవరైతే 21 కులాల యొక్క ఉద్ధరణ చేస్తారో వారు చేతులు ఎత్తండి! ఒక పరివారం కాదు, 21 పరివారాలను ఉద్ధరించాలి. ఇప్పుడు సమయం సూచన ఇస్తుంది - సమయం కంటే ముందే తయారయిపోండి అని. సమయాన్ని చూస్తూ ఉంటే సమయం గడిచిపోతుంది. అందువలనే లక్ష్యం పెట్టుకోండి - మేమందరం విశ్వకళ్యాణిలం, దయా హృదయుడైన బాబా యొక్క పిల్లలం దయాహృదయులం అని. సరేనా? దయాహృదయులు కదా! ఇప్పుడు ఇంకా దయాహృదయులుగా అవ్వండి. ఇంకా తీవ్రగతిలో అవ్వండి. కుమారీలకైతే చాలా సహజంగా బాబా యొక్క సింహాసనం లభిస్తుంది. క్రొత్త సంవత్సరంలో ఏమి అద్భుతం చేసి చూపిస్తారో చూస్తాను.

**మాతలు** నిల్చోండి - క్లాస్‌లో సగంమంది మాతలు ఉన్నారు. చేతులు ఊపండి, ఈ దృశ్యం బావుంది అనిపిస్తుంది. విదేశీయులలో కూడా మాతలు ఉన్నారు. మాతలు ఏమి అద్భుతం చేస్తారు? మాతలకి ఒక పాట తయారయ్యి ఉంది కదా! ఏమి పాటయో స్మృతి ఉందా? శక్తులే వెలిసెను.. ఈ పాట విన్నారా! వినకపోతే రేపు వినిపించండి. విశ్వంలో నలువైపుల శక్తుల గుంపు వచ్చింది, మీరు శక్తులు, శక్తి మాతలు, మాతల యొక్క పని ఏమిటి? పిల్లలను మేల్కొల్పటం, పాలన చేయటం మరియు అధికారిగా చేయటం. ఇప్పుడు భారతదేశంలో లేదా విశ్వంలో బాబా యొక్క పిల్లలు ఉన్నారు మీ యొక్క సోదరీలు నిద్రపోతున్నారు వారిని మేల్కొల్పండి. పాటలు అయితే చాలా పాడుతున్నారు కదా - మేల్కొండి, మేల్కొండి ... అని. ఇప్పుడు నిద్రపోతున్న ఆత్మలను త్వరత్వరగా మేల్కొల్పండి. తమ యొక్క కొంచెం వారసత్వం అయినా తీసుకోవాలి, ఎందుకంటే ఇప్పుడు ఇంకా బాగా ఆలశ్యం (టూ లేట్) అనే బోర్డ్ పెట్టలేదు. ఆలశ్యం అయ్యింది, కానీ బాగా ఆలశ్యం అవ్వలేదు. బాగా ఆలశ్యం అయ్యే ముందే, నిద్రపోతున్న వారిని మేల్కొల్పండి. మేల్కొల్పుతారు కదా? మీ, మీ స్థానాలలో ఎక్కడ సేవ చేస్తున్నారో అక్కడ మేల్కొల్పండి. మరియు వారు దీపపుపురుగులుగా అయ్యి దీపం వరకు చేరుకునే విధంగా పూర్తిగా మేల్కొల్పే సేవ చేయండి. ఇప్పుడు రెండవ సంవత్సరం యొక్క ఫలితంలో ఒక్కొక్క మాత, ఒక్కొక్క నెలలో ఒక్కొక్కరిని తయారుచేయాలి. చేయగలరా? ఒకరోజులో కాదు, ఒక నెలలో తయారుచేయాలి. ఒక నెలలో తయారు చేయలేకపోతే, రెండు నెలలలో తయారుచేయండి. ఈ సంవత్సరంలో ఇంతమంది

Created by Universal Document Converter

మాతలు, రెండవ సంవత్సరంలో ఇంతమంది మాతలు అని ఫలితం వస్తుంది కదా! క్రొత్త సంవత్సరంలో ఇప్పుడు ఎంత మంది మాతలు వచ్చారు, ఎంత మంది సంఖ్యను పెంచారు అనేది బాప్‌దాదా చూస్తారు. ఎంతమంది మాతలు వచ్చారో లిస్ట్ ఉందా? (4 వేల మంది మాతలు వచ్చారు) 4 వేల మంది మాతలు వచ్చారంటే ఎంత వృద్ధి అవుతుందో చూస్తాను. ధైర్యం ఉందా? ఎవరైతే వృద్ధి జరుగుతుంది అని భావిస్తున్నారో వారు చేతులు ఎత్తండి! అలాగే అని చేతులు ఎత్తడం కాదు, టి.విలో ఫోటో వస్తుంది. బాబాకి మాతలంటే విశేషమైన ప్రేమ ఉంది. కనుకనే బాబాకి గోపాలుడు అనే పేరు వచ్చింది. మాతల కారణంగానే గోపాలుడు అనే పేరు వచ్చింది. మాతలు చాలా మంది ఉన్నారు.

**అధర్ కుమారులు** నిల్చోండి – అధర్ కుమారులు కూడా తక్కువ కాదు. అధర్ కుమారులు కూడా బాప్‌దాదా యొక్క పేరుని చాలా ప్రత్యక్షం చేసారు. వీరు కుటుంబాన్ని వదిలేయమంటారు అని వ్యర్థవైబ్రేషన్ చాలా కాలం నుండి ఉంది కానీ అధర్‌కుమారులు ఈ వ్యర్థసంకల్పాన్ని సమాప్తి చేసారు. కనుక మీకు శుభాకాంక్షలు ఎందుకంటే బాబా యొక్క సేవలో ప్రత్యక్షజీవితం ద్వారా జవాబు ఇచ్చారు. చాలా మంచిది. అధర్‌కుమార్ మరియు అధర్‌కుమారీలను బాప్‌దాదా మహాత్మలను కూడా జయించే వారు అంటారు. మీ యొక్క చరణాల దగ్గరికి వస్తారు. మహాత్మలు చేయలేని పని మీరు చేసి చూపించారు. కమలపుష్ప సమానంగా ఉంటున్నారు, ఒక్కొక్కరు కమలపుష్ప సమానంగా కుటుంబంలో ఉంటూ పరవృత్తిలో ఉంటున్నారు. కనుక సదా ముందుకు వెళ్తూ ఉండండి మరియు తీసుకువెళ్తూ ఉండండి. అదర్ కుమారుల సంఖ్యను కూడా పెంచాలి. ధైర్యం ఉందా? అలాగే బాబా! ధైర్యం మాది, సహాయం నీది అని చెప్పండి. చాలా మంచిది. కలసి ఉంటూ అతీతంగా మరియు ప్రియంగా ఉంటున్నారు ఇది చాలా అద్భుతం. అందువలన బాప్‌దాదా కూడా అధర్ కుమారులు మరియు కుమారీలకు కూడా మనస్సుతో చాలా చాలా ఆశీర్వాదాలు ఇస్తున్నారు. సదా ముందుకు వెళ్తూ ఉండండి. మంచిది. అందరికీ స్పెషల్ మిలనం జరిగింది కదా! ఎవరైనా మిగిలిపోయారా?

**చిన్న పిల్లలు** మిగిలిపోయారు. పిల్లలు సదా ప్రతి స్థానానికి అలంకరణగా ఉంటారు. పిల్లలు ముందుండాలి. బాప్‌దాదాకి పిల్లలంటే అక్షోణి ప్రేమ ఉంది. మీ యొక్క హక్కు తీసుకున్నారు కదా! చతురులు కదా! ఈ విశ్వ విద్యాలయం యొక్క స్థాపన కూడా పిల్లల ద్వారానే జరిగింది. ఆదిలో పిల్లలే ఇప్పుడు పెద్దవారు అయ్యారు కదా! చాలా మంచిది. పిల్లలు బాప్‌దాదా యొక్క శిరోకిరీటాలు. డబల్ చదువులో సదా మొదటి నెంబరు తీసుకుంటూ ఉండాలి. లౌకిక చదువులో కూడా మొదటి నెంబరు తీసుకోవాలి, రెండవ లేదా మూడవ నెంబరు కాదు. అలౌకిక చదువులో కూడా నెంబర్‌వన్‌గా ఉండే పిల్లలుగా అవ్వాలి. బాప్‌దాదా చేయించే వ్యాయామం మీకు గుర్తు ఉందా? ఇప్పుడిప్పుడే నిరాకారి, ఇప్పుడిప్పుడే ఫరిస్తా ... నడుస్తూ, తిరుగుతూ ఈ అభ్యాసం చేయటమే బాబా మరియు దాదా యొక్క ప్రేమకి బదులు ఇవ్వటం. ఇప్పుడిప్పుడే ఈ ఆత్మిక వ్యాయామం చేయండి. సెకనులో నిరాకారి, సెకనులో ఫరిస్తాగా అవ్వాలి. (బాప్‌దాదా వ్యాయామం చేయించారు) మంచిది. నడుస్తూ, తిరుగుతూ మొత్తం రోజంతటిలో ఈ వ్యాయామం బాబా యొక్క స్మృతిని సహజంగా ఇప్పిస్తుంది. నలువైపుల ఉన్న పిల్లల యొక్క స్మృతి అన్ని వైపుల నుండి బాబాకి చేరుకుంది. ప్రతి పిల్లవాడు మా యొక్క ప్రియస్మృతులు, ప్రియస్మృతులు అని అంటున్నారు.

Created by Universal Document Converter

కొంతమంది ఉత్తరాల ద్వారా, కొంతమంది కార్డుల ద్వారా, కొంతమంది నోటి ద్వారా చెప్తున్నారు కానీ బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలను ఒకొక్కరినీ నయనాలలో నింపుకుని ఆ ప్రియస్మృతులకు బదులుగా కోటానుకోట్ల రెట్లు ప్రియస్మృతులు ఇస్తున్నారు. ఈ సమయంలో ఎవరికి ఎంత సమయం (టైమ్) అయినా కానీ మెజారిటీ ఆత్మల యొక్క మనస్సులో మధువనం మరియు మధువనం యొక్క బాప్‌దాదా ఉన్నారు.

**నలువైపుల ఉన్నటువంటి మూడు సింహాసనాల అధికారి పిల్లలకు, స్వరాజ్యాధికారి పిల్లలకు, సదా బాప్‌దాదాకి బదులు ఇచ్చేటందుకు బాబా సమానంగా అయ్యే వారికి, సదా తిరిగివెళ్ళాలి అనే యాత్రను స్మృతిలో ఉంచుకునే స్మృతి స్వరూప పిల్లలకు, సదా సంకల్పం, వాణి మరియు కర్మలో బాబాని ఫాలో చేసే ప్రతి పిల్లవానికి బాప్‌దాదా యొక్క చాలా, చాలా, చాలా ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సమయ ప్రమాణంగా లక్ష్యం మరియు లక్షణాల యొక్క సమానత ద్వారా బాబా సమానంగా అవ్వండి .... 15-12-02

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న సర్వ స్వమానధారి పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. ఈ సంగమయుగంలో పిల్లలైన మీకు లభించే స్వమానం కంటే ఉన్నతమైన స్వమానం మొత్తం కల్పంలో ఏ ఆత్మకి లభించదు. ఎంత ఉన్నతమైన స్వమానమో తెలుసా? స్వమానం యొక్క నషా ఎంత ఉన్నతమైనదో స్మృతిలో ఉంటుందా? స్వమానాల మాల చాలా పెద్దది! ఒకొక్క పూస (పాయింట్) లెక్క పెట్టుకుంటూ వెళ్ళండి మరియు స్వమానం యొక్క నషాలో లవలీనం అవ్వండి. ఈ స్వమానం అంటే టైటిల్స్, స్వయంగా బాబా ద్వారా లభించాయి. పరమాత్మ ద్వారా స్వమానం లభించింది. అందువలనే ఈ స్వమానం యొక్క ఆత్మికనషాని చలింపచేసే శక్తి ఏదీ లేదు, ఎందుకంటే సర్వశక్తివంతుని ద్వారా ఈ అధికారం ప్రాప్తించింది.

ఈరోజు బాప్‌దాదా అమృతవేళ మొత్తం విశ్వం తిరుగుతూ ప్రతి పిల్లవాని యొక్క స్మృతిలో స్వమానం యొక్క మాలలు ఎన్ని ఉన్నాయి అని పిల్లలందరినీ చూశారు. మాలను ధారణ చేయటం అంటే స్మృతి ద్వారా ఆ స్థితిలో స్థితులవ్వటం. కనుక మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి - ఈ విధమైన స్మృతితో కూడిన స్థితి ఎంతవరకు ఉంటుంది? స్వమానంపై నిశ్చయం మరియు స్వమానం యొక్క ఆత్మికనషా రెండింటి సమానత ఎంత వరకు ఉంటుంది? అనేది బాప్‌దాదా చూస్తున్నారు. నిశ్చయం అంటే జ్ఞానస్వరూపంగా అవ్వటం మరియు ఆత్మికనషా అంటే శక్తిశాలిగా అవ్వటం. జ్ఞానస్వరూప స్థితిలో కూడా రెండు రకాలుగా ఉన్నారు - ఒకరు జ్ఞానసాగరులుగా ఉన్నారు, రెండవ వారు నాలెడ్జ్ అంటే జ్ఞానస్వరూపంగా ఉన్నారు. నేనెవరు? అని మిమ్మల్ని మీరు అడగండి. పిల్లల యొక్క లక్ష్యం చాలా ఉన్నతమైనది అని బాప్‌దాదాకి తెలుసు. లక్ష్యం ఉన్నతమైనదే కదా! ఉన్నతమైనదేనా? బాబా సమానంగా అవుతాము అని అందరూ అంటారు. బాబా ఎలా అయితే ఉన్నతమైనవారో అలాగే బాబా సమానంగా అయ్యే లక్ష్యం కూడా ఎంత ఉన్నతమైనది! లక్ష్యం చూసి బాప్‌దాదా చాలా సంతోషిస్తున్నారు కానీ .. కానీ తర్వాత ఏమిటో చెప్పనా? కానీ ఏమిటి,

Created by Universal Document Converter

టీచర్స్ చెప్పండి? కానీ ఏమిటి అనేది డబల్ విదేశీయులు చెప్తారా? అర్థం అయిపోయి ఉంటుంది! బాప్‌దాదా లక్ష్యం మరియు లక్షణాలు సమానంగా ఉండాలనుకుంటున్నారు. ఇప్పుడు మిమ్మల్ని మీరు అడగండి లక్ష్యం మరియు లక్షణాలు అంటే ప్రత్యక్షస్థితి సమానంగా ఉందా? ఎందుకంటే లక్ష్యం మరియు లక్షణాలు సమానంగా అవ్వటమే బాబా సమానంగా అవ్వటం. సమయం అనుసరించి ఈ సమానతను సమీపంగా తీసుకురండి.

వర్తమాన సమయంలో బాప్‌దాదా పిల్లల యొక్క ఒక విషయాన్ని చూడలేకపోతున్నారు. కొంతమంది పిల్లలు బాబా సమానంగా అవ్వడానికి రకరకాలుగా శ్రమ చేస్తున్నారు, బాబా యొక్క ప్రేమలో అసలు శ్రమ చేయవలసిన అవసరమే ఉండదు. ఎక్కడ ప్రేమ ఉంటుందో అక్కడ శ్రమ ఉండదు. వ్యతిరేఖ నషా అయిన దేహాభిమానం అనేది స్వతహాగా మరియు సంస్కారంగా అయిపోయింది. దేహాభిమానంలోకి రావడానికి పురుషార్థం చేయవలసి వస్తుందా? లేక 63 జన్మలు పురుషార్థం చేశారా? స్వతహా సంస్కారంగా అయిపోయింది. ఇప్పుడు కూడా ఇదే చెప్తారు అప్పుడప్పుడు ఆత్మకి బదులు దేహం యొక్క స్థితిలోకి వచ్చేస్తున్నాము అని. ఎలా అయితే దేహాభిమానం అనేది స్వతహా సంస్కారంగా ఉందో అదేవిధంగా ఆత్మాభిమాని స్థితి కూడా స్వతహాగా మరియు సంస్కారంగా అయిపోవాలి. సంస్కారం అనేది మారటం కష్టం అవుతుంది. ఇప్పుడు కూడా అప్పుడప్పుడు అంటారు కదా – నా భావం ఇది కాదు కానీ ఇది నా సంస్కారం. మరి ఆ సంస్కారాన్ని స్వతహాగా చేసుకున్నారు కదా, బాబా సమానంగా అయ్యే సంస్కారాన్ని స్వతహాగా చేసుకోలేరా! వ్యతిరేక సంస్కారానికి వశం అయిపోతున్నారు మరి బాబా సమానంగా అయ్యే యదార్థ సంస్కారంలో కష్టం అని ఎందుకు అనిపిస్తుంది? ఇప్పుడు బాప్‌దాదా ఆత్మాభిమానిగా అయ్యే స్వతహా సంస్కారం పిల్లలలో చూడాలనుకుంటున్నారు. బ్రహ్మాబాబాని చూశారు – కదా నడుస్తూ, తిరుగుతూ కార్యం చేస్తున్నా ఆత్మాభిమాని స్థితి యొక్క స్వతహా సంసార్కం ఉండేది. బాప్‌దాదా సమాచారం విన్నారు ఈ రోజులలో విశేషంగా దాదీలు ఇదే ఆత్మికసంభాషణ చేస్తున్నారు కదా! చేస్తున్నారా? ఫరిస్తా స్థితి, కర్మాతీత స్థితి, బాబా సమాన స్థితి స్వతహా సంస్కారంగా ఏవిధంగా తయారవుతుంది? ఈ స్థితి సంస్కారంగా అయిపోవాలి అని ఇలా ఆత్మిక సంభాషణ చేస్తున్నారు కదా! దాదీకి కూడా మాటిమాటికి అనిపిస్తుంది కదా – ఫరిస్తాగా అయిపోవాలి, కర్మాతీతంగా అయిపోవాలి మరియు బాబా ప్రత్యక్షం అయిపోవాలి. అయితే ఫరిస్తాగా కావాలంటే మరియు నిరాకార కర్మాతీతస్థితి తయారవ్వాలంటే విశేష సాధనం – నిరహంకారిగా అవ్వాలి. నిరహంకారియే నిరికారిగా కాగలరు. అందువలనే శివబాబా కూడా బ్రహ్మా ద్వారా చివరి మంత్రంగా – నిరాకారితో పాటు నిరహంకారి అని కూడా చెప్పారు. దేహ అహంకారం, దేహాభిమానం అంటే కేవలం మీ దేహంతో, ఇతరుల దేహంతో చిక్కుకోవడాన్నే అనరు, దేహ అహంకారం, దేహాభిమానం రెండూ ఉన్నాయి. మీ దేహం యొక్క లేదా ఇతరుల దేహం యొక్క అభిమానంలో ఉండటం, తగుల్పాటులోకి రావటం ఈ విషయంలో అయితే చాలా మంది పాస్ అయిపోయారు పురుషార్థం యొక్క సంలగ్నతలో ఉండేవారు, సత్యమైన పురుషార్థులు ఈ విధమైన స్థూల రూపం యొక్క దేహాభిమానం నుండి అతీతంగానే ఉన్నారు. కానీ దేహాభిమానం యొక్క సూక్ష్మ రూపాలు చాలా ఉన్నాయి. పరస్పరం దీని యొక్క లిస్ట్ తీయండి. వాటి గురించి ఈ రోజు బాప్‌దాదా చెప్పటంలేదు. ఈ రోజు ఈ సైగయే చాలా ఎక్కువ ఎందుకంటే అందరు తెలివైనవారే. మీ అందరికీ తెలుసు కదా, అందరినీ

Created by Universal Document Converter

అడిగితే అందరు చాలా తెలివిగా చెప్తారు. కానీ బాప్‌దాదా కేవలం చిన్న, సహజమైన పురుషార్థం చెప్తున్నారు - సదా మనసా, వాచా, కర్మణా, సంబంధ, సంపర్కంలో చివరి మంత్రం అయిన మూడు మాటలను ( నిరాకారి, నిర్వికారి, నిరహంకారి) సదా స్మృతిలో ఉంచుకోండి. సంకల్పం చేస్తున్నారనుకోండి పరిశీలన చేసుకోండి ఈ సంకల్పం మహామంత్ర సంపన్నంగా ఉందా? అదేవిధంగా మాట మరియు కర్మ అన్నింటిలో ఈ మూడు మాటలను స్మృతి ఉంచుకోండి మరియు సమానత ఉంచుకోండి. ఇదా అయితే సహజమే కదా? మొత్తం స్మృతిలో ఉంచుకోండి అని చెప్పటంలేదు, మూడు మాటలు స్మృతిలో ఉంచుకోండి. అని చెప్తున్నారు. ఈ మహామంత్రం సంకల్పాన్ని కూడా శ్రేష్ఠంగా తయారుచేస్తుంది. వాణీలో నిర్మాణతను తీసుకు వస్తుంది. కర్మలో సేవాభావాన్ని తీసుకువస్తుంది. సంబంధ, సంపర్కంలో సదా శుభభావన, శ్రేష్టకామన యొక్క వృత్తిని తయారుచేస్తుంది. బాప్‌దాదా సేవ యొక్క సమాచారాన్ని కూడా వింటున్నారు, ఈరోజుల్లో సేవలో రకరకాలైన కోర్సులు చెప్తున్నారు కానీ ఇప్పుడు ఒక కోర్స్ మిగిలిపోయింది. అదేమిటంటే - ప్రతి ఆత్మకి ఏ శక్తి కావాలంటే ఆ శక్తిని నింపే కోర్సు చెప్పాలి. శక్తి నింపే కోర్సు చెప్పాలి, మాటలతో చెప్పే కోర్స్ కాదు. వాచాతో పాటు శక్తి యొక్క కోర్స్ నింపాలి. దాని ద్వారా ఇతరులు, చాలా, చాలా బావుంది అని అనటం కాదు, మంచిగా తయారైపోవాలి. ఈరోజు నాకు శక్తి లభించింది అని అనుభవం చేసుకోవాలి. ఆ ఆత్మలకి కొంచెం అనుభవం అయినా వారికి అదే చాలా ఎక్కువ. కోర్స్ చెప్పండి కానీ మొదట మీరు అనుభవం చేసుకుని చెప్పండి. బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారో విన్నారా? లక్ష్యం మరియు లక్షణాలను సమానంగా చేసుకోండి. అందరి యొక్క లక్ష్యం చూసి బాప్‌దాదా చాలా, చాలా సంతోషిస్తున్నారు ఇప్పుడు కేవలం సమానంగా చేసుకోండి అప్పుడు సహజంగా బాబా సమానంగా అయిపోతారు. బాప్‌దాదా అయితే పిల్లలను తన సమానంగా అంటే తనకంటే ఉన్నతంగా చూస్తారు. బాప్‌దాదా సదా పిల్లలను శిరోకిరీటాలు అంటారు. కిరీటం అనేది తల కంటే ఉన్నతంగా ఉంటుంది కదా! టీచర్స్ శికోకిరీటాలే కదా? టీచర్స్ నిల్చోండి - ఎంతమంది టీచర్స్ ఉన్నారో చూడండి. ఒక గ్రూప్‌లోనే ఇంతమంది టీచర్స్ ఉంటే అన్ని గ్రూప్‌లలో ఎంతమంది టీచర్స్ ఉంటారో! బాప్‌దాదా యొక్క ఒక ఆశను పూర్తి చేసే సంకల్పాన్ని టీచర్స్ చేశారు కానీ తీసుకురాలేదు. ఆ సంకల్పం ఏమిటో తెలుసా?

1.బాప్‌దాదా వారసుల యొక్క మాల తయారుచేయండి అని చెప్పారు. సాధారణ మాల కాదు, వారసుల యొక్క మాల తయారుచేయాలి. 2. సంబంధ, సంపర్కంలో ఉండేవారిని మైక్‌గా తయారుచేయండి. మీరు ఉపన్యాసం చెప్పటం కాదు వారు మీ యొక్క ప్రసార మాధ్యమంగా (మీడియా) తయారుకావాలి. మీ యొక్క మాధ్యమాన్ని తయారుచేయండి. ప్రసార మాధ్యమాలు (టెలివిజన్, వార్తాపత్రికలు వగైరా) ఏమి చేస్తాయి? ధ్వనిని వ్యాపింపజేస్తాయి కదా! మంచి అయినా, చెడు అయినా విషయాన్ని వ్యాపింపజేస్తాయి. భగవంతుడు వచ్చేసారు, భగవంతుడు అవతరించారు అంటూ మీరు చెప్తారు, కానీ వారు దానిని సాధారణంగా భావిస్తారు. అందువలన మీ గురించి ఇతరులు చెప్పాలి, అథార్టీ కలిగినవారు చెప్పాలి. వారు మొదట మిమ్మల్ని శక్తిరూపంగా ప్రత్యక్షం చేయాలి. ఎప్పుడైతే శక్తులు ప్రత్యక్షం అవుతారో అప్పుడు తండ్రి ప్రత్యక్షం అవుతారు. అందువలన మీకు మాధ్యమాన్ని తయారుచేయండి. చేశారా? మాల విషయం వదిలేయండి, కంకణం అయినా తయారుచేశారా? ఎవరు తయారుచేశారో వారు చేతులెత్తండి. ఎవరు తయారుచేశారు అని

Created by Universal Document Converter

బాప్‌దాదా చూస్తారు. మంచిది - ధైర్యం అయితే పెట్టుకున్నారు కదా! టీచర్స్ ఏమి చేయాలో విన్నారా? శివరాత్రికి వారసులను, క్వాలిటీ ఆత్మలను తయారుచేయండి. మైక్‌ను తయారుచేయండి. అప్పుడు తర్వాత సంవత్సరం శివరాత్రికి అందరి నోటి నుండి - శివతండ్రి వచ్చేశారు అనే మాట రావాలి. శివరాత్రిని ఆవిధంగా జరుపుకోండి. ప్రోగ్రామ్ అయితే చాలా మంచిగా తయారుచేస్తున్నారు. ప్రోగ్రామ్ అందరికీ పంపారు కదా! ప్రోగ్రామ్ మంచిగానే తయారుచేశారు ఇప్పటికి 66 సంవత్సరాలు అయిపోయినవి. సేవ యొక్క 50 సంవత్సరాలను జరుపుకున్నారు. ఇప్పుడు శివరాత్రి యొక్క డైమండ్ జూబ్లీ జరుపుకోండి. ఈవిధంగా రెండు రకాలైన ఆత్మలను తయారుచేయండి అప్పుడు చూడండి నగాధా మ్రోగుతుందో, లేదో? నగాధా మీరు మ్రోగిస్తారా ఏమిటి? మీరు దేవీలు, మీరు సాక్షాత్కారం చేయించేవారు. నగాధా మ్రోగించేవారిని తయారుచేయండి. శివశక్తులే వెలసెను ... అనే పాటను ప్రత్యక్షంగా పాడాలి. విన్నారా? శివరాత్రికి ఏమి చేస్తారు? మామూలుగానే ఉపన్యాసం చెప్పి పూర్తి చేయటం కాదు. బాబా 500 లక్షల మంది వచ్చారు అని వ్రాస్తారు. సరే వచ్చారు, మీరు సందేశం ఇచ్చారు, కానీ ఎంతమంది వారసులు తయారయ్యారు. మైక్‌గా ఎంతమంది తయారయ్యారు? ఇప్పుడు ఆ సమాచారం ఇవ్వండి. ఇప్పటి వరకు చేసిన దాని ద్వారా భూమిని తయారుచేశారు అనగా సందేశం ఇచ్చారు, దాని గురించి బాబా మంచిగా చేశారు అని అంటున్నారు. చేసిన ఆ సేవ వ్యర్థం కాలేదు. సమర్థమే అయ్యింది. ప్రజలు అయితే తయారయ్యారు. ఉన్నత కుటుంబం కూడా తయారయ్యింది కానీ రాజా,రాణీ కూడా కావాలి కదా! సింహాసనంపై కూర్చునే రాజా,రాణీ కాదు, రాజా, రాణీతో పాటు అక్కడి సభలో రాజుతో సమానంగా కూర్చునేవారు ఉంటారు వారిని తయారుచేయండి. రాజ్యసభ శోభాయమానంగా అవ్వాలి. శివరాత్రికి ఏమి చేయాలో విన్నారా! పాండవులు వింటున్నారు కదా! చేతులు ఎత్తండి! ధ్యాస పెట్టారా? మంచిది, పెద్ద, పెద్ద మహారథులు కూర్చున్నారు. మంచిది బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఇది కూడా మనస్సు యొక్క ప్రేమ. ఎందుకంటే మీ అందరికీ ప్రత్యక్షత ఎప్పుడు జరుగుతుంది, ఎప్పుడు జరుగుతుంది.. అనే సంకల్పం నడుస్తుంది కదా! మధువనం వారు ఏమి విన్నారు? మధువనం వారు విన్నారు కదా! మధువనం వారు చేతులు ఎత్తండి. మధువనం వారు నిల్చోండి. మధువనం, శాంతివనం, జ్ఞానసరోవరంలోనివారు అందరూ మధువనం నివాసీయులే. మంచిది.

మధువనం నుండి నగాధా మ్రోగుతుందా? ఎక్కడి నుండి మ్రోగుతుంది? ఎక్కడ నుండి మ్రోగుతుంది నగాధా? ఎక్కడ నుండి మ్రోగుతుంది? ఢిల్లీ నుండి మ్రోగుతుందా? మధువనం నుండి కాదా? నలువైపుల నుండి అని చెప్పండి. ఒకవైపు నుండే మ్రోగదు. మధువనం నుండి మ్రోగుతుంది మరియు నలువైపుల నుండి మ్రోగుతుంది అప్పుడే కుంభకర్ణులు మేల్కొంటారు. మధువనం వారు విన్నారా! చాలా మంచిది. ఎలా అయితే సేవలో అలసిపోనివారిగా అయ్యి సేవ యొక్క పాత్రను అభినయిస్తున్నారు కదా అలాగే మనసాసేవ కూడా చేస్తూ ఉండండి. కేవలం కర్మణా సేవయే కాదు, మనసా, వాచా, కర్మణా మూడు సేవలు చేస్తున్నారు కానీ ఇంకా ఎక్కువగా చేయాలి. మధువనం వారు మర్చిపోకండి. మధువనం వారు అనుకుంటున్నారు - బాప్‌దాదా వచ్చేది మధువనంలోనే కానీ మధువనం యొక్క పేరు చెప్పరు అని. మధువనం అయితే సదా స్మృతి ఉంటుంది. మధువనం లేకపోతే వీరందరు ఎక్కడికి వస్తారు? సహయోగులైన మీరు సేవ

Created by Universal Document Converter

చేయకపోతే వీరందరూ ఉండేది, తినేది ఎలా? అందువలన మధువనం వారిని బాప్‌దాదా మనస్సుతో స్మృతి చేస్తారు మరియు మనస్సుతో ఆశీర్వాదాలు ఇస్తారు. ఇప్పుడు కూర్చోండి, అలసిపోతారు. టీచర్స్ అయితే అలసిపోయారు. నిల్చుని అలసిపోయారు అని బాప్‌దాదా అనుకోవటంలేదు. ఎందుకంటే వ్యాయామం చేశారు. కూర్చుని కూర్చుని కాళ్ళుపట్టేస్తాయి, నిల్చుంటే బావుంటుంది. టీచర్స్ అంటే ప్రేమ ఉంది కదా! మధువనం వారితో కూడా ప్రేమ ఉంది, టీచర్స్‌తో కూడా ప్రేమ ఉంది. మధురాతి మధురమైన మాతలతో కూడా ప్రేమ ఉంది మరియు మహావీర్ పాండవులంటే కూడా ప్రేమ ఉంది. అందువలనే చతుర్భుజాల యొక్క మహిమ ఎక్కువగా ఉంటుంది. పాండవులు మరియు శక్తులు రెండింటి యొక్క కంబైండ్ రూపానికి స్మృతిచిహ్నరూపమే - చతుర్భుజ విష్ణువు.

మాతలని నిల్చోమంటే సభలో సగంమంది మాతలే ఉంటారు. మాతలు నిల్చోండి! మాతలు చాలా మది ఉన్నారు. ఇప్పుడు మాతలు వస్త్రపు జెండా ఎగరవేయటం కాదు. జెండా ఎగరవేసి భగవంతుడు వచ్చారు, మేల్కొండి, మేల్కొండి..అని చెప్తారు కదా కానీ ఇప్పుడు సత్యమైన ధ్వని వ్యాపింపచేయండి. అందరి మనస్సు నుండి ధ్వనిని వెలువరించండి. సత్యమైన శివరాత్రి జరుపుకోండి. మాతలు విన్నారు కదా! మనస్సులో బాబా ప్రత్యక్షత యొక్క జెండా ఎగరవేయండి. జెండా ఎగరవేయటం వస్తుంది కదా! తెలివైనవారు! మాతలు కూడా తక్కువైన వారు కాదు. ఇప్పుడు అందరినీ మేల్కొల్పండి. మీ పిల్లలు కుంభకర్ణులుగా నిద్రపోతున్నారు. ఇప్పుడు సమయం వచ్చేసింది కనుక వారిని మేల్కొల్పండి. బాబా వచ్చారు అని వారి నోటి నుండి రావాలి. మాతలు ఈ విధమైన శివరాత్రి జరుపుకోవాలి. మాతలు అద్భుతం చేసి చూపించాలి. చేతులైతే మంచిగా ఊపుతున్నారు, బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. ఏమి సమాచారం వస్తుందో ఈ శివరాత్రికి చూస్తాను. ఫంక్షన్ చేసుకున్నాము అని కాదు, ఫంక్షన్ చేసుకోండి కానీ వారిని తీసుకురావాలి. మంచిది, మాతలు చాలా మంది ఉన్నారు మాతలతోనే బ్రాహ్మణ పరివారం యొక్క శోభ ఉంది. మాతల యొక్క విశేషత ఏమిటంటే, ఎటువంటి గ్రామం యొక్క మాతలైనా, ఏ సేవాకేంద్రంలో అయితే మాతల యొక్క సంఖ్య ఎక్కువ ఉంటుందో అక్కడ బండారీ మరియు బండారా నిండుగా ఉంటుంది. పాండవులు ఒకరు ఉండి మాతలు 25 మంది ఉన్నా నిండుగా ఉంటుంది ఎందుకంటే హృదయం విశాలంగా ఉంటుంది. మంచిది.

ఇప్పుడు డబల్ విదేశీయులు నిల్చోండి! డబల్ విదేశీయులు మీడియా గ్రూప్ తయారు చేస్తారా? ఎవరు తయారుచేస్తారో వారు చేతులు ఎత్తండి! 30 దేశాల నుండి వచ్చారు అని బాప్‌దాదా విన్నారు. తక్కువలో తక్కువ 30 దేశాలలో సర్వశక్తివాన్ మాధ్యమాన్ని తయారుచేస్తారు కదా? అక్కయ్యలు ఏమి చేస్తారు? శక్తులు ఏమి చేస్తారు? బాబాపై ఎంత ప్రేమ ఉందో చూడండి ఎన్ని సముద్రాలను దాటి వస్తున్నారో! బాప్‌దాదాకి డబల్‌విదేశీయుల గురించి గర్వంగా ఉంది, ప్రేమ అందరిపై ఉంది కానీ వెనువెంట బాబా యొక్క సందేశాన్ని నలువైపుల వ్యాపింపచేయడానికి నిమిత్తం అయ్యారు అని డబల్ విదేశీయుల గురించి గర్వంగా కూడా ఉంది. లేకపోతే భారతదేశం యొక్క అక్కయ్యలు ముందు భాష నేర్చుకుని తర్వాత సందేశం ఇవ్వవలసివచ్చేది. కానీ మీరు ఇంటి నుండే ఉద్ధరణ ప్రారంభించి చూపించారు. ఇప్పుడు కేవలం 30 దేశాల వారు వచ్చారు ఇంకా చాలా దేశాలు ఉన్నాయి కదా! కనుక చాలా మంచి సందేశవాహకులుగా అయ్యారు.

Created by Universal Document Converter

ఒక్కొక్క పిల్లవాని యొక్క విశేషత చూసి బాప్‌దాదా చాలా సంతోషిస్తున్నారు. భారతదేశంలోని వారి విశేషతల యొక్క లిస్ట్ వేరు ఇప్పుడు విదేశీయుల విశేషత యొక్క విషయం. మేము బ్రహ్మ యొక్క పిల్లలం అని డబల్ విదేశీయులు అనుభవంతో చెప్తున్నారు. కేవలం బుద్ధితో కాదు, మనస్సుతో చెప్తున్నారు - మేము బ్రహ్మకుమారీ, కుమారులం. మనస్సుతో మరియు అనుభవంతో చెప్తున్నారు కదా! ఇతరులు చెప్పటం ద్వారా లేదా వినటం ద్వారా చెప్పటం లేదు అనుభవంతో చెప్తున్నారు. బ్రహ్మకుమారీ, కుమారులుగా అయినందుకు ఆత్మిక నషా ఉంది కదా! ఉందా నషా? చేతులు ఊపండి, ఎంత నషా ఉంటే అంత వేగంగా చేతులు ఊపండి. బ్రహ్మకుమారి, కుమారుల యొక్క నషా ఎంత ఉంది అనేది బాప్‌దాదా పరిశీలిస్తున్నారు. విదేశాలలో శివరాత్రి ఎక్కువగా చేయరు కానీ జనవరి 18 చేస్తారు. ఇక్కడ ఎక్కువగా శివరాత్రి జరుపుకుంటారు, 18 జనవరికి లేదా జనవరిలో ఎక్కువగా సేవను వ్యాపింపచేస్తారు, ఇది కూడా మంచిదే, ఇప్పుడు ఎవరు మొదటి నెంబర్ వారసులను, మైక్‌ని తీసుకువస్తారో చూస్తాను. వారికి వెండి బ్రహ్మబాబాను కానుకగా ఇస్తారు. బహుమతి ఇస్తాను. భారతదేశం వారైనా, విదేశం వారైనా! ఎవరు తీసుకువస్తే వారికి బహుమతి వస్తుంది. ఎన్ని సెంటర్స్ వారు తీసుకువచ్చినా బాప్‌దాదా దగ్గర ఖజానా నిండుగా ఉంటుంది. సరేనా!పాండవులు ఏమి చేస్తారు? పాండవుల విజయానికి మహిమ ఉంది. అలసిపోతారని నిల్చోమని బాప్‌దాదా అనటంలేదు. బాప్‌దాదా పాండవుల యొక్క మస్తకంలో సదా విజయాన్ని చూస్తున్నారు మరియు విజయం మధ్యలో ఆత్మ మెరుస్తూ ఉంది. పాండవులకు డ్రామానుసారం స్మృతి చిహ్నంలో కూడా విజయం యొక్క వరదానం లభించే ఉంది. విజయీ పాండవులు అనే మహిమ ఉండనే ఉంది. అందువలన పాండవులు ఎప్పుడూ, ఏ విషయంలోనూ ఓడిపోరు. బాప్‌దాదా యొక్క కంఠహారంగా అవ్వాలి కానీ ఓడిపోకూడదు. ఎప్పుడైనా ఏదైనా విషయం వస్తే - మేము బాప్‌దాదా యొక్క కంఠహారం, ఓడిపోయేవాళ్ళం కాదు అని చెప్పండి. అలా పక్కాయే కదా? లేదా కొంచెం కొంచెం ఓడిపోతారా? జరిగిపోయిందేదో జరిగిపోయింది. ఇక ఇప్పుడు ఓడిపోకూడదు. విజయం మీ యొక్క కంఠహారం - మీరు బాప్‌దాదా యొక్క కంఠహారం. ఓడిపోయే ఆత్మలు కోట్లలో ఉన్నారు, మీరు కాదు. మీరు అయితే కోట్లలో కొద్దిమంది మరియు ఆ కొద్దిమందిలో కొద్దిమంది. మధువనంలో ఉండే పాండవులకి నషా ఉంది కదా! నషా ఉంది. విజయం యొక్క నషా ఉండాలి ఇతర నషా కాదు. మంచిది, పాండవ భవనంలో మెజారిటీ పాండవులు ఉన్నారు ఈ పాండవులు లేకపోతే మీ అందరికీ మధువనంలో ఉండే మజా రాదు, ఎందుకంటే మధువన నివాసీలు బలిహారం అయ్యి మిమ్మల్ని అందరినీ మజాగా ఉంచుతున్నారు, తినిపిస్తున్నారు మరియు ఎగిరింపచేస్తున్నారు. ఈ రోజు బాప్‌దాదాకి మధువననివాసీయులు అమృతవేళ నుండి స్మృతి వస్తున్నారు. ఇక్కడ ఉన్నా కానీ, పైన కూర్చున్నా కానీ, కొందరు తమ విధులలో ఉన్నారు కానీ నలువైపుల ఉన్న మదువన నివాసీయులందరినీ బాప్‌దాదా అమృతవేళ నుండి స్మృతి చేస్తున్నారు.

మంచిది, ఇప్పుడు ఉత్తరప్రదేశ్ సేవాధారులు నిల్చోండి. వీరు (మధు నివాసీయులు) అయితే సదా సేవాధారులు, మీరు అయితే ఒక్కసారికి సేవాధారులుగా వస్తారు. ఉత్తరప్రదేశ్ సేవాధారులు నిల్చోండి. ప్రతి ఒక్కరు మీకు ఉన్న ఒక్క అవకాశంలో అవినాశి పుణ్యఖాతాను జమ చేసుకున్నారు. కొద్ది సమయం యొక్క సేవ ద్వారా అనేక జన్మల యొక్క పుణ్యరేఖను లేదా

Created by Universal Document Converter

భాగ్యాన్ని తయారుచేసుకున్నారు. అంటే మంచి నేర్పరులు కదా!ఒక్క జన్మలోనే అనేక జన్మల కొరకు తయారుచేసుకున్నారు. సేవాధారులను చూసి బాప్‌దాదా విశేషంగా సంతోషిస్తారు, ఎందువలన? ఎందుకు సంతోషపడతారు? పాత వాళ్ళకి జ్ఞాపకం ఉండి ఉంటుంది – బ్రహ్మాబాబా ఉన్నప్పుడు బాబా సంతకం ఎలా చేసేవారు? ఇట్లు విశ్వసేవాధారి అని. మరియు నిరాకార తండ్రి కూడా ఎందువలన అవతరించారు? సేవాధారిగా అయ్యి వచ్చారు కదా? అందువలన బాప్‌దాదాకి సేవాధారులు బాగా జ్ఞాపకం వస్తారు. ప్రియంగా కూడా అనిపిస్తారు. ఇక్కడ కూడా మెజారిటీ ఆత్మలందరికీ ప్రోగ్రామ్ అనుసారంగా యజ్ఞ సేవ యొక్క పుణ్యం లభిస్తుంది. ఇది కూడా మంచిది. టీచర్స్ అందరూ మంచిగా ఉన్నారు కదా? ఉత్తరప్రదేశ్ యొక్క సేవాధారి టీచర్స్ మంచిగా ఉన్నారు కదా? చాలా మంచిది. బాప్‌దాదా చెప్పారు కదా – టీచర్స్‌ని బాప్‌దాదా సదా సహయోగి శిక్షకులు అనే దృష్టితో చూస్తారు. మంచిది.

ముందుగా పిల్లలు నిల్చోండి. బాలలు మహాత్మలు కదా! చూడండి పిల్లలకి కూడా ఎంత ప్రేమ ఉందో! పిల్లలు అంటే ప్రతిజ్ఞ చేసేవారు. ఈనాటి ప్రెసిడెంట్‌లు కూడా పిల్లల మాటలను అంగీకరిస్తున్నారు. బాప్‌దాదా కూడా పిల్లలని ప్రేమిస్తారు. బావున్నారు కదా పిల్లలందరూ? బావుంటే చేతులు ఊపండి. చాలా మంచిది. సదా బాబా, బాబా, బాబా అని అనుకుంటూ ఉండండి. స్మృతిలో ఉండండి.

కుమారీలు నిల్చోండి – కుమారీలు కూడా చాలామంది ఉన్నారు. కానీమీరు ఎటువంటి కుమారీలు? 21 జన్మల వారిని ఉద్ధరించే కుమారీలే కదా! లేక బంధనాలు కల్గిన కుమారీలా? కుమారి అంటే 21 జన్మలను శ్రేష్టంగా చేసేవారు. కుమారీల యొక్క మహిమ ఇది. ఉద్యోగం యొక్క లేదా సంబంధీకుల యొక్క బంధన ఉన్నా కానీ కుమారి అనగా శక్తి. మీ యొక్క యోగశక్తి ద్వారా మిమ్మల్ని మీరు నిర్బంధనులుగా చేసుకోవచ్చు. ఉద్యోగం చేయవద్దు అని బాప్‌దాదా చెప్పటం లేదు, కానీ ఉదోగ్యం చేస్తున్నా కానీ డబల్ ఉదోగ్యం అనగా సేవ చేయండి. విదేశం యొక్క విశేషత ఇదే. విదేశాలలోని వారు ఉదోగ్యం కూడా చేస్తారు మరియు సెంటర్‌ని కూడా సంభాళిస్తారు, ఈ విశేషత బాప్‌దాదా చూశారు. అందువలన బాప్‌దాదా అటువంటి పిల్లలకు డబల్ శుభాకాంక్షలు ఇస్తున్నారు. పరిస్థితుల ప్రభావం వలన ఉదోగ్యం చేయవలసి ఉంటే దానికి బాప్‌దాదా వద్దు అని చెప్పరు కానీ సమానత ఉంచుకోండి. అయితే అటువంటి కుమారీలేనా? సెంటర్ తెరిస్తే సంభాళిస్తారా? సెంటర్ తెరవమంటారా? అలాగే అని చెప్పేవారు చేతులెత్తండి. సెంటర్ తెరవండి అని ఆజ్ఞ ఇస్తే సెంటర్‌కి వెళ్తారా? కొద్దిమందే చేతులు ఎత్తుతున్నారు. చూసుకోండి టీ.విలో మీ ఫోటో వచ్చేస్తుంది. మంచిది. ధైర్యవంతులు. ధైర్యం ద్వారా బాప్‌దాదా యొక్క సహాయం లభిస్తుంది. మంచిది. శుభాకాంక్షలు. సెంటర్‌కి వచ్చేటందుకు శుభాకాంక్షలు. కుమారులు పాండవులలోకి వచ్చేసారా? కుమారీలు అయితే సెంటర్‌ని సంభాళించాలి, మరి అయితే కుమారులు మైక్‌ని కూడా తయారుచేయగలరు. కుమారులు ప్రభుత్వం వారిని కూడా మేల్కొల్పగలరు, కుమారులు అద్భుతం చేసి చూపిస్తారు, ఆ రోజు కూడా రానున్నది. అందువలన కుమారులను మేల్కొల్పండి, మీరు కూడా కుమారులు, మేము కూడా కుమారులం రండి మేము మీకు కథ చెప్తాం అని వారిని మేల్కొల్పండి. మంచిది. బాప్‌దాదా ఇచ్చిన ఆత్మిక వ్యాయామం రోజంతటిలో ఎన్నిసార్లు చేస్తున్నారు? మరియు ఎంత సమయంలో చేస్తున్నారు? నిరాకారి మరియు ఫరిస్తా.

Created by Universal Document Converter

బాబా మరియు దాదా, ఇప్పుడిప్పుడే నిరాకారి మరియు ఇప్పుడిప్పుడే ఫరిస్తా స్వరూపం. రెండింటిలోనూ దేహాభిమానం ఉండదు. దేహాభిమానం నుండి అతీతంగా కావాలంటే కర్మ చేస్తున్నా కానీ, విధిని నిర్వర్తిస్తున్నా కానీ ఒక్క సెకనులో ఈ ఆత్మిక వ్యాయామాన్ని అభ్యాసం చేయండి. ఇప్పుడిప్పుడే నిరాకారి, ఇప్పుడిప్పుడే ఫరిస్తా ఇది సహజ అభ్యాసంగా అయిపోవాలి. మంచిది. (బాప్‌దాదా డ్రిల్ చేయించారు)

ఈవిధంగా నిరంతర భవ! నలువైపుల ఉన్నటువంటి బాప్‌దాదా యొక్క స్మృతిలో నిమగ్నం అయ్యి ఉండేవారికి, బాబా సమానంగా అవ్వాలనే లక్ష్యం లక్షణాలలో కూడా సమానంగా ఉండేవారికి, కోనకోనల్లో విజ్ఞాన సాధనాల ద్వారా పగలు లేదా రాత్రి మేల్కొని కూడా కూర్చున్నవారికి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు, శుభాకాంక్షలు, మనస్సు యొక్క ఆశీర్వాదాలు. బాప్‌దాదాకి తెలుసు అందరి మనసుల్లో ఈ సమయంలో మనోభిరాముడైన బాబా యొక్క స్మృతి ఇమిడి ఉంది. కోనకోనల్లో ఉన్న ప్రతీ ఒక్క పిల్లవానికి వ్యక్తిగత పేరు పేరున బాప్‌దాదా ప్రియస్మృతులు ఇస్తున్నారు. పేర్ల మాలను జపిస్తే రాత్రి అంతా అయిపోతుంది. బాప్‌దాదా పిల్లలందరికీ స్మృతి ఇస్తున్నారు, పురుషార్థంలో ఏ నెంబర్ అయినా కానీ బాప్‌దాదా ప్రతి ఒక్క పిల్లవాని శ్రేష్ఠ స్వమానానికి ప్రియస్మృతులు ఇస్తున్నారు మరియు నమస్తే చెబుతున్నారు. ప్రియస్మృతులు ఇచ్చే సమయంలో నలువైపుల ఉన్న ప్రతి పిల్లవాడు బాప్‌దాదా ఎదురుగా ఉన్నారు. ఏ ఒక్క పిల్లవాడు అయినా ఏదొక కోనలో లేదా ఊరులో లేదా పట్టణంలో, దేశంలో లేదా విదేశంలో ఎక్కడ ఉన్నా కానీ బాప్‌దాదా వారికి స్వమానాన్ని స్మృతి ఇప్పిస్తూ ప్రియస్మృతులు ఇస్తున్నారు. అందరు ప్రియస్మృతులకి అధికారులు ఎందుకంటే బాబా అని అన్నారు అంటేనే ప్రియస్మృతులకి అధికారులే. ఎదురుగా ఉన్న మీ అందరినీ కూడా బాప్‌దాదా స్వమాన మాలధారులుగా చూస్తున్నారు. అందరికీ బాబా సమాన స్వమాన స్వరూపంలో ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఈ క్రొత్త సంవత్సరంలో సర్వఖజానాలను సఫలం చేసుకుని సఫలతామూర్తిగా అయ్యే విశేషత చూపించండి .... 31-12-02

ఈరోజు నవయుగ రచయిత, నవజీవన దాత బాప్‌దాదా క్రొత్త సంవత్సరం జరుపుకునే 0టందుకు వచ్చారు. మీరందరు క్రొత్త సంవత్సరం జరుపుకునేటందుకు వచ్చారా లేక క్రొత్తయుగం జరుపుకునేటందుకు వచ్చారా? క్రొత్త సంవత్సరం అందరు జరుకుంటారు కానీ మీరందరు క్రొత్త జీవితం, క్రొత్త యుగం మరియు క్రొత్త సంవత్సరం మూడూ జరుపుకుంటున్నారు. బాప్‌దాదా కూడా త్రిమూర్తి శుభాకాంక్షలు ఇస్తున్నారు. క్రొత్త సంవత్సరంలో ఒకరికొకరు శుభాకాంక్షలు ఇచ్చుకుంటారు మరియు ఏదోక బహుమతి కూడా ఇస్తారు. బహుమతి ఇస్తారు కదా! కానీ బాప్‌దాదా మీ అందరికీ ఏ బహుమతినిచ్చారు? స్వర్ణిమ ప్రపంచం యొక్క బహుమతి ఇచ్చారు .అందరికీ స్వర్ణిమ ప్రపంచం యొక్క బహుమతి లభించింది కదా! ఆ స్వర్ణిమ ప్రపంచంలో, క్రొత్త యుగంలో సర్వప్రాప్తులు ఉంటాయి. మీ రాజ్యం స్మృతి ఉందా? అప్రాప్తి యొక్క నామరూపాలేమీ ఉండవు. ఈ విధమైన బహుమతి బాప్‌దాదా తప్ప మరెవ్వరు ఇవ్వలేరు. మొత్తం విశ్వంలో

Created by Universal Document Converter

ఎవరైనా ఎంత గొప్ప బహుమతి ఇచ్చినా ఏమి ఇస్తారు? ఉన్నతోన్నతమైన కిరీటము లేదా సింహాసనం ఇస్తారు. స్థాపన యొక్క ఆదిలో (స్థాపన కాలంలో ఉన్న ఆత్మలు ముందు కూర్చున్నారు) బ్రహ్మాబాబా పిల్లలని అడిగేవారు – ఒకవేళ ఎవరైనా మీకు ఈరోజుల్లో రాజా, రాణీ యొక్క సింహాసనం ఇస్తే మీరు తీసుకుంటారా? అని. జ్ఞాపకం ఉంది కదా? అప్పుడు పిల్లలు, బాబా లభించినప్పుడు ఈ సింహాసనం, కిరీటం ఏమి చేసుకుంటాము అనేవారు. ఈ స్వర్ణిమ ప్రపంచం యొక్క బహుమతి ముందు ఏ బహుమతి గొప్ప కాదు.

కొంతమంది పిల్లలు సత్యయుగంలో ఏమేమి ప్రాప్తులు ఉంటాయి అని అడుగుతారు. బాప్‌దాదా చెప్తున్నారు – ప్రాప్తుల యొక్క లిస్ట్ అయితే చాలా పెద్దది, సార రూపంలో ఏం చెప్తారు? ఏ వస్తువు యొక్క అప్రాప్తి ఉండదు. జీవితంలో ఏవైతే కావాలో అవన్నీ లభిస్తాయి. అటువంటి స్వర్ణిమ ప్రపంచం యొక్క బహుమతికి అధికారి ఆత్మలు. అధికారులు కదా! డబల్ విదేశీయులు అధికారులే కదా? (చేతులు ఊపుతున్నారు) అందరు రాజులుగా అవుతారా? రాజులు అవుతారు మంచిది. అయితే ఇన్ని సింహాసనాలు తయారు చేయవలసి ఉంటుంది. ఆ సింహాసనం సింహాసనమే, అక్కడ సర్వ ప్రాప్తులు ఉంటాయి కానీ సంగమయుగీ స్వరాజ్యం దానికంటే తక్కువైనది కాదు. ఇప్పుడు కూడా రాజులే కదా! ప్రజలా లేక రాయల్‌ఫ్యామిలీ ఆత్మలా? ఎవరు? నా యొక్క ఒక్కొక్క పిల్లవాడు రాజా పిల్లవాడు అని నిశ్చయంతో బాబా ఒక్కరే చెప్పగలరు. మీరు రాజులు కదా! రాజయోగులా లేక ప్రజాయోగులా? ఈ సమయంలో అందరు హృదయసింహాసనాధికారి స్వరాజ్యాధికారి, రాజా పిల్లలు. ఇంత ఆత్మికనషా ఉంటుంది కదా? ఎందుకంటే ఈ సమయం యొక్క స్వరాజ్యం ద్వారానే భవిష్య రాజ్యం లభిస్తుంది. ఈ సంగమయుగం చాలా, చాలా, చాలా అమూల్యమైనది, శ్రేష్ఠమైనది.

సంగమయుగం గురించి బాప్‌దాదాకి మరియు పిల్లలందరికీ తెలుసు సంతోషంతో సంగమయుగానికి ఏ పేరు పెట్టారు? మజాల యుగం. సంగమయుగంలో ఉన్న ఆనందం మొత్తం కల్పంలో ఉండదు. కారణం ఏమిటి? పరమాత్మ కలయిక యొక్క ఆనందం మొత్తం కల్పంలో ఇప్పుడే లభిస్తుంది. సంగమయుగం యొక్క ఒక్కొక్క రోజు ఏవిధంగా ఉంటుంది? ఆనందమే ఆనందం. ఆనందంలో ఉన్నారు కదా, అయోమయం అవ్వటంలేదు కదా! ప్రతి రోజు ఉత్సవమే ఎందుకంటే ఉత్సాహంలో ఉంటారు. మీ సోదరీ సోదరులందరినీ పరమాత్మ తండ్రి వారిగా చేయాలి అనే ఉత్సాహ, ఉల్లాసాలు ఉన్నాయి కదా!

సేవ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు ఉన్నాయి కదా! ఇది చేయాలి, అది చేయాలి, ఇలా చేయాలి .... అని ప్లాన్స్ తయారుచేస్తున్నారు కదా! ఎందుకంటే శ్రేష్ఠ ప్రాప్తి లభిస్తున్నప్పుడు ఇతరులకు చెప్పకుండా ఉండలేరు. ఈ సంగమయుగం యొక్క ప్రాప్తి స్వర్ణిమ ప్రపంచంలో కూడా ఉంటుంది. ఇప్పటి పురుషార్థం యొక్క ప్రాలబ్ధమే భవిష్య స్వర్ణిమ ప్రపంచం. సంగమయుగం ఇష్టం అనిపిస్తుందా, సత్యయుగం ఇష్టం అనిపిస్తుందా? ఏది ఇష్టం అనిపిస్తుంది? సంగమయుగం బావుంది కదా? కేవలం మధ్యమధ్యలో మాయ వస్తుంది. అప్పుడప్పుడు కొద్దికొద్దిగా అయోమయం అవుతున్నారు. కొంతమంది పిల్లలు సహజయోగాన్ని కష్టయోగంగా చేసేసుకుంటున్నారు, కష్టం కాదు కానీ కష్టంగా చేసుకుంటున్నారు. వాస్తవానికి చాలా సహజమైనది. కష్టమనిపిస్తుందా? ఎవరికి కష్టం అనిపిస్తుందో వారు చేతులు ఎత్తండి! [illegible] కాదు కానీ అప్పుడప్పుడు కష్టం

Created by Universal Document Converter

అనిపిస్తుందా? లేక సహజమేనా? కష్టయోగులం అనేవారు చేతులు ఎత్తండి! మాతలు కష్టయోగులా లేక సహజయోగులా? కష్టయోగులు ఎవరైనా ఉన్నారా? చేతులు ఎత్తమని చెప్పటం లేదు ఎందుకంటే చాలా పెద్ద సభ ఉంది కదా! పిల్లలందరు సంతోషంతో పొంగుతూ నా బాబా అని అంటున్నారు. నా బాబా అంటున్నారా?నా బాబా అంటున్నారా లేక దాదీల బాబాయా? నా బాబా కదా! ప్రతి ఒక్కరు మొదట నావాడు అంటారు. సింధ్ దేశంవారు అందరు కూర్చున్నారు కదా! నా బాబాయా లేక జానకీదాదీ బాబా, ప్రకాశమణి దాదీ బాబాయా? ఎవరి బాబా? నా బాబా కదా? రోజంతా ఏమి జ్ఞాపకం ఉంటుంది? నా బాబా కదా! బాప్‌దాదా చాలా సహజయుక్తి చెప్తున్నారు. రోజంతటిలో ఎన్నిసార్లు నాది అనే మాట వాడతారు? ఒకవేళ లెక్క పెడితే చాలాసార్లు మాట్లాడతారు కదా! నాది అని మాట్లాడేటప్పుడు నాది అంటే ఎవరు? నా బాబా. కష్టమా? అప్పుడప్పుడు మర్చిపోతున్నారా? బాప్‌దాదా క్రొత్త మాట చెప్పటంలేదు. నేను, నాది అనే మాటలు సదా కార్యంలో ఉపయోగిస్తూ ఉంటారు. అయితే నేనెవరు మరియు నాది ఏమిటి? కొంతమంది పిల్లలు పురుషార్థం కష్టంగా ఎందుకు చేస్తున్నారు? కేవలం బిందువు ఎదురుగా రావాలి అనుకుంటున్నారు బిందువు, బిందువు, బిందువు ... బిందువే కానీ ఎటువంటి బిందువు? నేనెవరు అనే స్వమానం స్మృతిలోకి తెచ్చుకోవటం ద్వారా పురుషార్థం రమణీయకంగా అవుతుంది, కేవలం జ్యోతిర్బిందువు అనుకుంటే కష్టం అవుతుంది. సహజ పురుషార్థం మరియు మజా పురుషార్థం చేయండి.

ఈ క్రొత్త సంవత్సరంలో పురుషార్థం శ్రేష్టంగా ఉండాలి మరియు సహజంగా కూడా ఉండాలి. రెండూ వెనువెంట ఉంటాయా? డబల్ విదేశీయులు చెప్పండి? బాప్‌దాదా చూస్తున్నారు బాప్‌దాదా అయితే పరిశీలన చేస్తూ ఉంటారు కదా! ఎవరెవరు కష్టయోగులుగా అవుతున్నారు! సహజయోగం అంటే సోమరితనపు పురుషార్థిగా అవ్వమని కాదు. పురుషార్థం శ్రేష్టంగా మరియు సహజంగా ఉండాలి. పాండవులు సహజయోగులేనా? సహజయోగులు చేతులు ఎత్తండి! టీ.విలో వస్తుంది. శుభాకాంక్షలు. ఈ సంవత్సరం ఎవరి ముందు ఏ కష్టం రాదు ఎందుకంటే అందరు సహజయోగులు. సోమరిగా అవ్వకూడదు.

ఈ క్రొత్త సంవత్సరంలో సమయ ప్రమాణంగా విశేషంగా అందరు ఇదే లక్ష్యం పెట్టుకోవాలి – సమయం, సంకల్పం, గుణాలు, జ్ఞానం, శక్తులు... ఇలా ఏవైతే ఖజానాలు లభించాయో అన్నింటినీ సఫలం చేసుకోవాలి. అన్నింటికంటే ఉన్నతమైన ఖజానా – సంకల్పం. శ్రేష్టమైన సంకల్పం, శుద్ధమైన సంకల్పం ఉండాలి. ఈ అన్ని ఖజానాలను ప్రతి రోజు సఫలం చేసుకోవాలి. బాగా పంచి పెట్టండి. దాత యొక్క పిల్లలు, మాస్టర్ దాతలుగా అవ్వండి. బాగా పంచండి. ఎందుకు? సఫలం చేసుకోవటం అంటే సఫలతను పొందటం. ఈ సంవత్సరం యొక్క ఈ విశేషతను సదా స్థిరంగా ఉంచుకోవాలి. సఫలం చేసుకోవాలి, సఫలత లభించే ఉంది. సఫలత మా యొక్క జన్మసిద్ధ అధికారం అని అందరు చెప్తారు కదా! అధికారమేనా? కనుక సఫలం చేసుకోండి మరియు సఫలత పొందండి. ఏ కార్యం చేసినా ఏదోక ఖజానా సఫలం చేసుకుంటూ వెళ్ళండి మరియు సఫలత యొక్క అనుభవం చేసుకుంటూ వెళ్ళండి. ఆలోచించుకోండి – సఫలత యొక్క అధికారం బ్రాహ్మణాత్మలైన మీకు తప్ప మరెవ్వరికైనా లభిస్తుందా? ఎందుకు? ఎందుకంటే బాబా మీకు సఫలత భవ అనే వరదానం ఇచ్చారు. బాప్‌దాదా సదా చెప్తారు – ఒక్కొక్క బ్రాహ్మణాత్మ సఫలత సితార, సఫలతాస్వరూపం. సఫలతా సితారలా లేక శ్రమ సితారలా? బాప్‌దాదా సదా

Created by Universal Document Converter

పిల్లలను సఫలతా స్వరూపంలోనే చూస్తారు. బ్రహ్మాబాబా ఆదిలో ఎంత సమయంలో అన్నింటినీ సఫలం చేసుకున్నారో జ్ఞాపకం ఉందా? అంతిమం వరకు తన యొక్క సమయాన్ని సఫలం చేసుకున్నారు, కర్మాతీతంగా అయిపోయినా కానీ ఎన్నో ఉత్తరాలు వ్రాసేవారు! సమయం సఫలం చేసుకున్నారు కదా! చివరి రోజు కూడా మహావాక్యాలను పలికారు. చివరి రోజు వరకు అన్నీ సఫలం చేసుకున్నారు. అందువలనే సఫతలని పొందారు. కనుక బాబాని అనుసరించండి. సంగమయుగం యొక్క ఒకొక్క సంకల్పం, ఒక్కొక్క సెకను సఫలం చేసుకోవడమే సఫలతామూర్తిగా అవ్వటం. అందరు నిశ్చయంతో బ్రహ్మాబాబాపై మాకు చాలా ప్రేమ ఉంది అని చెప్తున్నారు కదా! ప్రేమకి గుర్తు – బాబాకి ఏది ఇష్టమో పిల్లలకి కూడా అదే ఇష్టం అనిపించాలి. సమయం, సంకల్పం మరియు సర్వఖజానాలను సఫలం చేసుకోవాలి. వ్యర్ధం చేసుకోకూడదు. ప్రేమకి గుర్తు – బాబాని అనుసరించాలి. బ్రహ్మాబాబా ఏమి విశేషత చూపించారు? ఏది ఆలోచించేవారో అది సెకనులో చేసేవారు. కేవలం ఆలోచించడం, ప్లాన్ తయారుచేయటం కాదు ప్రత్యక్షంలో చేసి చూపించారు. బాబాని అనుసరించేవారే కదా? మంచిది! ఈరోజు క్రొత్త సంవత్సరం జరుపుకునేటందుకు చాలా మంది వచ్చారు. మంచిది, ఒకవేళ హాల్ చిన్నది అయినా మనస్సు అయితే విశాలంగా ఉంది. హృదయం విశాలంగా ఉంది కనుకే సర్దుకున్నారు కదా? (ఈనాటి సభలో 18, 19 వేల మంది సోదరి, సోదరులు కూర్చున్నారు)అందరు బయట కూర్చుని కూడా వింటున్నారు కదా? బయట కూర్చున్నవారు కూడా వింటున్నారు వారు కనిపించడంలేదు. బాప్‌దాదా విన్నారు – విదేశంలో ఆస్ట్రేలియా వారు అందరి కంటే ఎక్కువగా 12 గంటలకి కూర్చుంటున్నారు. రాత్రి 12 గంటలకు కూర్చుంటున్నారు తిరిగి అమృతవేళ 4 గంటలకు లేస్తున్నారు. కనుక బాప్‌దాదా కూడా ఆస్ట్రేలియా వారిని జ్ఞాపకం చేస్తున్నారు. ఇక్కడ ఆస్ట్రేలియా వారు చేతులు ఎత్తండి! త్రిమూర్తి శుభాకాంక్షలు మొదట ఆస్ట్రేలియా వారికి తర్వాత అందరికీ ఇస్తున్నారు.

ఈ సంవత్సరం యొక్క లక్ష్యం అయితే చెప్పాను – సఫలం చేసుకోండి సఫలత లభిస్తుంది. ఇది అందరు పక్కా చేసుకున్నారా? సఫలం చేసుకోవాలి. వ్యర్ధం కాదు. సంగమయుగం అంటే సమర్ధయుగం, సఫలతాయుగం, వ్యర్ధం చేసుకునే యుగం కాదు. వ్యర్ధం యొక్క 63 జన్మలు సమాప్తి అయిపోయాయి. ఇప్పుడు ఈ చిన్న యుగం సఫలం చేసకునే యుగం. ఒకవేళ ఇప్పుడు సమయం సఫలం చేసుకుంటే భవిష్యత్తులో కూడా అర్ధకల్పం పూర్తి సమయం రాజ్యాధికారి అవుతారు. ఒకవేళ అప్పుడప్పుడు సఫలం చేసుకుంటే అప్పుడప్పుడు రాజ్యాధికారిగా అవుతారు. ఇదే సమయం సఫలం చేసుకున్న దానికి ప్రాలబ్ధం. శ్వాసను సఫలం చేసుకుంటే 21 జన్మలు ఆరోగ్యంగా ఉంటారు. నడుస్తూ, నడుస్తూ గుండె ఆగిపోదు. కొంతమందికి గుండె ఆగిపోతుంది, కొంతమందికి నరాలలో రక్తసరఫరా నిలిచిపోతుంది. అక్కడ అలా జరగదు. జ్ఞానం యొక్క ఖజానాను కూడా సఫలం చేసుకోండి. జ్ఞానం అంటే తెలివి దీనిని జమ చేసుకోవటం ద్వారా అక్కడ ఎంత తెలివైన వారిగా అవుతారంటే మంత్రుల యొక్క అవసరం ఉండదు. ఈరోజుల్లో చూడండి పదవి యొక్క శపథం చేస్తూనే మంత్రిమండలిని తయారు చేసుకుంటారు. అక్కడ సహయోగులు ఉంటారు కానీ మంత్రులు ఉండరు. రాయల్‌ఫ్యామిలీ వారు ప్రతి ఒక్కరు రాజ్యసభలో కూర్చునే కిరీటధారులుగా ఉంటారు. రాయల్‌ఫ్యామిలీ వారు కూడా తక్కువేమి కాదు, సింహాసనంపై కూర్చోకపోయినా కానీ కర్తవ్యం అనేది ఒకే విధంగా ఉంటుంది. అందువలన సింహాసనాధికారులుగా

Created by Universal Document Converter

కొద్దిమందే అవుతారు అని ఆలోచించకండి కానీ మీరు కూడా రాజ్యసభలో రాజ్యాధికారి రూపంలో ఉంటారు. మీ తలపై కూడా కిరీటం ఉంటుంది మరియు మీకు కూడా పూర్తి అధికారం ఉంటుంది. కనుక ఏవిధంగా అవుతారు? నెంబర్‌వన్‌గా అవుతారా లేక నెంబర్‌వార్‌గా అవుతారా? మరి ఏమి చేయాలో తెలుసా? ధైర్యం చూపించారు ఇది చాలా మంచిది. కానీ మొదట నెంబర్ అవ్వడానికి ముందు జయించాల్సి ఉంటుంది. జయిస్తున్నారు కదా! చేస్తాము అనటం కాదు, చేస్తున్నాము అనాలి.

ఈరోజు సింధ్ ప్రాంతంలోని పాతవారు, బ్రహ్మాబాబా యొక్క సహయోగులు చాలా మంది వచ్చారు. వారు చేతులు ఎత్తండి! హిందీ వారు కాదు, సింధీ వారు. పిల్లలు కూడా నిల్చోండి. పరివారం అందరు వచ్చేశారు. మొత్తం 38 మంది వచ్చారు. ఏమి అద్భుతం చేసి చూపిస్తారు? పెద్ద విషయం చెప్పటం లేదు చిన్న విషయం చెప్తున్నాను చేయడానికి తయారుగా ఉన్నారా? పిల్లలు కూడా అద్భుతం చేసి చూపిస్తారు కదా? (38 లక్షలను తయారు చేస్తాము అని చెప్పారు) కోటిరెట్లు శుభాకాంక్షలు. మీరు అయితే పెద్ద విషయం చెప్పారు కానీ బాప్‌దాదా చిన్న విషయం చెప్తున్నారు. ఒక్కొక్కరు ఒక్కొక్కరినీ తీసుకురండి. తీసుకువస్తారు కదా? పిల్లలైతే పిల్లలను తీసుకురండి. మాతలైతే అన్నయ్యలను లేదా అక్కయ్యలను తీసుకురండి కానీ ఒక్కొక్కరు ఒక్కొక్కరినీ తీసుకురండి. ఈ గ్రూప్ గైడ్‌గా అయ్యి మరలా సంవత్సరానికి డబల్ గ్రూప్ తీసుకురావాలి. బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు - ఎక్కడ నుండి ఆది అయ్యిందో అక్కడే ప్రత్యక్షత జరగాలి అని. దయవస్తుంది కదా! బ్రహ్మాబాబా యొక్క దేశవాసీయులు కనుక దేశవాసీయులతో ప్రేమ ఉంటుంది.

మీ దగ్గర చాలా ఖజానాలు ఉన్నాయి, గుణాల యొక్క ఖజానా ఎంత పెద్దది, శక్తుల యొక్క ఖజానా ఎంత పెద్దది! కనుక గుణదానం మరియు శక్తుల యొక్క దానం చేసే మాస్టర్‌దాతగా అవ్వండి. ఎవరు సంబంధంలోకి వచ్చినా, సంపర్కంలోకి వచ్చినా వారికి ఏదోక శక్తి లేదా గుణం యొక్క బహుమతి ఇవ్వండి. ఎవరు ఖాళీ చేతులతో వెళ్ళకూడదు. ఏమి లేకపోయినా బాబా సందేశం యొక్క మధురమైన మాట అయినా బహుమతిగా ఇవ్వాలి. ప్రపంచం వారు ఏదైనా పండగ జరుపుకుంటే ఒకరికొకరు నోటిని తీపిగా చేసుకుంటారు. కానీ బాప్‌దాదా చెప్తున్నారు మీరు కూడా నోటిని మధురంగా చేసుకోండి కానీ ముఖాన్ని కూడా మధురంగా చూపించాలి. కేవలం నోరు మధురం చేసుకోవటం కాదు, ముఖాన్ని కూడా మధురంగా చేసుకోవాలి. ఇంత మధురత జమ అయ్యింది కదా! పంచిపెడుతున్నా కానీ నిండుగా ఉండాలి. ఈ ఖజానాలను ఎంత పంచిపెడితే అంత పెరుగుతుంది, తక్కువ అవ్వదు.

ఈ సంవత్సరం నోట్ చేసుకోండి - ఏ ఆత్మ వచ్చినా ఆ ఆత్మకి ఏదైనా ఇచ్చామా? ఒకవేళ మీరు చెప్తే వినేవారు కాకపోతే మధురమైన శక్తిశాలి దృష్టి ఇవ్వాలి. కానీ తప్పకుండా ఇవ్వాలి. ఖాళీగా వెళ్ళకూడదు. ఇదైతే సహజమే కదా! కష్టమా? డబల్ విదేశీ యువకుల గ్రూపుతో - యువకులకు అన్నింటికంటే శ్రేష్టశక్తి - పరివర్తనాశక్తి ఉండాలి. ఆలోచించారు అంటే చేయాలి. యువకులు ప్రతిజ్ఞలు చాలా చేశారు కదా! బాప్‌దాదా సమాచారం విన్నారు. యువకులు ఏవిధంగా అయ్యారు? (యువకులందరు చేతులు ఊపుతున్నారు) అందరు తిలకధారులుగా అయ్యి వచ్చారు. విశేష రిఫ్రెష్‌మెంట్ తీసుకున్న తికలధారులు నిల్చోండి! (తిలకం పెట్టుకుని కూర్చున్నారు) మంచి

Created by Universal Document Converter

గుర్తు పెట్టుకున్నారు. ఆత్మ మెరుస్తుంది కదా? ఎవరైతే ఈ ట్రైనింగ్ ద్వారా గోల్డెన్ హార్ట్ తయారయ్యింది అని భావిస్తున్నారో వారు చేతులు ఎత్తండి! గోల్డెన్ స్టార్ (స్వర్ణిమ నక్షత్రం) కాదు గోల్డెన్ హార్ట్ (స్వర్ణిమ హృదయం) తయారవ్వాలి. అయితే సఫలతా మూర్తులుగా అయిపోయారు. విమానంలో తిరిగి వెళ్తున్నప్పుడు మరలా గోల్డెన్‌హార్ట్ పైకి క్రిందకి అవ్వదు కదా! మీ దేశానికి వెళ్ళిన తర్వాత గోల్డెన్ సిల్వర్‌గా అయిపోదు కదా? అవ్వదు కదా? భారతదేశం యొక్క ఆత్మలను మేల్కొల్పే విధంగా తయారవ్వండి. భారతదేశాన్ని మేల్కొల్పుతారా? భారతదేశం వారు చాలా వంకర ప్రశ్నలు వేస్తారు. సమాధానం చెప్తారా? మీ అందరి ఫోటో టి.విలో వస్తుంది. మీ అందరికి భారతదేశాన్ని మేల్కొల్పే ఆహ్వానం వస్తుంది. ఎవరెడీగా ఉండాలి. ఒకవేళ టికెట్ లేకపోయినా దొరుకుతుంది. బాప్‌దాదాకి డబల్ విదేశీయుల యొక్క విశేషత తెలుసు - ఒక సంవత్సరం కులుసుకుంటారు మరలా సంవత్సరానికి సంవత్సరం అంతా తయారుచేసుకుంటారు. ఎన్ని దేశాల యువకులు ఉన్నారు? (21 దేశాల వారు ఉన్నారు) బాప్‌దాదాకి తెలుసు - ఈ గోల్డెన్ హార్ట్ అద్భుతం చేస్తుంది. ధ్యాస మంచిగా పెట్టుకున్నారు. ఈ సారి ఎక్కువగా స్వపురుషార్థంపై అండర్‌లైన్ చేసుకున్నారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. గ్రూప్‌గ్రూప్‌గా తయారు చేయటం ద్వారా ధ్యాస వస్తుంది. మొత్తం సంఘటనకు బదులు గ్రూప్‌గా మంచిగా ఉంది కానీ పాజిటివ్‌గా ఉండాలి.

(బాప్‌దాదా ప్రతి గ్రూప్ వారిని నిలబెడుతున్నారు, అంతర్ముఖి గ్రూప్ వారితో మాట్లాడుతున్నారు) మంచి పురుషార్థం చేశారు. బాప్‌దాదా చూస్తున్నారు - ప్రతి గ్రూప్ వారు ఎవరికి వారు ముందుకు వెళ్ళాలి అనుకుంటున్నారు. ఈర్ష్య పడటంలేదు కానీ పరుగు పెడుతున్నారు. మంచిది, అంతర్ముఖి - సదాసుఖి (శాంతి గ్రూప్ వారితో మాట్లాడుతున్నారు) బాప్‌దాదా శక్తి గ్రూప్ వారిని అడుగుతున్నారు - ప్రత్యక్షత యొక్క జెండా ఎప్పుడు ఎగరవేస్తారు? అని. శక్తులు జెండా ఎగరవేసేవారు కదా! ప్రత్యక్షత యొక్క జెండా శక్తులే ఎగరవేస్తారు కదా! మంచిది. పరస్పరం ఆత్మిక సంభాషణ చేసుకుని తారీఖు నిర్ణయం చేసుకోవాలి. ఇతర విషయాల గురించి ఎలా అయితే తారీఖు నిర్ణయం చేసుకుంటున్నారో అదేవిధంగా ప్రత్యక్షత యొక్క జెండా ఎప్పుడు ఎగరవేస్తారో ఆ తారీఖు నిర్ణయించండి. ఎగరవేస్తారు కదా? (మహావీర్ గ్రూప్‌తో మాట్లాడుతున్నారు) మహావీర్ గ్రూప్ ఏమి చేస్తారు? సంవత్సరానికి వీడ్కోలు ఇవ్వటంతో పాటు మాయకి కూడా సదాకాలికంగా వీడ్కోలు ఇవ్వండి. మాయకి వీడ్కోలు ఇస్తారా? మాయ వచ్చినా పర్వాలేదా? మహావీర్ అంటే అర్థం - బ్రహ్మాబాబా ఏది చెప్పేవారో అది చేసేవారు, ఏది ఆలోచించేవారో అది వెంటనే చేసేవారు. తక్షణమే దానం చేసి మహాపుణ్యం సంపాదించుకున్నారు. మహావీరులకు కూడా ఇదే లక్ష్యం ఉంది కదా! చేస్తారా? మంచిది, ధైర్యం అయితే వస్తుంది. (విదేశాల నుండి చిన్న పిల్లల యొక్క గ్రూప్ వచ్చారు) అందరు తమ యొక్క గుర్తు పెట్టుకున్నారు. (యువకులు తిలకం పెట్టుకున్నారు, చిన్న పిల్లలు బేనర్ వేసుకుని చేతిలో శివబాబా జెండా పట్టుకున్నారు) దేవదూత నుండి దేవతగా అయిపోయారు. ఎంత మంచిగా ఉంది! దేవత అంటే దివ్యగుణాలు కలిగినవారు. దివ్యగుణాలను ఎప్పుడు వదలకూడదు. పిల్లలకు ఉత్సాహ, ఉల్లాసాలు పెరుగుతాయి.

భారతదేశం యొక్క పిల్లలు కూడా నిల్చోండి! (భారతదేశం నుండి 1000 మంది పిల్లలు వచ్చారు) మంచిది. భారతదేశం మరియు విదేశాలు అందరూ కలిసి ఢిల్లీపై ప్రభావం చూపించండి.

Created by Universal Document Converter

ఢిల్లీని మీ రాజధానిగా చేసుకోవాలి కదా! అయితే మొదట రాజధానిగా తయారుచేసుకుంటేనే రాజ్యం చేయగలరు కదా! ఢిల్లీలో నలువైపుల ప్రభావం వేయండి. భారతదేశం యొక్క వి.ఐ.పిలు అందరూ మేల్కొవాలి. భారతదేశం యొక్క పిల్లలు కూడా చేస్తారు కదా! మంచిది, భారతదేశం కూడా తక్కువ కాదు. మంచి మంచి పిల్లలు వచ్చారు. మంచిది.

ఇప్పుడు ఈ సంవత్సరం ఏమి నవీనత చేస్తారు? ఇప్పటివరకు బాప్‌దాదా ఏదైతే పని ఇచ్చారో అది చేయలేదు. మైక్ లేదా వారసులను తీసుకురమ్మని చెప్పారు కానీ ఎక్కడ తీసుకువచ్చారు? బాప్‌దాదా ఇదే చెప్తున్నారు - వెయిట్ అండ్ సీ. మైక్ అయిన వారు ప్రత్యక్షత యొక్క జండాను ఎగురవేయటంలో తెలివైనవారిగా ఉంటారు. వేర్వేరు దేశాలలో కొందరు మైక్‌గా ఉన్నారు కానీ సంఘటిత రూపంలో బాప్‌దాదా ఎదురుగా రాలేదు. ఇప్పుడు వారిని అందరికీ కలపండి .అందరినీ కలపటం ద్వారా ఏమి జరుగుతుంది? ఒకరినొకరు చూసి వారికి ఉత్సాహ ఉల్లాసాలు వస్తాయి. భారతదేశంలో కూడా మైక్ కావాలి మరియు విదేశాలలో కూడా. తయారవుతున్నారు కదా? కానీ ఇప్పుడు వారు దాగి ఉన్నారు, పరదా లోపల ఉన్నారు, వారిని బయటకు తీసుకురండి. తీసుకురావాలి కదా! చాలా మంచిది. మాతలు చాలా మంది ఉన్నారు. నిల్చోమంటే హాలు అంతా దాగిపోతుంది. మాతలను చూసి బాప్‌దాదా సంతోషిస్తారు. ఎందుకు.? ఎందుకంటే సంగమయుగంలో బాప్‌దాదా ద్వారా మాతలకే అవకాశం లభిస్తుంది. ద్వాపర, కలియుగాలలో లభించలేదు, ఇప్పుడు లభిస్తూ ఉంది. మహాత్మలలో కూడా రోజురోజుకి ఎక్కువ అవకాశం లభిస్తుంది. ప్రభుత్వంలో కూడా మాతలకి సేవ చేసే అవకాశం లభిస్తుంది. బాప్‌దాదా సదా చెప్తూ ఉంటారు - మాతలు ఏ సెంటర్‌లో ఉంటే ఆ సెంటర్ సదా ఫలీభూతంగా ఉంటుంది. వారు సంపాదించకపోయినా హృదయం చాలా విశాలంగా ఉంటుంది, భావన చాలా విశాలంగా ఉంటుంది. బాబా కూడా భావన మరియు సత్యమైన హృదయాన్ని ఇష్టపడతారు. ప్రతి గ్రూప్‌లో చూశారు మాతలు ఎక్కువగానే ఉంటారు. మాతలు ఇప్పుడు మీ వారసులను ఇంకా మేల్కొల్పండి. మీరు అందరినీ తీసుకురండి. హాలు స్వతహాగా పెద్దది అయిపోతుంది. హాలు ఇప్పటికే నిండిపోయింది, ఇక వారు ఎక్కడ కూర్చుంటారు అని అనుకోకండి, మీరు తీసుకురండి అన్నీ సమకూరుతాయి. అవును కదా! ఏమి చేయాలి అని దాదీ ఆలోచించటం లేదు కదా! తక్కువలో తక్కువ తొమ్మిది లక్షలమంది కూర్చునే విధంగా ఉండాలి, ఇంతమంది ప్రజలను అయినా తయారుచేస్తారా? లేదా? ఎప్పుడు చేస్తారు? ఆ తారీఖుని నిర్ణయించుకోండి. మొదట తొమ్మిది లక్షల మందిని తీసుకురండి. పాండవులు తీసుకుని వస్తారా? బాప్‌దాదా హాలుని తయారుచేయిస్తారు కానీ ముందు మీరు తొమ్మిది లక్షల మందిని తీసుకురండి. (ఒకొక్క సంవత్సరం, ఒకొక్క లక్షమందిని తీసుకువస్తాం) అలా కాదు. వారు అయితే రానేవస్తారు దానికి అభ్యంతరం ఏమీ లేదు. కానీ చివరికి వేదికపైకి తొమ్మిది లక్షల మందిని తీసుకువస్తారా లేదా? తీసుకురాకపోతే రాజ్యం ఎవరిపై చేస్తారు? మీ మొదటి జన్మలో తొమ్మిది లక్షల మంది ప్రజలు మరియు రాయల్ కుటుంబం లేకుండా రాజ్యం ఎవరిపై చేస్తారు? మధువనం వారు ఏమి ఆలోచిస్తున్నారు? తొమ్మిది లక్షల మంది కావాలా? వద్దా? ముఖ్యంగా పాండవులు ఏమంటారు? కావాలా? వద్దా? తొమ్మిది లక్షల మంది వస్తే సాధనాలు స్వతహాగానే సమకూరుతాయి. హాలు తయారుచేయాల్సి ఉంటుందని భయపడకండి. చూడండి, భవిష్యత్తు చాలా చాలా ఉజ్వలంగా ఉంటుంది. సర్వ సాధనాలు

Created by Universal Document Converter

లభిస్తాయి. తయారైపోయిన హాలు మీకు లభిస్తుంది. తయారుచేసుకోవలసిన అవసరం లేదు. కానీ మీరు ఈ సంవత్సరం యొక్క స్లోగన్‌ని - సఫలం చేసుకోండి, సఫలత లభించే తీరుతుంది. ఇది జ్ఞాపకం ఉంచుకోండి. ఒక్క సెకనులో మనస్సు యొక్క వ్యాయామం జ్ఞాపకం ఉందా ప్రతి ఒక్కరు రోజంతటిలో ఎన్నిసార్లు వ్యాయామం చేస్తున్నారు? అనేది పరిశీలన చేసుకోండి. ఈ మనస్సు యొక్క వ్యాయామం ఎన్నిసార్లు చేస్తారో అంతగానే సహజ మరియు సరళ యోగిగా అవుతారు. ఒకవైపు మనసాసేవ, రెండవవైపు మనసా వ్యాయామం చేయాలి. ఇప్పుడిప్పుడే నిరాకారి, ఇప్పుడిప్పుడే ఫరిస్తాగా అవ్వాలి. ఫరిస్తాలైన మిమ్మల్ని బ్రహ్మాబాబా ఆహ్వానం చేస్తున్నారు. ఫరిస్తాగా అయ్యి బ్రహ్మాబాబా వెంట నిరాకారి రూపంలో మీ ఇంటికి వెళ్ళాలి తిరిగి దేవతగా అవ్వాలి. మంచిది.

నలువైపుల ఉన్నటువంటి పిల్లల నుండి కార్డుల రూపంలో, ఉత్తరాల రూపంలో చాలా చాలా ప్రియస్మృతులు బాప్‌దాదా దగ్గరకి చేరుకున్నాయి. ప్రతి ఒక్క పిల్లవాడు నా యొక్క ప్రియస్మృతులు బాబాకి అందాలి అని భావిస్తున్నారు. ప్రియస్మృతులు ఇచ్చేటటువంటి చాలా గారాభమైన పిల్లలు బాప్‌దాదా ఎదురుగా ఉన్నారు. అందువలనే బాప్‌దాదా చెప్తున్నారు - ప్రతి ఒక్క పిల్లవానికి, పేరు పేరున మనస్సు యొక్క ఆశీర్వాదాలు స్వీకరించండి. మీ అందరికీ కూడా నవజీవితం, నవయుగం, నవ సంవత్సరం యొక్క చాలా చాలా పదమా, పదమా, పదమాల ప్రియస్మృతులు మరియు మనస్సు యొక్క ఆశీర్వాదాలు మరియు నమస్తే. Created by Universal Document Converter